ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 23.03.2025 | సంపుటి : 11 సంచిక : 249 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



# తిరగబడ్డ దక్షిణాది

## 25 ఏళ్లపాటు డీలిమిటేషన్ నిలిపివేయండి

## డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశంలో తీర్మానం



హైదరాబాద్‌లో పునర్విభజనపై

## రెండో సదస్సు

పునర్విభజనతో నష్టపోయే రాష్ట్రాల హక్కుల రక్షణకు భారీ బహిరంగ సభ నిర్వహిస్తాం

జాతీయ స్థాయిలో సమన్వయం.. కార్యాచరణ అమలుకు ఢిల్లీలో కార్యాలయం

ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు

ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి

అఖిలపక్ష సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్

చెన్నై(జనంసాక్షి):సీఎం రేవంత్ రెడ్డి డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని

మిగతా 2లో..

- డీలిమిటేషన్‌తో రాజకీయ అధికారాలను కోల్పోతాం
- మన అభిప్రాయ వ్యక్తీకరణ బలం కోల్పోతాం
- సొంతదేశంలోనే అధికారం కోల్పోయినవారమవుతాం
- డీలిమిటేషన్‌పై అఖిలపక్ష భేటీలో నేతల అభిప్రాయాలు

చెన్నై(జనంసాక్షి):ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే. స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు

మిగతా 2లో..



పునర్విభజనలో సీట్లు తగ్గితే

## మన వాయిస్ కూడా తగ్గేప్రమాదం

డీలిమిటేషన్‌పై అఖిలపక్ష భేటీలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై(జనంసాక్షి): ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలని సూచించారు. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుందని గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది.

మిగతా 2లో..

## దేశ సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం

2లో

మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

డీలిమిటేషన్ అమలైత దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్ట వాటిల్లే ప్రమాదముంది

కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది : కేటీఆర్

పునర్విభజన దక్షిణాదికి

## డేంజర్ బెల్

పినరయి విజయన్ 2లో

## దక్షిణాదికి అన్యాయం అంటూ అపోహలు సృష్టించే ప్రయత్నం

డీలిమిటేషన్‌కు ఇంకా విధివిధానాలే ఖరారు కాలేదు 2లో

ఆలూ లేదు.. చూలూ లేదు అన్నచందంగా అఖిలపక్షభేటి వ్యవహారం : కిషన్‌రెడ్డి

## ఘనంగా దావత్ ఏ ఇఫ్తార్

రాష్ట్రవ్యాప్తంగా రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్(జనంసాక్షి):దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచి నీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

మిగతా 2లో..






ట్రంప్ గోల్డ్ కార్డుకు

## భారీ డిమాండ్

ఒక్కరోజే 1000 కార్డుల విక్రయం

- లక్షలాది సంపన్నులు కొనేందుకు సిద్ధంగా ఉన్నారు
- వీటిద్వారా 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే అవకాశం : ట్రంప్

న్యూయార్క్(జనంసాక్షి):అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన 'గోల్డ్ కార్డు'కు భారీ గిరాకీ ఉన్నట్లు తెలుస్తోంది. ఒక్కరోజే 1000 కార్డులను విక్రయించినట్లు వాణిజ్యశాఖ మంత్రి హెూవర్డ్ లుట్నిక్ వెల్లడించారు. వీటి ద్వారా 5బిలియన్ డాలర్లు సేకరించామని చెప్పారు. ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. లక్షలాది మంది ఈ కార్డును కొనేందుకు సిద్ధంగా ఉన్నారని, వీటిద్వారా 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే అవకాశం ఉందన్నారు. "ప్రపంచ వ్యాప్తంగా 3.7కోట్ల

మిగతా 2లో..

తాత్కాలిక వలసదారులనూ

## వదలని ట్రంప్

5 లక్షల మందికి నివాస హోదా రద్దు

వార్త 2లో

మా పాలనలో ప్రజలకు

## ఇబ్బందులు లేవు

తెలంగాణలో మళ్లీ సింగిల్‌గానే అధికారంలోకి..

మాజీ సీఎం కేసీఆర్ ఆశాభావం • సమస్యల వలయంలో రాష్ట్రం చిక్కుకుంది

తెలంగాణ హక్కుల కోసం అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారుకావాలని పిలుపు

సిద్దిపేట(జనంసాక్షి):రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు.

మిగతా 2లో..





వినోద్ కుమార్ శుక్లాకు

## 'జ్ఞానపీఠ్'


ఛత్తీస్‌గఢ్ హిందీ రచయితకు అత్యున్నత సాహిత్య పురస్కారం

వార్త 9లో

## మంత్రి కోమటిరెడ్డిపై బీఆర్ఎస్ సభా హక్కుల నోటీస్



వార్త 2లో



## ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసిన డీజీజీఐ రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357 వెబ్‌సైట్లను ఆర్థికశాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది.

మిగతా 2లో..




రెవెన్యూ శాఖలో

## 10,954 పోస్టులు

మంజూరు చేసిన ఆర్థిక శాఖ

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారుల పోస్టులు మంజూరు చేశారు. మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకుని వీటి నియామకాలు చేపట్టనున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

అమెరికా చట్టాలకు కట్టుబడి

## ఉండాల్సిందే

అక్కడి భారత విద్యార్థులకు కేంద్రం కీలక సూచనలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. ఎలాంటి అనుమానాలు వచ్చినా దేశం నుంచి బహిష్కరిస్తున్నారు. హమాస్‌తో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో ఇటీ-వలే భారతీయ పరిశోధకుడు బాదర్ ఖాన్ సూరిపై అమెరికా బహిష్కరణ వేటు- వేసిన విషయం తెలిసిందే. అంతకుముందు మరో

మిగతా 2లో..





చైనా దురాక్రమణను ఎట్టిపరిస్థితుల్లో

## అంగీకరించబోం

లద్దాఖ్ భూభాగంలో చైనా కౌంటీల ఏర్పాటుపై భారత్ ఆగ్రహం

న్యూఢిల్లీ(జనంసాక్షి): భారత్‌తో సరిహద్దు వివాదం పరిష్కారానికి ఓవైపు చర్చల దిశగా ప్రయత్నాలు జరుగుతున్న వేళ.. చైనా మరోసారి కవ్వింపులకు పాల్పడింది. లద్దాఖ్ భూభాగంలోని కొన్ని ప్రాంతాల్లో కౌంటీలను ఏర్పాటుచేస్తోంది. ఈ విషయంపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి దురాక్రమణను ఎన్నటికీ అంగీకరించబోమని స్పష్టంచేసింది. "చైనా రెండు కొత్త కౌంటీలను ఏర్పాటుచేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. ఆ కౌంటీల్లోని కొన్ని భాగాలు లద్దాఖ్ పరిధిలోకి వస్తాయి. భారత భూభాగాలను ఆక్రమించడాన్ని

మిగతా 2లో..

ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ మిలిటరీ ఇంటెలిజెన్స్

## అధిపతి మృతి



టెల్‌అవీవ్ ప్రకటన.. స్పందించని హమాస్

టెల్‌అవీవ్(జనంసాక్షి):గాజాపై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఈక్రమంలోనే టెల్‌అవీవ్ ఓ కీలక ప్రకటన చేసింది. హమాస్ మిలిటరీ ఇంటెలిజెన్స్ అధిపతిని తమ బలగాలు హతమార్చాయని పేర్కొంది. ఈమేరకు శుక్రవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. దక్షిణ గాజాలో ఒసామా తబాష్‌ను మా ఐడీఎఫ్ దళాలు హతమార్చాయని తెలిపింది. అతడు ఉగ్రవాద సంస్థ నిఘా, లక్ష్యాత్మక యూనిట్ విభాగానికి కూడా అధిపతిగా వ్యవహరిస్తున్నట్లు వెల్లడించింది. ఈ ప్రకటనపై హమాస్ ఇప్పటివరకు స్పందించలేదు. ఇటీవల ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య జరిగిన తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందం కొనసాగింపును ఉగ్రవాద సంస్థ తిరస్కరించింది. దీని కారణంగానే

మిగతా 2లో..

ఇజ్రాయెల్ విమానాశ్రయం లక్ష్యంగా

## హూతీల దాడి

ఆ క్షిపణిని నేలకూల్చామని ప్రకటించిన ఐడీఎఫ్

టెల్‌అవీవ్(జనంసాక్షి):ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. గాజాలో ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా హూతీలు యెమెన్ నుంచి క్షిపణిని ప్రయోగించారు. ఇజ్రాయెల్ విమానాశ్రయం లక్ష్యంగా ఈ దాడికి పాల్పడినట్లు

మిగతా 2లో..

## హైదరాబాద్‌లో పునర్విభజనపై

# రెండో సదస్సు

పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా,రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి.. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది.. వాజ్ పేయి కూడా లోక్ సభ సీట్లు- పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు.. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.. లోక్ సభ సీట్లు పెంచకూడదు.. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు.. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ అమలు కాలేదు.. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.. దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ.. మనకు తిరిగి వచ్చేది తక్కువ..డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది.. బాగా పని చేసిన మనకు శిక్ష వేస్తారా అని సీఎం రేవంత్ కేంద్రాన్ని ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలతో పాటు నష్టపోయే ఇతర రాష్ట్రాల హక్కులను కాపాడుకునే క్రమంలో రెండో సదస్సుకు హైదరాబాద్‌లో వేదికకానుంది. పునర్విభజనకు సంబంధించి చెన్నైలో శనివారం నిర్వహించిన సదస్సు ఈ మేరకు తీర్మానించింది. పునర్విభజనతో నష్టపోనున్న రాష్ట్రాల ప్రజల అభిమతానికి అనుగుణంగా రెండో సదస్సును హైదరాబాద్‌లో నిర్వహిస్తామని, అనంతరం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందుకు సదస్సులో పాల్గొన్నవారంతా మద్దతు తెలపడంతో పునర్విభజన సదస్సు, సభకు హైదరాబాద్ వేదికగా మారనుంది. పునర్విభజనపై దక్షిణాదితో పాటు నష్టపోయే ఇతర రాష్ట్రాల గళాన్ని బలంగా వినిపించేందుకు ఆయా రాష్ట్రాల్లోని అన్ని పార్టీల ఎంపీలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# తిరగబడ్డ దక్షిణాది



సిఎం ఎంకె స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం నిర్వహించారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలని సూచించారు. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుందని గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పో వాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా వెల్లడించారు. న్యాయబద్ధంగా, పారదర్శంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణాది రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయని అన్నారు. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించ లేదు సరికదా.. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని అన్నారు. ఈ సమావేశంలో తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్నాటక, కేరళ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన నేతలంతా హాజరయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, బిఆర్‌ఎస్ తరపున కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్, రాజ్యసభ ఎంపీలు పాల్గొన్నారు. ఇక కేరళ నుంచి ముఖ్యమంత్రి విజయన్, పంజాబ్ నుంచి ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ హాజరయ్యారు.



## దేశ సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం

**హైదరాబాద్(జనంసాక్షి):**కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడదంలో తమిళనాడు స్ఫూర్తిని చ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగించేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు.

## పునర్విభజనలో సీట్లు తగ్గితే మన వాయిస్ కూడా తగ్గే ప్రమాదం

మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా వెల్లడించారు. న్యాయబద్ధంగా, పారదర్శంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణాది రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయని అన్నారు. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించ లేదు సరికదా.. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని అన్నారు.

## పునర్విభజన దక్షిణాదికి డేంజర్ బెల్

(జనంసాక్షి):ఈసందర్భంగా కేరళ సీఎం పినరయి విజయన్ మాట్లాడుతూ.. "ఎలాంటి చర్చలు చేపట్టకుండానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని కేంద్రం భావిస్తోంది. అలా జరిగితే అది మనకు డేంజర్ బెల్ లాంటిదే. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం తగ్గితే.. దేశ సంపదలో మన వాటా కూడా తగ్గుతుంది. దీన్ని మనం ఎన్నటికీ అనుమతించకూడదు" అని అన్నారు.చెన్నై వేదికగా తమిళనాడు సీఎం స్టాలిన్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఈ సదస్సుకు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, విపక్ష నేతలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పాల్గొన్నారు.

### దక్షిణాదికి అన్యాయం అంటూ అపోహలు సృష్టించే ప్రయత్నం

**హైదరాబాద్(జనంసాక్షి):**చెన్నైలో డీలిమిటేషన్ సమావేశంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కొందరి తీరు ఆలు లేదు.. చూలు లేదు.. అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశ్శారు. డీలిమిటేషన్‌కు విధివిధానాలు ఇంకా ఖరారు కానే కాలేదు. దక్షిణాదికి అన్యాయం అంటూ అపోహలు సృష్టిస్తున్నారు. పైకి డీలిమిటేషన్ అని చెప్తున్నా.. వారి అజెండా వేరే ఉంది

## ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ మిలిటరీ ఇంటెలిజెన్స్ అధిపతి మృతి

తా జాగా దాడులు జరిగాయని అమెరికా ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో పేర్కొంది. ఈ ప్రతిపాదనకు అంగీకరించినట్లయితే ఇలా జరిగేది కాదని పేర్కొంది. మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 400 మందికి పైగా మృతిచెందగా అనేక మంది గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువమంది చిన్నారు లు, మహిళలే ఉన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం మార్పులను హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలి పారు. ఈ దాడులను తీవ్రంగా ఖండించిన హమాస్ ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని హెచ్చరించింది. గురువారం ఉదయం సైతం గాజాపై ఐడీఎఫ్ దళాలు దాడులు చేశాయి. ఈ దాడుల్లో దాదా పు 85 మంది ప్రాణాలు కోల్పోగా.. 133 మందికి గాయాలయ్యాయి. మరోవైపు.. హమాస్ బందీలను విడిచిపెట్టేవరకు గాజాలోని భూభాగాలను ఒక్కొక్కటిగా ఆక్రమిస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ హెచ్చరికలు జారీ చేశారు. హమాస్ తలొగ్గితేనే తమ ఆక్రమణ ఆగుతుందని.. అప్పటివరకు సైన్యం మరిన్ని భూభాగాలను ఇజ్రాయెల్‌లో విలీనం చేస్తూనే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. బందీలు విడుదలయ్యే వరకూ సైన్యం ఒత్తిడి పెంచాలన్నారు. గాజా లేదా వెస్ట్‌బ్యాంక్‌లోని భూభాగాలను ఆక్రమించుకోవడాన్ని ఫ్రాన్స్ తప్పుబట్టింది. రెండు దేశాలు ఒకదానిపక్కన ఒకటి శాంతితో నివసించాలని ఆ దేశ విదేశాంగ మంత్రి జీన్‌నోయెల్ బారెట్ పేర్కొన్నారు.

## ఇజ్రాయెల్ విమానాశ్రయం లక్ష్యంగా హూతీల దాడి



తెలుస్తోంది. కాగా ఆ క్షిపణిని నేలకూల్చామని ఇజ్రాయెల్ సేనలు ప్రకటించాయి. ఈ దాడులకు బాధ్యత వహిస్తూ.. హూతీ తిరుగుబాటుదారుల సైనిక ప్రతినిధి యాహ్యా సారీ ప్రకటన విడుదల చేశారు. గాజాపై ఇజ్రాయెల్ దురాక్రమణ ముగిసేవరకు తమ దాడులు కొనసాగిస్తా మన్నారు. 48 గంటల్లో మూడోసారి దాడులు చేశామన్నారు. అంతేకాకుండా ఎర్ర సముద్రంలోని అమెరికా విమాన వాహక నౌక 'యూఎస్ఎస్ హ్యారీ ఎస్. ట్రూమాన్'పై హౌతీలు దాడులు ప్రారంభించారని పేర్కొన్నారు. టెల్ అవీవ్ సమీపంలోని బెన్ గురియన్ విమానాశ్రయం నుంచి ప్రయాణాలు శ్రేయస్కరం కాదని ప్రయాణికులను హెచ్చరించారు. కాగా బెన్ గురియన్ విమానాశ్రయానికి సంబంధించిన వెబ్‌సైట్ సాధారణంగానే పని చేస్తోందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి.ఇజ్రాయెల్ నౌకలపై దాడుల్ని పునరుద్ధరిస్తామని ప్రకటించిన యెమెన్ తిరుగుబాటు దళం హూతీలపై అమెరికా ఇటీవల పెద్దఎత్తున దాడి చేసింది. 'ఉగ్రవాద స్థావరాలు, ఉగ్ర నేతలపై మన ధీరులైన యోధులు గగనతల దాడులు చేస్తున్నారు. మన నౌకా స్థావరాలు, వాయు స్థావరాలు, నౌకాదళాలను పరిరక్షించుకునేందుకు పాటుపడుతున్నారు. స్వేచ్ఛాయుత నౌకాయాన వాణిజ్యాన్ని పునరుద్ధరించడానికి పాటుపడుతున్నారు' అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. ప్రపంచంలో ఎక్కడైనా జలమార్గాల్లో అమెరికా వాణిజ్య, నౌకాదళ నౌకలు స్వేచ్ఛగా వెళ్లకుండా ఏ ఉగ్రశక్తీ ఆపజాలదని స్పష్టంచేశారు. హూతీలకు మద్దతు ఇవ్వడాన్ని నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ఇరాన్‌ను హెచ్చరించారు. దీనిపై ఇరాన్ సుప్రీం ఖమేనీ స్పందిస్తూ.. హూతీల దాడుల్లో తమ ప్రమేయం లేదని అన్నారు. వారు సొంత కారణాల వల్ల దాడులకు పాల్పడుతున్నారని.. ఈ విషయంలో అగ్రరాజ్యం తమపై ఆరోపణలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. మరోవైపు యూఎస్ చేస్తున్న దాడులను హూతీ పొలిటికల్ బ్యూరో యుద్ధ నేరంగా అభివర్ణించింది. యెమెన్ దళాలు ప్రతిస్పందించేందుకు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించింది.

## ఘనంగా దావత్ ఏ ఇఫ్తార్

ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అమెరికా చట్టాలకు కట్టుబడి ఉండాల్సిందే

విద్యార్థిని రంజిని శ్రీనివాసన్‌ను కూడా బహిష్కరించింది. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు అమెరికాలోని భారతీయ విద్యార్థులకు కేంద్రం కీలక సూచనలు చేసింది. యూఎస్‌లోని భారతీయ విద్యార్థులు అక్కడ ప్రభుత్వ చట్టాలకు కట్టుబడి ఉండాలని సూచించింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అమెరికాలోని భారత ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించింది. ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలు విద్యార్థులు సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీసాలు, వలస విధానాలపై నిర్ణయాలు పూర్తిగా ఆయా దేశాల విచక్షణాధికారానికి సంబంధించినవిగా పేర్కొంది. వాటిని పాటించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని స్పష్టం చేసింది.

## మంత్రి కోమటిరెడ్డిపై బీఆర్‌ఎస్ సభా హక్కుల నోటీస్

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడని స్పీకర్‌కు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలని స్పీకర్‌ను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కోరారు.

### చైనా దురాక్రమణను అంగీకరించబోం

మేం ఎన్నటికీ అంగీకరించబోం. భారత సార్వభౌమాధికారానికి సంబంధించి మా దీర్ఘకాల, స్థిరమైన వైఖరిపై ఈ కౌంటీల ఏర్పాటు ఎలాంటి ప్రభావం చూపించదు. ఈ చర్యలు.. చైనా చేపడుతున్న బలవంతపు ఆక్రమణలకు చట్టబద్ధతను కల్పించలేవు" అని కేంద్ర విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంట్‌కు వెల్లడించారు. దీనిపై భారత్ నిరసనను దౌత్యమార్గాల ద్వారా తెలియజేశామని పేర్కొన్నారు.చైనా కౌంటీల నిర్మాణంపై కేంద్రానికి సమాచారం ఉందా?అన్న ప్రశ్నకు బదులిస్తూ విదేశాంగ శాఖ ఈ మేరకు వివరణ ఇచ్చింది. కౌంటీలతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో చైనా చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కూడా తమకు సమాచారం ఉందని వెల్లడించింది.

# మా పాలనలో ప్రజలకు ఇబ్బందులు లేవు



ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్‌ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్‌ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

# ట్రంప్ 'గోల్డ్ కార్డ్'కు భారీ డిమాండ్

మందికి ఈ కార్డు కొనే సామర్థ్యం ఉంది. కనీసం 10లక్షల మంది దీనిని కొనుగోలు చేస్తారని అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు" అని లుట్నిక్ పేర్కొన్నారు. అసలు ఈ కార్డు ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఎవరిదన్న ప్రశ్న కు బదులిస్తూ.. ట్రంప్ మదిలో నుంచి వచ్చిన ఆలోచనే అని చెప్పారు. అధ్యక్షుడి ఆలోచనను అమలు చేయడమే తన బాధ్యత అని, దీన్ని అమలు చేసే ప్రణాళిక తన వద్ద ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న పెట్టుబడి వీసా ఈబీ-5 స్థానంలో గోల్డ్ కార్డు తీసుకురానున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే. 5 మిలియన్ డాలర్లు చెల్లించగలిగే వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని అందజేస్తారు. ప్రపంచ వ్యాప్తంగా సంపన్నులను ఆకర్షించేందుకే దీనిని ప్రవేశపెట్టామని, వారు అమెరికాకు వచ్చి భారీగా ఖర్చుపెడితే స్థానికంగా ఉద్యోగాలు కూడా పెరుగుతాయని ట్రంప్ పేర్కొన్నారు.ఇదే విషయంపై ఇటీవల మరో సందర్భంలో లుట్నిక్ మాట్లాడుతూ.. 2.5లక్షల మంది ఈ గోల్డ్ కార్డు కొనేందుకు ఆసక్తి చూపుతున్నట్లు చెప్పారు. ప్రోగ్రామ్ వల్ల జరుగుతున్న మోసాలు, ఇతర అక్రమాలను అరికట్టేందుకు వీటిని తీసుకొస్తున్నాం. చట్టబద్ధ ఇన్వెస్టర్లకు పౌరసత్వం, శాశ్వత నివాసం కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు.వేలాది మంది ఈ ఇన్వెస్టర్ వీసాలను పొందారు. అయితే, ఈ విధానంతో మోసాలు జరుగుతున్నా య ని, కొందరు అక్రమంగా నిధులు పొందుతున్నారని ఇటీవల జరి పిన అధ్యయనంలో తేలింది. దీంతో 2022లో కొన్ని సవరణలు చేశారు.

### తాత్కాలిక వలసదారులనూ వదలని ట్రంప్

**మియామీ(జనంసాక్షి):** అగ్రరాజ్య అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి వలసల విష యంలో అమెరికా సర్కారు దూకుడు నిర్ణయాలు తీసు కుంటోంది. ఇప్పటికే అక్రమ వలసదారులపై ఉక్కుపా దం మోపి వారిని దేశం నుంచి పంపిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా తాత్కాలిక వలసదారులపై నా ట్రంప్ కన్నెర్ర చేశారు. యూఎస్ వ్యాప్తంగా 5 లక్షల మందికి పైగా వలసదారులకు తాత్కాలిక నివాస హోదాను రద్దు చేస్తున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాం డ్ సెక్యూరిటీ సంచలన ప్రకటన చేసింది.క్యూబా, హై తీ, నికరాగ్వా, వెనెజువెలా దేశాలకు చెందిన లక్షలాది మంది వలసదారులకు చట్టపరమైన రక్షణను రద్దు చేస్తున్నట్లు హోమ్‌లాండ్ సెక్యూరిటీ విభాగం వెల్లడిం చింది. నెల రోజుల్లో వారిని దేశం నుంచి బహిష్కరించ నున్నట్లు తెలిపింది. 2022 అక్టోబరు తర్వాత ఆ నాలు గు దేశాల నుంచి అమెరికాకు వలస వచ్చిన దాదాపు 5,32,000 మందికి ఈ ఉత్తర్వులు వర్తించనున్నాయి. మానవాత పెరోల్ కార్యక్రమం కింద అమెరికాకు వచ్చి న వారిపై ఈ కొత్త విధానం ప్రభావం చూపనుంది. వీరంతా ఇతరుల ఆర్థిక సహకారంతో అమెరికాకు వచ్చారని, రెండేళ్ల పాటు యూఎస్‌లో నివసించడానికి, పని చేయడానికి తాత్కాలిక అనుమతులు పొందారని హోమ్‌లాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోయెమ్ వెల్లడించారు. వీరు ఏప్రిల్ 24న లేదా ఫెడరల్ రిజిస్టర్‌లో నోటీసులు ప్రచురించిన 30 రోజుల తర్వాత అగ్రరాజ్యంలో ఉండేందుకు లభించిన లీగల్ స్టేటస్‌ను కోల్పోనున్నారని తెలిపారు.మానవతా పెరోల్‌ను విస్తృతంగా దుర్వినియోగం చేస్తున్నారని, దీనికి ముగింపు పలుకుతామని ట్రంప్ ఇదివరకే వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ దిశగా తాజాగా అమెరికా సర్కారు చర్యలు చేపట్టింది. ఈ మానవతా పెరోల్ అనేది అమెరికాలో సుదీర్ఘకాలంగా ఉన్న వెసులుబాటు. యుద్ధం లేదా రాజకీయ అస్థిరత ఉన్న దేశాల ప్రజలు అమెరికాకు వచ్చి తాత్కాలికంగా నివాసం ఉండేందుకు వీలుగా అధ్యక్షుడు ఈ లీగల్ స్టేటస్‌ను కల్పిస్తారు. గతేడాది అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ దీని గురించి పలుమార్లు ప్రస్తావించారు. అక్రమ వలసదారులను బహిష్కరించడంతో పాటు కొందరు వలసదారులకు ఉన్న చట్టబద్ధమైన మార్గాలను కూడా ముగిస్తామని అప్పట్లో తెలిపారు.అంతక్రితం ఉన్న నిబంధనల ప్రకారం.. ఇలా మానవతా పెరోల్ కింద అమెరికాకు వచ్చే వారు రెండేళ్ల పాటు చట్టబద్ధంగా దేశంలో ఉపాధి పొందొచ్చు. ఆ గడువు ముగిసిన తర్వాత మరింత ఎక్కువ కాలం ఉండేందుకు వీలుగా శరణార్థిగా లేదా వీసా కోసం దరఖాస్తు చేసుకునే సౌలభ్యం ఉండేది.

## ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయా లను దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశామని తెలిపింది. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచింది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించామని తెలియచేసింది.

# రేషన్ కార్డు లింకుపై గందరగోళం

## రాజీవ్ యువ వికాసానికి కొత్త సమస్యలు

- కొత్తకార్డులు ఇంకా ఇవ్వని ప్రభుత్వం..
- రాజీవ్ యువ వికాసం పథకంకు దరఖాస్తులు చేసుకోలేని స్థితి
- నిబంధనపై ప్రభుత్వం పునరాలోచించలంటున్న యువత

చాడ వేణుగోపాల్ రెడ్డి (ప్రత్యేక ప్రతినిధి, జనంసాక్షి)




రాజీవ్ యువ వికాసం పథకం కోసం మార్చి 17 తేది నుండి ఏప్రిల్ 5 వ తేది వరకు యువత దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. దరఖాస్తుల స్వీకరణ తర్వాత వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసి, జూన్ రెండవ తేదిన రాజీవ్ యువ వికాస పథకం ద్వార లబ్దిదారులకు అర్ధిక సహాయం మంజూరు పత్రాలను ఇవ్వబోతున్నారు. ఇంత వరకు బాగానే ఉన్న ఈ పథకానికి రేషన్‌కార్డు తప్పనిసరి చేయడంతో యువత గందరగోళానికి గురవుతున్నారు. ప్రభుత్వం లక్ష్యం బాగనే ఉన్న లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండలనే నిబంధనతో చాల మంది యువత నష్టపోయే అవకాశం ఉంది.

2014 నుండి కుడా 2024 కొత్త రేషన్ కార్డులను అప్పటి కెసీఅర్ ప్రభుత్వం ఇవ్వలేదు. రేషన్ కార్డుల్లో కొత్తగా పేర్లను నమోదు చేసుకోలేదు. దీంతో కొత్త రేషన్ కార్డుల కోసం లక్షలాది మంది ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుడా కొత్త రేషన్ కార్డుల అంశంను ప్రాధాన్యంగా తీసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన,గ్రామసభ కార్యక్రమలతో పాటు ,మీసేవ కేంద్రాల ద్వార అప్లికేషన్లను తీసుకుంది. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి అనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వారు పాత రేషన్ కార్డులలో తమ పేర్లు తొలగించుకున్న తర్వాత కొత్త రేషన్ కార్డు కోసం భార్య ,పిల్లలతో కలిసి కొత్త రేషన్ కార్డు కొసం అప్లికేషన్ చేసుకోవాలనే నిబంధన పెట్టింది. నిబంధన ప్రకారం పాత రేషన్ కార్డులో పేరు ఉంటే కొత్త రేషన్ కార్డును ఇవ్వమని చెప్పడంతో, లక్షలాది మంది పాత రేషన్ కార్డులలో తమ పేర్లను తొలగించి కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే కొత్త రేషన్ కార్డుల ఇంకా ఇవ్వకపోవడంతో వారి పేర్లు పాత రేషన్ కార్డులలో లేక, కొత్త రేషన్ కార్డులు రాక ఇబ్బందులు పడుతున్నారు. పేర్లను తొలగించుకొని కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. రాజీవ్ యువ వికాస్ పథకంకు రేషన్ కార్డునే ప్రతిపాదికగా తీసుకొవడంతో రేషన్ కార్డు లేని వారి పరిస్దితి ఏంటనే ప్రశ్న ఉత్పన్నమౌతుంది. రైతు రుణమాఫీ కి కుడా రేషన్ కార్డుల నిబంధన అనేక సమస్యలను స్రష్టించిన విషయం తెలిసిందే.

రేషన్ కార్డు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేయాలంటే రేషన్ కార్డు తప్పనిసరి నిబంధనతో నిరుద్యోగులు తాము నష్టపోతున్నామని చెబుతున్నారు. ఒక రేషన్ కార్డులో ఒకే వ్యక్తికి మాత్రమే ఈ పథకానికి ద్వారా ఆర్థిక సాయం చేస్తామని చెబుతోంది. ఈ నిబంధనతో కుడా పెళ్ళిళ్లు చేసుకొని వేర్వేరుగా ఉంటున్న చాలమంది నష్టపోయే అవకాశం ఉందని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించి విచారణ కుడా పూర్తి చేసి తాత్కిలికంగా లబ్ధిదారుల లిస్టులను ప్రకటించింది గాని ..కొత్త రేషన్ కార్డు లబ్ధిదారుల చేతికి ఇవ్వలేదు. ఇలా పాత కార్డులో పేర్లు లేక, కొత్త కార్డుల రాక దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కోల్పోతున్నారు. ముఖ్యంగా 25 యేళ్ల నుండి 35 యేళ్ల వయస్సు ఉన్న యువతీయువకులకు ఈ నిబంధన వలన తీవ్రంగా పోనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీల కోసం మంచి పథకాన్ని తీసుకువచ్చిందని, ఈ పథకం ద్వార నాలుగు లక్షల వరకు అర్థిక సహాయం, స్వయం ఉపాధి అలోచన గొప్పదని, కానీ రేషన్ కార్డుల నిబంధనలతో తమ అప్లై చేయలేని పరిస్థితిలో ఉన్నమని చెబుతున్నారు. ప్రభుత్వం రేషన్ కార్డుల తప్పని సరి నిబంధనపై పునరాలోచన చేయాలని యువతీ యువకులు కోరుతున్నారు.

### ఇంకా అందని కొత్త రేషన్ కార్డులు

సంగారెడ్డి జిల్లాలో కొత్త కార్డుల కోసం ప్రజపాలన కార్యక్రమం,గ్రామసభలతో పాటు మీసేవ కేంద్రాల ద్వారా 58,708 దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో 26,188 దరఖాస్తులకు అర్హత ఉన్నదని ప్రాథమికంగా గుర్తించారు. మిగితా వారివి వివిధ దశల్లో ఉన్నవి. అర్హులుగా గుర్తించిన వారికి సైతం ఇంకా కొత్త రేషన్ కార్డులను అందించలేదు. సంగారెడ్డి జిల్లాలో 2014 నుండి రేషన్ కార్డుల్లో కొత్తగా పేర్ల నమోదు దరఖాస్తులు పెద్దఎత్తున పెండింగ్ లో ఉన్నాయి. పదేండ్లుగా రేషన్ కార్డుల్లో కొత్తగా పేర్ల నమోదు కానివి 88,698 దరఖాస్తులకు మోక్షం లేని పరిస్థితి. వీటిలో 3,738 దరఖాస్తులను తిరస్కరించగా, మిగతావి వివిధ స్థాయిల్లో ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 3,52,301 తెలుపు రేషన్ కార్డులు, అందులో 11,65,308 మంది సభ్యులు ఉన్నారు. 26,121 అంత్యోదయ కార్డులు ఉండగా 67,803 మంది సభ్యులు ఉన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ జరిగి దాదాపు యేడాది కావస్తున్న , తిరిగి ఈ జనవరిలో గ్రామసభలు పెట్టి మళ్లీ దరఖాస్తులు తీసుకున్న కొత్త రేషన్ కార్డులు పంపిణీ ప్రక్రియ మాత్రం జరగడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి.

### ఐదేండ్లుగా రేషన్ కార్డు లేదు



నాకు 2019 లో పెళ్లి అయ్యింది. మా తల్లిదండ్రుల కార్డుల నుండి నా పేరు తొలగించుకుని నా భార్య పేరు, నా పేరుతో కొత్త రేషన్ కార్డుల కోసం అప్లైయ్ చేశాను. నాకు ప్రస్తుత్తం ఇద్దరు పిల్లలు. గత ఐదు యేళు మీసేవ ద్వార పలుసార్లు చేశాను. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజపాలన, గ్రామ సభల్లో, మీసేవ కేంద్రాల ద్వారా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు ఇచ్చాను. కానీ నాకు కుటుంబానికి ఇంత వరకు కొత్త రేషన్ కార్డు రాలేదు. ఏ ప్రభుత్వ పథకం కోసం అప్లైయ్ చేయాలన్న రేషన్ కార్డు తప్పని సరి కావడంతో చాల ఇబ్బందులు పడుతున్నాను. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన రాజీవ్ యువ వికాసం పథకానికి కుడా రేషన్ కార్డు లేకపోవడంతో దరఖాస్తు చేసుకోలేని పరిస్థితి. వెంటనే ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల మంజూరు చేయాలి.

**- మోడ్ నరేందర్, బొమ్మరెడ్డి గూడెం, చౌటకూరు మండలం**

### రేషన్ కార్డు నిబంధనపై ప్రభుత్వం పునరాలోచించాలి



రాజీవ్ యువ వికాసం పథకం కు రేషన్ కార్డు నిబంధనతో తాము దరఖాస్తు చేసుకునే అవకాశం కొల్పోతున్నము. పాత కార్డుల్లో పేర్లు లేక ..కొత్త కార్డుల రాకపోవడంతో, బలహీనవర్గాల వారి స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం తెచ్చిన పథకంకు అన్హరులుగా మిగిలిపోతున్నాం. ప్రభుత్వం మంచి అలోచనతో చేస్తున్న ఈ కార్యక్రమంకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అప్లై చేసుకునే అవకాశం ఇవ్వాలి. నిరుద్యోగుల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి.

**- కళ్యాణ్, బొమ్మరెడ్డిగూడెం, చౌటకూరు మండలం**




## ఆర్టీసీ బస్సు ఢీకొని పోలీస్ ఉన్నతాధికారి మృతి

**హైదరాబాద్, మార్చి22 (జనంసాక్షి) :** హైదరాబాద్ పోలీసు శాఖలో విషాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ పోలీస్ ఉన్నతాధికారి దుర్మరణం చెందారు. హైదరాబాద్ అవుట్ స్కర్ట్స్ హయత్ నగర్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఉదయం వాకింగ్ కోసం వెళ్లిన ఆయన అనుకోని రీతిలో ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్‌-విజయవాడ హైవే లక్ష్మారెడ్డి పాలెం వద్ద ఈ ఘటన జరిగింది. హయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అడిషనల్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్న బాబ్జీ లక్ష్మారెడ్డి పాలెం సమీపంలోని మైత్రీ కుటీర్‌లో కుటుంబంతో కలిసి ఉంటున్నారు. శనివారం ఉదయం ఆయన నడక కోసం హైదరాబాద్‌-విజయవాడ హైవే దాటే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో వేగంగా వచ్చిన బస్సు రోడ్డు దాటుతున్న బాబ్జీని ఢీకొ ట్టింది. ఈ ప్రమాదంలో ఆయన ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పాట్‌కు చేరుకున్నారు. ఆయన మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా, బాబ్జీ మృతితో పోలీస్ శాఖలోని ఆయన మిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇటీవలే ఆయనకు అడిషనల్‌గా ప్రమోషన్ రాగా.. ప్రస్తుతం రాచకొండ కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

# రాజకీయాలు మాని రైతులను ఆదుకోండి

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్‌లోని చామన్‌పల్లిలో అకాల వర్షాలతో నష్టపోయిన పంటల పరిశీలన



**కరీంనగర్ బ్యూరో, మార్చి 22 (జనంసాక్షి) :** డీలిమిటేషన్ పేరుతో చెన్నైలో స్టాలిన్ అధ్యక్షతన జరిగేది దొంగల ముఠా సమావేశమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. తెలంగాణలోనూ అవినీతి పాలన, 6 గ్యారంటీల పేరుతో చేసిన మోసాలవల్ల జనం కాంగ్రెస్ అంటేనే అసహ్యించుకుం టున్నారని, గత పదేళ్ల పాలనలో చేసిన అవినీతి స్కాంల నుండి తప్పించుకునేందుకే బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తోందన్నారు. రెండు పార్టీలు ఒక్కటేననే విషయం మరోసారి రుజువైందన్నారు. ఆయా పార్టీలన్నీ డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై బురదచల్లుతూ స్వార్థ రాజకీయాలు చేస్తున్నాయన్నారు. అసలు డిలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదన్నారు. గైడ్ లైన్స్ రూపొందించిన అంశంపై అవాకులు చవాకులు పేలడం సిగ్గు చేటన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్ పార్టీల తీరు 'ఆలు లేదు..చూలు లేదు..అల్లుడి పేరు సోమలింగం"అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. శనివారం కరీంనగర్‌లోని చామనపల్లిలో బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ... చెన్నైలో డీఎంకే ఆధ్వర్యంలో జరుగుతున్న డీలిమిటేషన్ మీటింగ్ తీరును తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. దోచుకున్నది దాచుకోవడానికి, అవినీతి స్కాంల నుండి బయటపడే దానిపైనే చెన్నైలో స్టాలిన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగిందని ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గే ప్రసక్తే ఉండదని పార్లమెంట్ లోనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సంజయ్ గుర్తు చేశారు. డీలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేశారు. గైడ్ లైన్స్ కూడా వెలువడని అంశంపై ఏది పడితే అది మాట్లాడుతూ... దక్షిణాదికి అన్యాయం జరుగుతోందంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాలనుకుంటున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసినా దక్షిణాదిలో వికసించేది కమలమేనని ఉద్ఘాటించారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే గతంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. తాను గతంలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశానని, కార్యకర్తలతో కలిసి అనేక పోరాటాలు చేశానని చెప్పుకొచ్చారు. 8 ఎంపీ, 8 ఎమ్మెల్యే, 3 ఎమ్మెల్సీ సీట్లతో బీజేపీ రాష్ట్రంలో బలంగా ఉందన్నారు. కేసీఆర్ మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పబోతున్నారంటూ మాజీమంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను బండి సంజయ్ తనదైన శైలిలో తిప్పికొట్టారు. "మహారాష్ట్ర ఎన్నికల టైంలో ఇట్లనే మాట్లాడారని గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సంచులు పంపి ఇట్లనే మాట్లాడారు. ఏమైంది, జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఇయాళ ఫాంహౌజ్ లో గడ్డి పీకుతున్నడని మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడం ఇక కల్ల"అని వ్యాఖ్యానించారు.

# తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారు

- అక్రమ కేసుతో 9 నెలల జైలు జీవితం గడిపాను
- సికాస వ్యవస్థాపక మాజీ అధ్యక్షులు, మాజీ నక్సలైట్ ఎండీ హుస్సేన్



**జమ్మికుంట, మార్చి 22 (జనంసాక్షి) :** తనను తప్పుడు కేసుల్లో ఇరికించారని, అక్రమ కేసు వల్ల 9 నెలలు జైలు జీవితం గడిపానని సికాస వ్యవస్థాపక మాజీ అధ్యక్షులు, మాజీ నక్సలైట్ ఎండీ హుస్సేన్ అలియాస్ రమాకాంత్ అన్నారు. 9 నెలల జైలు జీవితం అనంతరం శనివారం విడుదలైన ఆయన జమ్మికుంట లో తన నివాసంలో మీడియాతో మాట్లాడారు, ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ తనకు సంబంధం లేని కేసులకు బాధ్యున్ని చేసి గత సంవత్సరం జూలైలో తనను జమ్మికుంటలోని తన నివాసం నుండి ఉదయం బలవంతంగా తీసుకొని వెళ్లి మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ లో తనపై తప్పుడు కేసు నమోదు చేసి బెయిల్ సైతం రాకుండా తొమ్మిది నెలల పాటు జైలులో ఉంచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ మావోయిస్టు భావాలతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడదని తెలంగాణ వచ్చిన తర్వాత అందరికీ విముక్తి కలిగిస్తానని మాయమాటలు చెప్పి పది సంవత్సరాలు ప్రజా వ్యతిరేక పాలన కొనసాగించారని ఆయన అన్నారు. ఆయన అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉన్న సర్కార్ మాజీలపై కనికరం లేకుండా అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని ఆయన అన్నారు. ఆరు హామీల అనంతరం ఏడవ హామీగా ప్రజాస్వామ్య వాదులకు తగిన గుర్తింపు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంటుందని చెప్పిన రేవంత్ రెడ్డి నేడు ప్రజాస్వామ్య వాదులను, విప్లవ రచయితలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న కేసులకు కోర్టు మేలు మంజూరు చేసినప్పటికీ తప్పుడు కేసులు బనాయిస్తూ జైలు పాలు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాస్వామ్య వాదుల పైన విప్లవ రచయితల పైన సరైన దృక్పథాన్ని ఏర్పరచుకొని సముచిత స్థానం కల్పించాలని ఆయన కోరారు.

# బీసీ ఉద్యమానికి సిద్ధమవ్వాలి

- కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత



**సిద్దిపేట, మార్చి 22 (జనంసాక్షి) :** బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొ న్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశానని. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలని డిమాండ్‌చేశారు. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి అని కవిత పేర్కొన్నారు. దేశంలో 50 శాతా నికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయన్నారు. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలని కోరారు. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని కవిత తెలిపారు. అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరపున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించాలన్నారు. కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు.. తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్‌కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని కవిత గుర్తు చేశారు.

# భయ్యాసన్నీయాదవ్‌కు లుక్‌ఔట్ నోటీసులు

**హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) :** సూర్యాపేటలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు నమోదు అయ్యింది. నూతనకల్ పోలీస్‌స్టేషన్‌లో యూట్యూబర్ ఇన్‌ఫ్లూయెన్సర్ భయ్యా సన్నీ యాదవ్‌పై కేసు నమోదు చేశారు పోలీసులు. సన్నీయాదవ్ విదేశాల్లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు.. లుక్‌ఔట్ సర్క్యూలర్ జారీ చేశారు. ఈనెల 5న సన్నీ యాదవ్‌పై బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌పై సుమోటో కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే కేసు నమోదు చేసిన పోలీసులు తాజాగా లుక్‌ఔట్ నోటీసులు జారీ చేశారు. త్వరలోనే అతడిని పట్టుకుం టామని సూర్యాపేట పోలీసులు చెబుతున్నారు. దేశ విదేశాల్లో బైక్‌పై రైడ్ చేస్తున్న సన్నీ యాదవ్.. ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్, సోషల్ మీడియా వేదికగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశాడు. ఈ నేపథ్యంలోనే ఈనెల 5న నూతనకల్ పోలీస్‌స్టేసన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు లుక్‌ఔట్ నోటీసులు జారీ చేయడంతో ఎలాగైన సన్నీ యాదవ్‌ను విదేశాల నుంచి రప్పించి అరెస్ట్ చేయాలని పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక.. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేస్తున్న వారిపై రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు వరుసగా కేసులు నమోదు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో మైనంపల్లి హనుమంతరావు ఫిర్యాదు చేశారు. బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల్లో బెట్టింగ్ చేసి డబ్బు పోగొట్టుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మైనంపల్లి హనుమంతరావు ఫిర్యాదు చేశారు. అలాగే ఓయూలో బెట్టింగ్ యాప్ ప్రోత్సహిస్తున్న వారిపై జనసేన విద్యార్థి విభాగం ఫిర్యాదు చేసింది. బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తున్న జబర్దస్త్ వర్ష, హర్ష సాయిలపై జనసేన విద్యార్థి విభాగం అధ్యక్షుడు సంపత్ నాయక్ ఫిర్యాదు చేశారు. బెట్టింగ్ యాప్‌తో చావులకు కారణమైన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని పిర్యాదులో తెలిపారు. సినీ నటుడు అలీ సతీమణి జూబెద, లాస్య యూట్యూబ్ ఛానెల్స్‌ను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంపత్ నాయక్ డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో
# టెన్త్ విద్యార్థి మృతి

**హైదరాబాద్, మార్చి22 (జనంసాక్షి) :** పదో తరగతి పరీక్ష రాసి సోదరుడితో వస్తున్న యువతి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందింది. హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి ఫ్లై ఓవర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదం లో పదవ తరగతి విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. పదవ తరగతి పరీక్షలు రాసి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే.. టిఎన్‌జివొ కాలనీకి చెందిన యువకు డు, తన సోదరిని పదవ తరగతి పరీక్షలు రాసేందుకు పరీక్ష కేంద్రానికి తీసుకువెళ్లాడు. పరీక్ష రాసి తిరిగి వస్తుండగా.. వాళ్లు ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి ఆర్టిసి డబుల్ డెక్కర్ బసు కింద పడింది. ఈ ప్రమాదంలో విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందగా.. ఆమె సోదరుడికి గాయాలయ్యాయి. ఘటనస్థలికి చేరుకున్న పోలీసులు యువకుడిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


# జనాభా ప్రాతిపదికగా విభజిస్తే తీరని నష్టం

- దీనిని మనమంతా అడ్డుకుని తీరాల్సిందే
- డీలిమిటేషన్‌పై పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల




**విజయవాడ, మార్చి22 (జనంసాక్షి) :** జనాభా ప్రాతిపదికన సీట్లను విభజిస్తే దక్షిణాదికి జరిగేది తీరని నష్టమే అని వైఎస్ షర్మిల అన్నారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలది రాజకీయం కాదని.. ప్రజల హక్కుల కోసం చేసే పోరాటమని అన్నారు. ఉత్తరాది ప్రాబల్యం మరింతగా పెరిగి.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతతో పనిలేకుండా పోతుందని తెలిపారు. సొమ్ము సౌత్ ది.. సోకు నార్త్ ది అనే పరిస్థితి ఎదురుకాక తప్పదని హెచ్చరించారు. డీలిమిటేషన్ పేరుతో లిమిటేషన్ ఫర్ సౌత్‌లా చేస్తామంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజనను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత విధానంతో ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే 143 సీట్లకు పెరిగితే.. దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణ లాంటి ప్రధాన రాష్ట్రాల్లో పెరిగే సీట్లు-49,41,54 కలిపి 144 అని.. ఇది కాదా వివక్ష చూపడం అంటే అని ప్రశ్నించారు. యూపీ, బీహార్ రెండు రాష్ట్రాలు కలిపితే 222 సీట్లు పెరిగితే... సౌత్ మొత్తం తిప్పి కొట్టినా 192 సీట్లకే పరిమితమవుతుందన్నారు. ఇది కాదా దక్షిణ భారతానికి జరిగే అన్యాయమని మండిపడ్డారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల పోరాటానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. ఐక్యంగా పోరాటం చేస్తే తప్ప నియంత మోదీకి బుద్ధి రాదన్నారు. ఏపీలో మోదీ పక్షం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మౌనం వహించడం రాష్ట్ర ప్రజలను మోసం చేసినట్లే అని అన్నారు. ప్రజల హక్కులను కాలరాసినట్లే అని చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్‌పై రాజకీయాలు పక్కన పెట్టీ టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు ముందుకు రావాలని వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. కాగా.. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై దక్షిణాది రాష్ట్రాలు సమావేశమయ్యాయి.

# నితీష్ కుమార్ ఆరోగ్యంపై ఆందోళన



తొమ్మిది సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన బీహార్ ముఖ్య మంత్రి నితీష్ కుమార్ ఆరోగ్యం పై సర్వత్ర చర్చ జరుగుతున్నది.ఆందోళన వ్యక్తం అవుతున్నది. గతంలో ఒకసారి ఆయన వేదికపై కూర్చు న్న ప్రధాని నరేంద్ర మోడీ కాళ్లు మొక్కాడానికి వస్తారు, వంగుతారు ,దానికి మోడీ వారిస్తూ అతన్ని పైకి లేపుతాడు. ఇదే వేదికపై కూర్చున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ దృశ్యం చూసి అవాక్కవుతారు .మరోసారి ఆయన శాసనసభలో మొబైల్ ఫోన్ తీసుకొని రావద్దని చెప్పాలనే స్పీకర్తో పేర్కొంటారు. అప్పుడే 10 ఏళ్లలో ఈ మొబైల్ ఫోన్ల వల్ల మొత్తం ప్రపంచం ఖతం అయిపోతుందని పేర్కొంటారు. తాజాగా ఒక కార్యక్రమంలో జాతీయ గీతం కోసం అందరు నిలబడి ఉండగా ఆయన నిలబడి పక్కన ఉన్న అధికారి తో మాట్లాడు కుంటూ ఎదుట ఎవరికో రెండు చేతులు జోడించి నమస్కారం చేస్తూ నవ్వుతూ కనిపిస్తారు.

**నితీష్‌పై నిప్పులు :**

ఈ విషయంపై విపక్షాలన్నీ విరచు కపడడం ఆయన క్షమాపణ చెప్పాలని పేర్కొనడం జరిగింది. నిజానికి చాలా కాలంగా నితీష్ కుమార్ ఆరోగ్యం బాగాలేదని ప్రచారం జరుగుతున్నది. దానికి తోడుగా ఆయన మాటలు ఆ సందర్భంగా సన్నివేశాలు ఆయన ను నవ్వులాట గురి చేస్తున్నాయి.

**నితీష్‌పై మాయని మచ్చ :**

మాజీ ఉపముఖ్యమంత్రి ఆర్జేడి నాయకులు ప్రస్తుత విపక్ష నేత తేజస్వి యాదవ్ కూడా ఆయన ఆరోగ్యం పై అనుమానాలు వ్యక్తం చేశారు బీహార్లో ఈ సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి ఉన్నాయి. అక్కడ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో ఉన్న నితీష్ కుమార్ ఫేస్ ను ముందు పెట్టి బిజెపి ఎన్‌డిఏ ఈ ఎన్నికల లో పోటీకి దిగనుంది. జాతీయగీతం ను ఒక ముఖ్యమంత్రి అవమానించే విధంగా గీత ఆలాపన సందర్భంలో వెకిలి చేష్టలకు ఒడి గట్టారని ఒక మాయని మచ్చను వేసుకున్న నితీష్ కుమార్ విషయంలో ఇప్పటిదాకా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏమి మాట్లాడకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది.

**నవీన్ పట్నాయక్‌పై ప్రచారం :**

గత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఏకకాలంలో ఒడిస్సా ఎన్నికల అప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అక్కడి ముఖ్యమంత్రి బిజుజనతాదళ్ నేత నవీన్ పట్నాయక్ ఆరోగ్యం స్థిమితంగా లేదని పలుమార్లు పేర్కొనడం జరిగింది. ఆయన ఆరోగ్యంపై ప్రజలకు అనుమానాలు కలిగే విధంగా బిజెపి ఒక పథకం ప్రకారం ప్రచారం చేయడం కూడా అక్కడ నవీన్ బాబు పార్టీ ఓటమికి కారణంగా ఇప్పటికీ పేర్కొంటూ ఉంటారు. ఎందుకంటే ముఖ్యమంత్రిగా ఆయన ఎక్కువ నిలబడలేకపోతున్నారని, మాట్లాడలేకపో తున్నారని, మరో మనిషి సపోర్ట్ లేకుండా నడవలేక,అలసిపోతున్నారని ప్రచారం చేశారు. ఈ విషయాన్ని కనుగొన్న ఆయన తనకు ఏమీ కాలేదని తాను ఆరోగ్యంగానే ఉన్నానని చెప్పుకోవాల్సిన పరిస్థితి నవీన్ పట్నాయక్కు అప్పుడు ఏర్పడిందంటే అతిశయోక్తి కాదు. ఇదే విధంగా ఇప్పుడు బీహార్లో ఎన్నికలు జరగనున్న తరుణంలో అందులో ఎన్‌డిఏ భాగస్వామిగా నితీష్ కుమార్ పార్టీ ఉండడమే కాదు! ఆయన ఫేస్ మీదనే ఎన్నికలను గెలవాలని బిజెపి భావిస్తున్నది.ఎందుకంటే నితీష్ కుమార్ కు బీహార్లో మంచి పేరు ఉన్నది. అక్కడి వరకు ఆయనను వినియోగించుకొని ఎన్నికలు గెలిచిన తర్వాత అక్కడ నితీష్ కుమార్ బదులు బిజెపి నాయకుడిని ఎవరినైనా ఒకవేళ ఎన్డీఏ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రిని చేసే అవకాశాలు లేకపోలేదు.

**మహారాష్ట్రలో అదే జరిగింది :**

ఈ విషయం ఒక్కసారి మనం మహారాష్ట్రను అక్కడి అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే స్పష్టంగా తెలిపోతుంది ఎందుకంటే మహారాష్ట్ర ఎన్నికల అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న ఏకనాథ్ షిండేను ముందు పెట్టే ఎన్‌డిఏ అధికారం లోకి వచ్చింది. వచ్చిన తర్వాత బిజెపి నుంచి పడనవీస్ను ముఖ్యమంత్రిని చేయడం జరిగింది. బిజెపి పాలసీలే ఈ విధంగా ఉంటాయి.తన మిత్రులను పక్కన పెట్టడం బిజెపికి కొత్త విషయం ఏమీ కాదు! ఎందుకంటే దేశమంతా డబుల్ ట్రైర్ సర్కార్ లాగా తమ ప్రభుత్వమే అధికారంలో ఉండాలని తామే దేశమంతా ఉండాలని బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత పెట్టుకున్న కొత్త పాలసీ ఇదే. ఇంతే కాదు విపక్షాలు అధికారంలో ఉన్న ఐదు నుంచి ఆరు సర్కారులను డబ్బు కుమ్మరించి, ఈడి, సీబీఐ కేసుల బూచి, చూపి ఎమ్మెల్యే లను కొనుగోలు చేసి, అదిరించి బెదిరించి, కూల్చిన ఘనత కూడా బీజేపీ ది అంటే అతిశయోక్తి కాదు.

**నితీష్ ఏమి చేస్తారో?**

చూడాలి బీహార్లో జాతీయ గీతం ను అవమానించే విధంగా వ్యవహ రించిన ముఖ్యమంత్రి నితీష్ కుమార్ విపక్ష పార్టీలన్నీ కోరుతున్న విధంగా క్షమాపణ చెబుతారా. లేక మాజీ సీఎం రాబ్రీ దేవి కోరిన విధంగా రాజీనామా చేస్తారా చూడాలి మాజీ ఉపముఖ్యమంత్రి ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ అయితే ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటున్నారు నిజానికి విషయం చాలా సీరియస్గా తీసుకోవాల్సిందే. మతిస్థిమితం లేదా లేక కావాలని అలా వ్యవహరించారా? తెలియదు ఏది ఏమైనా బీహార్ ముఖ్యమంత్రి అంత సీనియర్ నేత అయిన నితీష్ కుమార్ జాతీయ గీతం ఆలపిస్తున్న సందర్భం లో వివరించిన తీరు ఒక పిచ్చివాడిని తలపిస్తుంది అంటే అతిశయోక్తి కాదు.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

# మోదీజీ.. విగ్రహారాధన?



నరేంద్ర మోదీ 2014 నుంచి భారత ప్రధానమంత్రిగా ఉన్న కాలం స్వీయ-ప్రచార రంగస్థలంగా మారింది, ఇది నాయకత్వం మరియు దైవత్వం మధ్య గీతను అస్పష్టం చేస్తోంది. అభివృద్ధి, "అచ్ఛే దిన్" అనే వాగ్దానంతో మొదలైన ఈ ప్రయాణం క్రమంగా వ్యక్తిత్వ పూజగా రూపాంతరం చెందింది. ఆయన రూపం భారత జీవనంలో ప్రతి మూలనూ ఆక్రమించిందిహోర్డింగ్‌లు, రైల్వే స్టేషన్లు, వ్యాక్సిన్ సర్టిఫికెట్లు, సంక్షేమ పథకాల పత్రాలు, సోషల్ మీడియా వేదికలుఎక్కడ చూసినా మోదీ ముఖం. ఈ సర్వవ్యాప్తి సహజంగా ఏర్పడినది కాదుబీ ఇది అదానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలు, బీజేపీ ఐటీ సెల్‌లు, విధేయ మీడియా వ్యవస్థల ద్వారా రూపొందిన ఒక ఉద్దేశపూర్వక వ్యూహం. ఈ వ్యాసం భారతదేశంలోనూ, విదేశాల్లోనూ వచ్చిన విమర్శలను పరిశీలిస్తుంది, ఇది మోదీ ఫోటో-ప్రదర్శన సంస్కృతి, దైవిక వ్యక్తిగా అతిశయోక్తి చిత్రణ, మరియు అతని మానసిక స్థితిని భారత ప్రజాస్వామ్యానికి ముప్పుగా చూపిస్తుంది.మోదీ అధికారంలోకి ఆర్థిక సంస్కరణలు, గుజరాత్ మోడల్, బలమైన జాతీయవాద హామీతో వచ్చారు. కానీ, కాలక్రమంలో ఇది స్వీయ-మహిమ వైపు మళ్లింది. విమర్శకులు ఆయన నాయకత్వ శైలిని నార్సిసిజంతో నిండినదిగా భావిస్తారు. 2015లో ఆయన పేరుతో బంగారు అక్షరాలతో కూడిన సూట్ ధరించడం, లేదా యోగా దినోత్సవం, గంగా ఆరతి వంటి కార్యక్రమాల్లో మెస్సయ్యలా కనిపించే ఫోటో సెషన్లు దీనికి ఉదాహరణలు. విదేశీ పత్రికలు, ఉదాహరణకు ది గార్డియన్, 2023లో బీబీసీ కార్యాలయాలపై దాడులు, యామ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి ఎన్జీఓలను దేశం నుంచి తొలగించడం వంటి సంఘటనలను అసహనం మరియు అధికారవాద ధోరణికి రుజువుగా చూపాయి. భారత్‌లో, అరుణ్ షోరీ వంటి అనుభవజ్ఞులైన జర్నలిస్టులు ఆయన్ని "నటుడు" అని వ్యంగ్యంగా పిలిచారు, ఆయన పాలనలో ఇమేజ్‌ను సారానికి మించి పెంచారని విమర్శించారు. అయినప్పటికీ, సమర్థకులు దీన్ని జనసామాన్యంతో నేరుగా సంబంధం ఏర్పరచుకునే కరిష్మాగా చూస్తారు. కానీ ప్రశ్న ఉత్పన్నమవుతుంది: ఈ వ్యక్తిగత ప్రదర్శన ఏ ధరకు వస్తోంది?మోదీ దైవత్వం 2024 ఎన్నికల్లో గరిష్ఠ స్థాయికి చేరుకుంది. ఒక ఇంటర్వ్యూలో ఆయన జీవశాస్త్రీయంగా జన్మించలేదని, దేవుడు తనను పంపినట్లు చెప్పారుఇది హిందూ ఓటర్లను ఆకర్షించే ఒక రాజకీయ ఉపాయంగా విమర్శకులు భావించారు. ఇటీవల ఒక హిందీ పుస్తకం ఆయన్ని చత్రపతి శివాజీ మహారాజ్‌తో సమానం చేసింది, ఇది మహారాష్ట్రలో తీవ్ర వివాదానికి దారితీసింది. శివాజీ, ఒక స్వాతంత్ర్య సమర యోధుడు, అతని వారసత్వాన్ని రాజకీయ లాభం కోసం వాడుకోవడం ప్రజల ఆగ్రహాన్ని రేకెత్తించింది. బీజేపీ దీన్ని రచయిత వ్యక్తిగత అభిప్రాయమని చెప్పి విమర్శల నుంచి తప్పించుకుంది, కానీ చరిత్రను వక్రీకరించే ఈ ప్రయత్నం స్పష్టంగా కనిపించింది. ఇదే సమయంలో, ప్రతి కేంద్ర పథకంపై ఆయన ఫోటో2021లో కోవిడ్-19 వ్యాక్సిన్ సర్టిఫికెట్లపై కూడాప్రజల ఆగ్రహాన్ని రేకెత్తించింది. భారత చరిత్రలో ఏ ప్రధానమంత్రినెహ్రూ, ఇందిరా గాంధీలు కూడాఇంతగా తమ చిత్రాలను ప్రదర్శించలేదు. ది వైర్ వంటి భారతీయ మీడియా సంస్థలు దీన్ని అసురక్షత సంకేతంగా చూస్తున్నాయి, విధాన వైఫల్యాలను దాచడానికి ఈ ఫోటో సంస్కృతిని ఉపయోగిస్తున్నారని ఆరోపిస్తున్నాయి. ది న్యూయార్క్ టైమ్స్ దీన్ని అధికార కేంద్రీకరణ వ్యూహంగా చిత్రీకరించింది, న్యాయవ్యవస్థ, పత్రికా స్వేచ్ఛను అణచివేస్తూ ఒక అపరాజిత వ్యక్తిత్వాన్ని ప్రొజెక్ట్ చేయడం దీని లక్ష్యమని పేర్కొంది.ఈ పరిణామాలు మోదీ మానసిక స్థాయి గురించి ఏమి చెబుతాయి? మనస్తత్వవేత్తలు దూరం నుంచి నిర్ధారణ చేయడానికి విముఖత చూపవచ్చు, కానీ ఆయన చర్యలు ఒక విషయాన్ని సూచిస్తాయిఅతను తన వారసత్వంపై మోహంతో, సర్వవ్యాప్తి ద్వారా అమరత్వం సాధించాలనే తపనతో ఉన్నాడు. ఆయన ప్రసంగాలు అర్ధసత్యాలు, గొప్ప వాగ్దానాలతో నిండి ఉంటాయిపేదరికం తొలగిందని చెప్పడం, కానీ లక్షలాది మంది ఇంకా దారిద్ర్యంలో ఉన్నారుబీ భారత్ గ్లోబల్ శక్తిగా ఎదిగిందని చెప్పడం, కానీ మైనారిటీలపై హింస పెరుగుతోంది. హ్యూమన్ రైట్స్ వాచ్ 2024 ఎన్నికల ప్రచారంలో ఆయన 110 ఇస్లామోఫోబిక్ వ్యాఖ్యలను గుర్తించింది, ఇది భయాన్ని రేకెత్తించి అధికారాన్ని స్థిరపరచే వ్యూహంగా విమర్శకులు భావిస్తున్నారు. ఇది ఒక రాజనీతిజ్ఞుడి ప్రవర్తన కాదు, ఒక ప్రదర్శకుడిది జవాబుదారీతనం కంటే ఆరాధనపై ఆధారపడేవాడు. అదానీ మీడియా సామ్రాజ్యం, ఎన్డీటీవీని 2022లో స్వాధీనం చేసుకున్న తర్వాత, ఈ ప్రచారాన్ని మరింత తీవ్రతరం చేసింది, విమర్శలను అణచివేస్తూ గొప్పగా చిత్రీకరించే కథనాలను వెల్లువిరిపించింది.మోదీపై భారత ప్రజల అంధ విశ్వాసం, ఈ విమర్శలు ఉన్నప్పటికీ, ఆయన ప్రచార యంత్రాంగం యొక్క సమర్థతను చూపిస్తుంది. సంక్షేమ పథకాలు, లోపాలతో కూడినవైనా, రాష్ట్రం నుంచి కాక, ఆయన వ్యక్తిగత బహుమతులుగా మార్కెట్ చేయబడతాయి. కానీ, ఈ ఆరాధన సంస్కృతి భారత భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోంది. ప్రజాస్వామ్యం పరిశీలనపై వృద్ధి చెందుతుంది, ఆరాధనపై కాదుబీ సమిష్టి పురోగతిపై, వ్యక్తిగత మహిమపై కాదు. మోదీ మానసిక సామర్థ్యం తెలివైనది, కానీ మాయాజనకమైనదిఎన్నికలను గెలిచి ఉండవచ్చు, కానీ ఇది ఒక వక్రీకృత గుర్తింపుతో దేశాన్ని వదిలివేస్తోంది. ది హిందూ సూచించినట్లు, ఈ మాయ తొలగినప్పుడు ఆయన కుర్చీ కదలవచ్చు, కానీ అప్పటి వరకు, ఈ ఫోటో ప్రదర్శన కొనసాగుతుందిసారం కంటే తమాషాను కోరుకునే దేశంలో ఇది ఒక 'దైవిక మాయ.'



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

# హార్వర్డ్ గార్డ్నర్: బహుముఖ ప్రతిభకు మార్గదర్శి



హార్వర్డ్ గార్డ్నర్, ప్రముఖ మానసిక శాస్త్రవేత్త, విద్యావేత్త, మానవ మేధస్సు గురించి ప్రస్తుతించబడే సంప్రదాయ దృక్పథాలను మార్చిన గొప్ప ఆలోచనాశీలి. ఆయన ప్రతిపాదించిన "మల్టిపుల్ ఇంటెలిజెన్సె స్" సిద్ధాంతం, మనిషి తెలివితేటలు ఒక్కటే కాదు, అనేక రూపాలలో ఉంటాయని చాటిచెప్పింది. ఇది విద్య, మానసిక శాస్త్రం, ఉద్యోగ శిక్షణ వంటి అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చింది.

1943 జూలై 11న అమెరికాలోని స్క్రాంటన్‌లో జన్మించిన గార్డ్నర్, చిన్నప్పటి నుంచే సంగీతం, సాహిత్యం పట్ల ఆసక్తి చూపాడు. హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుకున్న ఆయన, ప్రముఖ మానసిక శాస్త్రవేత్త జెరోమ్ బ్రూనర్, తాత్వికుడు నెల్సన్ గుడ్‌మాన్‌ల ప్రభావాన్ని గాఢంగా అనుభవించాడు. 1971లో పీహెచ్.డి పూర్తి చేసిన ఆయన, జ్ఞాన శాస్త్రంలో అగ్రగామిగా నిలిచాడు.

1983లో విడుదలైన Frames of Mind గ్రంథంలో గార్డ్నర్ తన అత్యంత ప్రభావశీలమైన సిద్ధాంతాన్ని వివరించాడు. బహుళ మేధస్సుల సిద్ధాంతంలో, భాషాత్మక (భాషాపరమైన) లాజికల్-మాథమెటికల్ (తార్కిక-గణిత), సంగీత (సంగీతపరమైన), శారీరక-కినెస్తటిక్ (శరీర-కైనస్తెటిక్), స్థలాత్మక, అంతరవ్యక్తిత్వ (వ్యక్తిగత), అంతరంగిక, సహజ మేధస్సులను పేర్కొన్నాడు. ఈ సిద్ధాంతం విద్యా విధానాన్ని పూర్తిగా మార్చివేసింది. అనేక పాఠశాలలు విద్యార్థుల ప్రత్యేక సామర్థ్యాలను గుర్తించి వారి బలాలను పెంచే విధంగా బోధన విధానాలను మార్చుకున్నాయి.

విద్యా రంగం మాత్రమే కాకుండా, ఆయన పరిశోధనలు మానసిక శాస్త్రం, నాయకత్వం, సృజనాత్మకత, నైతిక విలువలు వంటి అనేక విభాగాల్లో విస్తరించాయి. మనస్సులను సృష్టించడం (1993) లో, ఐన్‌స్టీన్, ఫ్రాయిడ్, పికాసో వంటి ప్రముఖుల సృజనాత్మకతను విశ్లేషించాడు. లీడింగ్ మైండ్స్ (1995) లో ప్రభావశీల నాయకత్వ లక్షణాలను పరిశీలించగా, క్రమశిక్షణ కలిగిన మనస్సు (1999) లో లోతైన అభ్యాసం ప్రాముఖ్యతను వివరించాడు. భవిష్యత్తు కోసం ఐదు మనసులు (2007) లో భవిష్యత్తులో విజయానికి అవసరమైన మానసిక నైపుణ్యాలను వివరించాడు.

అకడమిక్ ప్రపంచానికి మాత్రమే కాకుండా, కార్పొరేట్ శిక్షణ, నాయకత్వ అభివృద్ధి, సామాజిక విధానాలకు కూడా ఆయన సిద్ధాంతాలు ప్రభావం చూపాయి. సంస్థల్లో ఉద్యోగుల మేధస్సు విభిన్నంగా ఉంటుందని గుర్తించి, వ్యక్తిగత ప్రతిభను ప్రోత్సహించే విధానాలను అవలంబిస్తున్నారు. నైతిక నైపుణ్యం, బాధ్యతాయుతమైన నాయకత్వం అంశాల్లో ఆయన విశ్లేషణలు ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి.


దశాబ్దాలుగా హార్వర్డ్ యూనివర్సిటీలో బోధన కొనసాగిస్తున్న గార్డ్నర్, అనేక పురస్కారాలు, గౌరవాలను అందుకున్నాడు. మాకార్తర్ ఫెలోషిప్ వంటి ప్రతిష్టాత్మక బహుమతులను పొందాడు.

హార్వర్డ్ గార్డ్నర్ విద్య, మానసిక శాస్త్రాన్ని కొత్త దారుల్లోకి తీసుకెళ్లిన ఆలోచనాపరుడు. మేధస్సు గురించి సంప్రదాయ పరిమితులను ఛేదించి, వ్యక్తుల ప్రత్యేక నైపుణ్యాలను గుర్తించేందుకు మార్గాన్ని సూచించాడు. విద్యా విధానాలు, ఉద్యోగ కల్పన, నాయకత్వ శైలులపై ఆయన ప్రభావం అంతర్జాతీయ స్థాయిలో గమనించదగినది.

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.
9849328496

# ఓరుగల్లు పోరాట వారసత్వాన్ని నిలబెట్టాలి

ఎక్కడ పిడికెడు మట్టి తీసుకున్న అది వీరుల త్యాగాల్ని చెప్పే నేల వరంగల్. ఆ నేల మీద ప్రజా ఉద్యమాల చరిత్రకు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. కాకతీయుల కాలం నుండి నేటి కాంగ్రెస్ పాలన దాకా వరంగల్ది పోరాట చరిత్రే. తమకు న్యాయంగా దక్కాల్సిన హక్కు కోసం ఓరుగల్లు ప్రజలు నిత్యం పోరాటాలనే నమ్ముకున్నారు. అలాంటి పోరాటవనంలో ఇప్పుడు ఒక పండుగ జరుగుతోంది. అదే పూర్వ విద్యార్థుల సమ్మేళనం. నిజానికి ఇది పూర్వ నాయకుల సమ్మేళనం. 1970ల నుండి 2025 వరకు ఐదున్నర దశాబ్దాల పాటు పని చేసిన ఈ జిల్లా నాయకులందరు కలుసుకునే అరుదైన కలయిక ఇది. ఈ సందర్భంగా నాయకత్వం అంతా ఇప్పటి దాకా వరంగల్కు ఉన్న చరిత్రను ఒకసారి పరిశీలన చేసుకోవాలి. మనం ఎక్కడి నుండి బయల్దేరామో తెలియక పోతే, మనం ఎక్కడికి వెళ్లాలో తెలియదు. వరంగల్ అనగానే కాకతీయులు గుర్తుకు వస్తారు. ఇక్కడి ప్రజలు కూడా వారిని ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. అదే సమయంలో కాకతీయుల మీద తిరగబడి పోరాటం చేసిన ఆదివాసీ యోధులు సమ్మక్క, సారక్కలను కూడా గుండెల నిండా భక్తితో తలుచుకుంటారు. ఇదీ కేవలం వరంగల్కు మాత్రమే ఉన్న ఒక ప్రత్యేక వైవిధ్యం. లక్ష గొలుసుకట్టు చెరువులు తవ్వించిన పాలకులనే కాదు, సరిగా పాలించకుండా పీడిస్తే వారి మీదే తిరుగబడిన వీరులను సైతం మరువదీ నేల ఇది. ఇదంతా ఎనిమిది వందల యేండ్ల కిందటి చరిత్ర. రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. ప్రజలు మాత్రం అదే ఎరుకతో, అదే పోరాట సోయితో ఉన్నారు. ఇక బహుజన సామ్రాజ్యాన్ని నిర్మించిన సర్దార్ సర్వాయి పాపన్న పుట్టిన గడ్డ కూడా ఇదే. ప్రజలను పీడిస్తున్న పాలకులపైకి తిరగబడడమే కాకుండా సొంత సైన్యాన్ని నిర్మించుకున్న సర్వాయి పాపన్న జనగామ సమీపంలోని ఖిలాషాపురంలో వెనుకబడిన సామాజిక వర్గంలో జన్మించాడు. ప్రజల కష్టాలు చూసి చలించి, సొంత సైన్యాన్ని తయారు చేసుకొని తిరుగుబాటును ప్రదర్శించాడు. ఇక ఆ తరువాత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఆయువుపట్టుగా నిలిచింది కూడా వరంగలే. దొరల మీద తిరగబడ్డ చరిత్ర కూడా ఈ గడ్డదే. విస్నూరు దేశ్ముఖ్ ఆగడాలను తిప్పి కొడుతూ ఆనాడు పెద్దెత్తున ఉద్యమం నడిచింది. అట్లా షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, నల్లా నరసింహులు, చాకలి ఐలమ్మ మొదలగు నాయకులను అందించిన గడ్డ వరంగల్. ఇటు జనగామ




నుండి అటు మహబూబాబాద్ దాకా ప్రతీ ఊరికి సాయుధ రైతాంగ పోరాట చరిత్ర ఉంది. ఆ తరువాత కాలంలో విస్నూర్ గడీ కేంద్రంగా ప్రజలను పీడిస్తున్న బాబురావు దొరను నరికి చంపిన చరిత్ర కూడా ఓరుగల్లు ప్రజలదే. తమను పీడించే ఏ పాలకున్ని కూడా ఇక్కడి ప్రజలు సహించలేదు. తిరుగుబాటు బావుటా ఎగరవేసి మట్టికరిపించారు.

ఇక 1970ల తరువాత వామపక్ష ఉద్యమం కూడా ఇక్కడ తనదైన ప్రభావాన్ని వేసింది. ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టింది. ముఖ్యంగా ఒకవైపు విప్లవోద్యమం ఇక్కడ విజృంభిస్తున్న రోజుల్లోనే కామ్రేడ్ జి.రాములు వంటి వారు మార్క్సిస్టు ఉద్యమాన్ని నిర్మించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా తొలి అధ్యక్షుడిగా తొలి అడుగు వేశారు. ఆ తరువాత కమ్యూనిస్ట్ ఉద్యమం ఇక్కడి పేద ప్రజలకు పెద్ద దిక్కుగా మారింది. ముఖ్యంగా ఇల్లు లేని నిరుపేదలకు గుడిసెలు వేసి ఆశ్రయం కల్పించారు. మరోవైపు విద్యార్థి, యువజన ఉద్యమాలను సైతం బలంగా నిర్మించారు. ఈ పరంపరలోనే అనేకమంది నాయకులు ప్రజల నుండి వచ్చారు. లెఫ్ట్ ఉద్యమమే వీరందరిని అందించింది. వీరంతా ఇప్పుడు వివిధ రంగాల్లో రాణిస్తు స్థిరపడ్డారు.

ముఖ్యంగా ఈ జిల్లా విద్యార్థి ఉద్యమం చాలా కీలకమైంది. ఒక విద్యార్థి శాస్త్రీయంగా ఆలోచించగలిగినప్పుడే ఈ సమాజం సరైన మార్గంలో నడువగలుగుతుంది. సమాజ పరిణామక్రమం తెలిసినప్పుడు తన వంతు బాధ్యత తెలిసి వస్తుంది. ఆ రకమైన ట్రెయినింగ్ను అందించిన ఘనత భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎస్ఐ)కి దక్కుతుంది. వరంగల్ విద్యార్థి ఉద్యమంలో ఎస్ఎఫ్ఐది కాదనలేని చరిత్ర. అటు కాకతీయ యూనివర్సిటీ నుండి ఇటు ఆర్ఈసీ దాకా హన్మకొండ ఆర్ట్స్ కాలేజీ నుండి ఎల్బీ, సీకేఎం కాలేజ్ల దాకా ఎస్ఎఫ్ఐ ఉద్యమం విస్తరించింది. నిరుపేద విద్యార్థులు చదువుకునే సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్లో తిష్టవేసిన సమస్యల మీద రాజీలేని పోరాటం చేసింది. నాణ్యమైన ఆహారంకై మెస్చార్జీలు, స్కాలర్షిప్పులు పెంచేలా ప్రభుత్వాలపై ఒత్తిడి చేసింది. ఈవ్టీజింగ్, ర్యాగింగ్ వంటి వాటిపై పోరాడి ఆడపిల్లలకు అండగా నిలిచింది. ఈ క్రమంలోనే కామ్రేడ్ లక్ష్మీనారాయణ, బండి బిక్షపతి వంటి వారు అమరులయ్యారు. చదువుతూ పోరాడు, చదువుకై పోరాడమంది. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం నినాదాలతో ముందుకు సాగింది. అధ్యయనం, పోరాటమే మార్గమని నినదించింది. ఫలితంగా ఉమ్మడి రాష్ట్రంలోనే వరంగల్కు "పోరాటాల ఖిల్లా వరంగల్ జిల్లా" అనే పేరు వచ్చింది. ఇప్పుడు ఆ పేరును నిలబెడుతూ మరో తరాన్ని అందించాల్సిన అవసరం ఉంది. ఈ దేశ విముక్తి కోసం తమ విలువైన ప్రాణాలను ధారపోసిన భగత్ సింగ్, రాజ్గురు, సుఖ్దేవ్లతో పాటు సామాజిక విముక్తి మార్గంలో చెరగని ముద్రను వేసిన పూలే, అంబేద్కర్ల ఆశయాలకు పునరంకితం కావాలి. లాల్నీల్ ఐక్యతను చాటాలి. ముంచుకొస్తున్న కాషాయ ముప్పును పసిగట్టాలి. భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతీ కార్యకర్త సంసిద్ధం కావాలి. అలాగే ఆనాటి పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి. వరంగల్ పేరును చరిత్రలో చెరగిపోకుండా నిలబెట్టాలి. ఇదే ఇప్పుడు ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఎజెండా కావాలి.

**(నేడు భగత్ సింగ్ 93వ వర్ధంతి. వరంగల్లో ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్న సందర్భంగా)**



డా.పసునూరి రవీందర్
తెలంగాణ రాష్ట్ర తొలి కేంద్ర సాహిత్య అకాడమి యువ పురస్కార గ్రహీత

# నేర - ధన రాజకీయాలను నిలువరించాలి

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు ప్రజాస్వామ్యం నేర చరితుల మరియు ధన రాజకీయుల చేతుల్లో బంధీగా కునారిల్లుతూ 'ప్రమాద ప్రజాస్వామ్య సంకేతాల'తో కొట్టుమిట్టాడుతుంది. నేడు దేశంలో భూతద్దం పెట్టి వెతికినా స్వచ్ఛమైన రాజకీయాలు మచ్చుకైనా కనుచూపుమేరలో కూడా కనిపించని పరిస్థితులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ రకంగా నేడు దేశంలో నీతివంతమైన రాజకీయాలకు ఏమాత్రం చోటు లేకుండా పోవడం నిజంగా విచారకరం. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారు అని అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ చాలా స్పష్టంగా నిర్వచించారు. కానీ నేటి ప్రజాస్వామ్య భారతం అంతా మాపియా మరియు మనీ విషపు కోరల్లో బందీగా మారి అప్రజాస్వామికంగా రూపుదాల్చుకోవడం విచారకరం. నేడు దేశంలో ప్రజాస్వామిక రాజకీయాలు కనుమరుగుతూ క్రమంగా నేర రాజకీయాలు మరియు ధన రాజకీయాలుగా చలామణి కావడం తద్వారా ప్రజాస్వామ్య మనుగడకు అంతులేని నష్టాన్ని కలిగిస్తూనే ఉన్నాయి.

ఎన్నికలు - ప్రజాస్వామిక సంస్కరణలలో భాగంగా కృషిచేస్తున్న అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) అనే సంస్థ ఇటీవల జరిపిన అధ్యయనం ప్రకారం 28 రాష్ట్రాలు మరియు మూడు కేంద్ర పాలిత అసెంబ్లీలలోని 4,123 మంది శాసన సభ్యులలో 4,092 మంది శాసన సభ్యుల అఫిడవిట్లను పరిశీలించి అనేక విషయాలను వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ రిపోర్ట్ ప్రకారం మొత్తం శాసన సభ్యులలో 45 శాతం అంటే 1,861 మంది శాసన సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు అయినట్లుగా వెల్లడి కావడం నేర రాజకీయాల పరాకాష్టను చాలా స్పష్టంగా ఎత్తి చూపుతుంది. ఏకంగా 45 శాతం మంది నేర చరిత్రని కలిగి ఉండడం విస్మయానికి గురిచేయడమే కాకుండా అంతిమంగా 'ప్రజాస్వామ్య పరాభావాన్ని చాలా స్పష్టంగా ఎత్తి చూపింది' అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. ఈ ఈ విధంగా 45 శాతం మంది సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు అయిననూ వారు నిస్సిగ్గుగా ప్రజాప్రతినిధులుగా కొనసాగడం 'ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ'గా మిగిలిపోతుంది. అని ఖచ్చితంగా చెప్పవచ్చు.

అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) తన నివేదికని రాష్ట్రాల పరిశీలిస్తే సాధారణ కేసుల్లోనూ ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు 70 శాతం నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 174 మంది శాసన సభ్యులలో మొత్తం 138 మంది క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు అని చాలా స్పష్టంగా అవగతమవుతుంది. కేరళలో 69 శాతం, తెలంగాణలో 69 శాతం, బీహార్ లో 66 శాతం, మహారాష్ట్రలో 65 శాతం, తమిళనాడులో 59 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉండడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. తీవ్రమైన క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న శాసన సభ్యుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ (56 శాతం) అగ్రస్థానంలో ఉండగా ఆ తర్వాతి స్థానాల్లో తెలంగాణ (50 శాతం), బీహార్ (49 శాతం), ఒడిషా (45 శాతం), జారండ్ (45 శాతం) మరియు మహారాష్ట్ర (41 శాతం) తదితర రాష్ట్రాలు ఉండడాన్ని గమనించవచ్చు.

ఆయా రాజకీయ పార్టీల వారిగా పరిశీలిస్తే క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న శాసన సభ్యులు తెలుగుదేశం పార్టీలో అత్యధికంగా ఉండడాన్ని గమనించవచ్చు. ఆ పార్టీకి చెందిన 134 మంది శాసన సభ్యులలో 115 మంది శాసన సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు కావడం తద్వారా క్రిమినల్ కేసులలో దేశంలోనే తెలుగుదేశం పార్టీ 86 శాతంతో టాప్ ఉండడమే కాకుండా 61 శాతం (82 మంది) శాసన సభ్యులు తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటుండడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. ఇక మిగతా ఆయా రాజకీయ పార్టీల వారీగా పరిశీలిస్తే ద్రవిడ మున్నేట్ర కజగం శాసన సభ్యులలో 74 శాతం మంది శాసన సభ్యులు, సమాజ్ వాదీ పార్టీ శాసన సభ్యులలో 62 శాతం మంది శాసన సభ్యులు, ఆప్ శాసన సభ్యులలో 56 శాతం మంది శాసన సభ్యులు, కాంగ్రెస్ శాసన సభ్యులలో 52 శాతం మంది శాసన సభ్యులు, తృణమూల్ కాంగ్రెస్ శాసన సభ్యులలో 41 శాతం మంది శాసన సభ్యులు మరియు బిజెపికి చెందిన శాసన సభ్యులలో 39 శాతం మంది శాసన సభ్యులు ఆయా క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు.

ఈరోజుల్లో కనీసం గ్రామ పంచాయితీ సర్పంచ్ గాను గెలవడానికి కూడా కోటి రూపాయల దాకా కూడా ఖర్చు చేస్తున్న హెచ్చు ఘటనలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. తీరా ఎన్నికల్లో గెలి 'గెలిదాకా 'దోచుకోవడం మరియు దాచుకోవడం తప్పితే వారు ప్రజలకు ఒరగబెట్టిది ఏమి ఉండదు. డబ్బులు ఉన్నవారి నేడు రాజకీయాలలో రాణిస్తున్నారు తప్ప సామాన్యులకు రాజకీయాలలో రాణించే అవకాశాలు కనుచూపుమేరలో కూడా కనబడడం లేదు. ఎన్నికలను సజావుగా అవినీతి మరియు అన్యాయాలకు తావు ఎన్నికలను నిర్వహించడంలో ఎన్నికల కమీషన్లు సైతం విఫలం కావడం కూడా నేర మరియు ధన రాజకీయాలు మరింతగా పెట్రిగిపోవడానికి దోహదం చేస్తుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అందువల్ల ఎన్నికల కమీషన్ నిద్రావస్థ నుండి మేల్కొని నేర మరియు ధన రాజకీయాలను పూర్తిగా నిలువరించే దిశగా ప్రక్షాళన గావించే విధంగా తగిన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

- జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్, : 94933 19690.

# ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఫ్లైఓవర్ పనుల ఆలస్యం

- త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- జిల్లా కమిటీ ఆద్వర్యంలో చెంగిచెర్ల నుండి ఉప్పల్ వరకు పాదయాత్ర




**బోడుప్పల్, మార్చి 22 (జనంసాక్షి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాల వలన ఉప్పల్ ఎలివేటర్ కారిడార్ పనులు నత్తనడకన సాగుతున్నాయని సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఉప్పల్ - నారపల్లి కారిడార్ పనులు వెంటనే పూర్తిచేయాలని చెంగిచర్ల చౌరస్తా నుండి ఉప్పల్ రింగ్ రోడ్ వరకు సీపీఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కమిటీ ఆద్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరై పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ వరంగల్ హైవే పై ప్రయాణించే వాహనాలను రద్దీ దృష్టిలో ఉంచుకొని చేపట్టిన ఉప్పల్ - నారాపల్లి ఎలివేటర్ కారిడార్ చేపట్టడం మంచి నిర్ణయం కానీ 2017 సంవత్సరంలో పనులు చేపట్టి నేటికి పూర్తి చేయక పోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. నారాపల్లి నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు 6.2 కిలోమీటర్లు ఆరు లైన్ల ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.670 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణానికి డిజైన్ చేసి పనులను ప్రారంభించారు. మూడు సంవత్సరాల కాలంలో పూర్తి చేయాల్సిన నిర్మాణాన్ని నేటికి నలబై శాతమే చేయడం ఈ ఏడు సంవత్సరాలు పనులు ఎంత నత్తనడకన సాగుతున్నాయో ఇట్టే అర్థమైతుందని తెలిపారు. కాంట్రాక్టర్ మరో వంద కోట్లు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం ఏంటని మొదట ఒప్పందం ప్రకారం పూర్తి చేయాలి కానీ మధ్యలో ఇలా కొర్రీలు పెట్టడం పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నాయకులు డిజి నరసింహారావు, మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రశేఖర్,కోమటి రవి,వినోద, అశోక్, జి.శ్రీనివాసులు, రాజశేఖర్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకన్న, రాథోడ్ సంతోష్, లింగస్వామి,నరేష్,సబితా,లక్ష్మణ్, నాయకులు చింతల యాదయ్య, శ్రీమన్నారాయణ, మేడిపల్లి మండల కార్యదర్శి సృజన,శారద తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీకి పెద్ద ఎత్తున నిధులు మంజూరు

- రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు
- స్టాండింగ్ కమిటీకి నూతనంగా ఎన్నికైన సభ్యులను సన్మానించిన మేయర్, కమిషనర్
- స్టాండింగ్ కమిటీలో 8 అంశాలకు కమిటీ ఆమోదం




**హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) :** ప్రజోపయోగ మైన నిర్ణయాలు తీసుకుని నగర అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేద్దామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి స్టాండింగ్ కమిటీ సభ్యులను కోరారు. శనివారం సాయంత్రం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన స్టాండింగ్ కమిటి సభ్యులకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఇలంబర్తి అభినందనలు తెలుపుతూ సభ్యులందరిని శాలువలతో సన్మానించారు. అనంతరం అధికారులు, స్టాండింగ్ కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... స్టాండింగ్ కమిటికి అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు. స్టాండింగ్ కమిటీ పాలసీ నిర్ణయాల కమిటీ అని, నిర్మాణాత్మక, ప్రజోపయోగ మైన నిర్ణయాలు తీసుకుని నగర అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో కమిటీ సమావేశాలను నిర్వహించుకుని అన్ని అంశాలను సమగ్రంగా చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని అన్నారు. స్టాండింగ్ కమిటీ నిబంధనల గురించి సభ్యులకు వివరించారు. గతంలో ఎప్పుడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసికి పెద్దయెత్తున నిధులను మంజూరు చేస్తున్నది. హైదరాబాద్ ను గ్లోబల్ సిటీ గా అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి జిహెచ్ఎంసి తరుపున మేయర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహాలక్ష్మి రమన్ గౌడ్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, సి.ఎన్.రెడ్డి, వి.జగదీశ్వర్ గౌడ్, బురుగడ్డ పుష్ప నగేష్ పాల్గొన్నారు. అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, వేణుగోపాల్, పంకజ, గీతా రాధిక, రఘుప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు, సుభద్ర దేవి, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ్ చౌహాన్, ఉపేందర్ రెడ్డి, వెంకన్న, సిసిపి శ్రీనివాస్, సి.ఇ రత్నాకర్, చీఫ్ ఇంజనీర్ కోటేశ్వరరావు, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ ఉమా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి పంది దాడిలో ఒకరి మృతి

**మొగుడంపల్లి, మార్చి 22 (జనం సాక్షి) :** మండల పరిధిలోని ధనశ్రీ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. హాలికేడ్ మస్తాన్ బీ (45)హాలికేడ్ బాబు మియా శుక్రవారం సాయంత్రం సమయంలో పొలం పనులు చేస్తుండగా అడవి పంది మస్తాన్ బీ పై దాడి చేసింది. కింద పడిపోయిన తర్వాత పొడుస్తూ కరుస్తూ తీవ్రంగా గాయపరచడం తో ఆపస్మర స్థితికీ చేయరుకుంది. సమాచారం అందుకున్న గ్రామస్థులు అస్పత్రికి తీసుకెళుండగా మార్గ మధ్యలో మృతి చెందింది. అడవి జంతువుల సమస్యలపై అధికారుల తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యా వాతావరణాన్ని పాడు చేయాలని చూస్తే కఠిన చర్యలు




**ఓయూ, మార్చి 22 (జనం సాక్షి) :** ఓయూలో కొన్ని అసాంఘిక శక్తులు చేరి విద్యా వాతావరణాన్ని పాడు చేసే అవకాశం ఉన్నందున విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి తెలిపారు. ఈ మేరకు ఓయూ డివిజన్ ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీపీ బాలస్వామి మాట్లాడారు. ఓయూలో విద్యా వాతావరణాన్ని పాడు చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు.

## పది పరీక్ష సెంటర్‌లో మౌలిక వసతులు కల్పించాలి



**శంషాబాద్, మార్చి 22 (జనంసాక్షి) :** శంషాబాద్ పరిధిలోని పదవ తరగతి ప్రభుత్వ బాలురు, బాలికల, పరీక్ష సెంటర్లను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి శనివారం సందర్శించారు. పరీక్షల జరుగుతున్న సరోలిని పరిశీలించారు. విద్యార్థులకు పరీక్ష సెంటర్లో మౌలిక వసతులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి కాలనీపద్యంలో ప్రతి రూములో మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలి. విద్యార్థులు కష్టపడి చదివి పదో తరగతి పరీక్షలో 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు. పరీక్షలు ఫస్ట్ క్లాస్ లో పాస్ కావాలని ఆకాంక్షించారు. పదవ తరగతి పరీక్షలు విజయవంతంగా పూర్తి కావడానికి అధికారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా చైతన్య యూనివర్సిటీలో పదమూడో స్నాతకోత్సవం



**మొయినాబాద్, మార్చి 22 (జనం సాక్షి) :** ప్రపంచ దేశాల్లో విద్య అనేది సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమైనదని డైరెక్టర్ ఆఫ్ ది నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసర్చ్ సూర్యనారాయణమూర్తి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్నగర్ సమీపంలో గల చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో స్నాతకోత్సవ కార్యక్రమాన్ని యూనివర్సిటీ కులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. డిగ్రీ పట్టాలు పొందిన వారందరికి గోల్డ్ మెడల్స్, డిగ్రీ పట్టాల పంపిణి కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యనారాయణమూర్తితో పాటు ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఇనుగుల పెద్దిరెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. అనంతరం సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత వృత్తిపరమైన జీవితాల్లో సమగ్ర ఆరోగ్యాన్ని సంపాదించుకోవాలని సూచించారు. భౌతిక, మానసిక, ఆధ్మాత్మిక భావోద్వేగ ఆర్థిక మేధో పరమైన అభివృద్ధి ప్రాముఖ్యతపై వివరించారు. ప్రపంచ దుకృదంతో నాయకత్వ లక్షణాలతో ముందుకెళ్లాలన్నారు. అనంతరం చైతన్య యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ సి. హెచ్. పురుషోత్తంరెడ్డి, మాజీ మంత్రి ఇనుగల పెద్దిరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానాన్ని, నైతిక విలువలను సంపాదించుకున్నప్పుడే సమాజానికి సేవ చేయాలనే తత్వం అలవర్చుకుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో చైతన్య డీమ్డ్ టూబీ కళాశాల ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విక్రమ్రెడ్డి, డైరెక్టర్ చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, వైస్ ఛాన్సలర్ శంకర్ లింగం, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు, రిజిస్ట్రార్ రవీందర్, వెంకటయ్య, రాజు, కవిత, సుందర్రామ్, పవన్ కుమార్, ప్రత్యూష్ణా, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

# అక్రమ ఎర్రరాయి రవాణాను అడ్డుకున్న పోలీసులు

- వారం రోజుల్లో పలుమార్లు దాడులు



**న్యాల్‌కల్, మార్చి 22 (జనం సాక్షి) :** ఓవైపు ప్రభుత్వం, మరోవైపు ప్రభుత్వ యంత్రాంగం అక్రమ మైనింగ్ దందా, రవాణాపై ఆదేశాల నేపథ్యంలో స్థానిక పోలీసులు అక్రమ మైనింగ్ రవాణాపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ14న హదునూర్ ఎస్ఐ చెల్లా రాజశేఖర్, పోలీసుల బృందంతో కలిసి మండలంలోని గణేష్ పూర్ గ్రామ ప్రధాన కూడలి వద్ద ఎర్రరాయిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాదీనం చేసుకొని స్థానిక తాహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ మేరకు జిల్లా మైనింగ్ అధికారులు ఒక్కో వాహనం పై రూ:10000 మేర జరిమానా విధించారు. తాజాగా ఓ ట్రాక్టర్, లారీలో ఎర్ర రాయిని నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తుండగా జహీరాబాద్ - బీదర్ రోడ్డు, హుసెళ్ళి చెక్‌పోస్ట్ వద్ద ఎస్సై చెల్లా రాజశేఖర్, పోలీసుల బృందం వాహనాలను స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం స్వాధీనం చేసుకున్న అక్రమ రవాణా, వాహనాల వివరాలను తకు చర్యల నిమిత్తం స్థానిక తహసిల్దార్ కు అందజేశారు. ఈ మేరకు స్థానిక తహసిల్దార్ సతీష్ కుమార్ జిల్లా మైనింగ్ అధికారులకు తగు చర్యల నిమిత్తం నివేదికలను అందజేశారు.

# బెట్టింగ్‌పై ఉక్కుపాదం...

- వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి



**వికారాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 22 (జనం సాక్షి) :** బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు, శనివారం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులపై సమీక్ష నిర్వహించి, గతంలో నమోదు అయి పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు. ఇట్టి సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో బెట్టింగ్, జూదం, ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతతో తీసుకుని త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో జిల్లా వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , పరిగి డిఎస్పి శ్రీనివాస్ , తాండూర్ డిఎస్పి బాల కృష్ణ రెడ్డి , డిసిఆర్‌బి డిఎస్పి జానయ్య , జిల్లా ఇన్స్పెక్టర్ లు , సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# కోట్‌పల్లి ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

- టూరిజం ద్వారా బోటింగ్ ఏర్పాటు చేయండి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు, మార్చి 22 (జనంసాక్షి) :** కోట్‌పల్లి ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించారు. శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వారంలో రెండు రోజులు శని, ఆదివారాలు కోట్ పల్లి ప్రాజెక్టును సందర్శించేందుకు హైదరాబాద్ మహానగరాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు వస్తుంటారని తెలిపారు. సుమారు 5వేల నుంచి 10వేల మంది వరకు సందర్శనకు వస్తారని తెలిపారు. గత ప్రభుత్వ హాయాంలో అరకొర వసతులు కల్పించడంతో ఇబ్బందులు పడేవారని తెలిపారు. టూరిజం మంత్రిత్వ శాఖ ద్వారా కోట్ పల్లి ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

## రాపిడో ఆటోను దొంగలించిన ముఠా అరెస్ట్



**శంషాబాద్, మార్చి 22 (జనంసాక్షి) :** రాపిడో ఆటో డ్రైవర్ కొట్టి ఆటోను దొంగలించిన దొంగలను శంషాబాద్ పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బ్రహ్మ యాదవ్ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నెల 12న రాత్రి రాపిడో రైడ్ లో భాగంగా బ్రహ్మ యాదవ్ ఆటో నడుపుతూ ముగ్గురు వ్యక్తులను 1) మహమ్మద్ రషీద్, బండ్లగూడ, 2) షేక్ హసనుద్దీన్,, షాహిన్ నగర్, బాలాపూర్,3) మహమ్మద్ హరిఫ్, షాహీన్ నగర్, బాలాపూర్, ముగ్గురిని ఉప్పల్ నుండి ఎక్కించుకొని శంషాబాద్ మండలం రాయన్నగూడ వైపు రాగానే మూత్రం వస్తుందని చెప్పి ఆటో ఆపి ఆటో డ్రైవర్ బ్రహ్మ యాదవుని కొట్టి టి,జీ11-టి-0320 నెంబర్ గల ఆటోని తీసుకొని పారిపోయారు. ఆటో డ్రైవర్ శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా ముగ్గురు నిదుతులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఆటోని స్వాధీనపరచుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు. గతంలో నిందితులు దొంగతనం, స్నాచింగ్ కేసులో జైలుకు వెళ్లి వచ్చినవారు.

# మత సామరస్యాలకు ప్రతీక ఇఫ్తార్ విందు

- మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి
- మనుషులంతా సోదర భావంతో మెలగాలి
- మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 22 (జనం సాక్షి) :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని ఆర్డిఓ రమాదేవి అన్నారు. శుక్రవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ బాలాజీ గార్డెన్లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులో మెదక్ ఆర్డీవో రమాదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, మైనారిటీ సంక్షేమ అధికారి జాముల నాయక్, ఇతర ప్రజా ప్రతినిధులతో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇంత ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి జమ్మల నాయక్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఇఫ్తార్ విందులో మత పెద్దలు జావిద్ మౌలానా, ఖాబిల్, ఫజల్ అడ్వకేట్, మిల్లీ అసోసియేషన్ అధ్యక్షులు ఒమర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూఫి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మజర్, సయ్యద్ ఒమర్ మోహియుద్దీన్, మునీర్ మొహియుద్దీన్, తాహెర్, హైమద్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 75లో అర్హులైన ఎస్సీలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

- చేవెళ్ల ఆర్డీఓ, ఎమ్మార్వోలకు దరఖాస్తు ఇచ్చిన అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు



**చేవెళ్ల, మార్చి 22 (జనంసాక్షి) :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని షాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ నగర్ కాలనీకి వెళ్లే దారిలో ఉన్న సర్వే నెంబర్75 లో వేసిన గుడిసెలను తొలగించాలి. చేవెళ్ల అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు చేవెళ్ల ఆర్డీఓ, ఎమ్మార్వో లకు దరఖాస్తు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు కొజ్జెంకి యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని షాబాద్ చౌరస్తా నుంచి అంబేద్కర్ నగర్ కాలనీలోకి వెళ్లే దారిలో ఉన్న సర్వే నంబర్ 75 లో వేసిన గుడిసెలను తొలగించాలని కోరారు. ఆ భూమి ఎస్సీ మాదిగలకు బతుకు దెరువు కోసం ప్రభుత్వం ఇచ్చిన భూమి అందుకు సంబంధించి ప్రభుత్వ భూమి పై పట్టా పాస్ పుస్తకాలు కూడా ఉన్నాయి. కొందరు రాజకీయ నాయకులు దురుద్దేశంతోనే వారికి సంబంధించిన వ్యక్తులతో గుడిసెలు వేయించారు. సర్వే నంబర్ 75 లో ఉన్న భూమి సర్వహక్కులు ఎస్సీ మాదిగలకు చెందిన భూమి కాబట్టి గుడిసెలను ఖాళీ చేయించి, ఇళ్ల పట్టాలు నిజమైన పేదలకు చేవెళ్ల ఎస్సీ మాదిగలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రంలో బొప్పే శ్రీనివాస్, కందాడ మాణిక్యం, పొట్ట నర్సింలు, పోతుగంటి వెంకటయ్య , కొజ్జెంకి సత్యనారాయణ, చిన్నె%శీ% కి శ్రీనివాస్, కొజ్జెంకి మహేందర్, జి.నర్సింలు , కొజ్జెంకి సుదర్శన్ , సిద్ది బాలు, అర్రపల్లి అశోక్, మల్లెళ్ల శివ కుమార్, చేకూరి ప్రవీణ్, ఎడ్డిమూతి వెంకటేష్, పొట్ట దయాకర్, హైతాబాద్ వినోద్, జి వెంకటేష్, పొట్ట రాజు, సిద్ది మహేందర్, సిద్ధి సూరి, జి నరేష్, కుమ్మరి మల్లేష్, కే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
23 మార్చి 2025

# భూగర్భ జలాల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది

- నీరు లేనిదే మానవ మనుగడే లేదు
- ప్రపంచ జల దినోత్సవం పై అవగాహన సదస్సు
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 22 (జనం సాక్షి) :** భూగర్భ జలాల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని, నీరు లేనిది మానవ మను కూడా లేదని సమస్త జీవకోటి మనుగడ నీటిపైనే ఆధారపడి ఉందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం జిల్లా భూగర్భ జల వనరుల శాఖ ఆధ్వర్యంలో కొండాపూర్ మండలం తెర్పోల్ ఉన్నత పాఠశాలలో " సహాయ ఎన్జీవోస్ " స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన ప్రపంచ జల దినోత్సవంపై అవగాహన సదస్సు నిర్వహించారు సదస్సుకు కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచభూతాలలో నీరు ఒకటని నీరు లేనిది సమస్త జీవకోటికి మనుగడ లేదని కలెక్టర్ అన్నారు. ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అవసరానికి మించి మనం నీటిని వృధా చేయడం వల్ల భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటిపోతున్నాయన్నారు. భూగర్భ జలాల పెంపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీటిని ఎక్కడికక్కడ నిల్వచేసి భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతలు, చెక్ డాంలు ఏర్పాటు చేయడం వల్ల భూగర్భ జలాలను పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు నీటి వృధాను అరికట్టవలసిన అవసరం ఉందన్నారు. అవసరమైన మేరకే నీటిని వినియోగించుకోవాలని నీరు వృధా పోకుండా చూడాలన్నారు. గ్రామాలలో సింగిల్ ఫేస్ మోటర్ల కుళాయిల వద్ద నీటి వృద్దాపోకుండా, ఆన్ ఆఫ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు ఇంకుడు గుంతలు ప్రతి ఇంటికి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇలానే నీటి వృధా చేస్తే భవిష్యత్తులో తాగునీటి కోసం యుద్ధాలు జరిగే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మన అవసరం మేరకు భూగర్భ జలాలు వృద్ధి చెందడం లేదని దీంతో భూగర్భ జలాలు తగ్గి బోరుబావులలో నీరు రాక పంటలు ఎండిపోతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉపాధి హామీ పథకం ద్వారా భూగర్భ జలాల పెంపు కోసం చేపడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు భూగర్భ జలాల ఆవశ్యకతను తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించి నీటి వృధాను అరికట్టేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జిల్లా భూగర్భజలశాఖ అధికారి గంగ నర్సిములు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని, రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు, విద్యార్థులచే జిల్లా కలెక్టర్ జల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను, జిల్లా కలెక్టర్ ద్వారా అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోజిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్, బాలరాజ్, మండల రెవెన్యూ అధికారి ఎస్తేర్, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ రవి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ దశరథ్, సహాయ భూగర్భజల శాస్త్రవేత్తలు డా"సంతోష్ కుమార్, వజీయుద్దిన్, రవి, బాలకృష్ణ, ఎల్లన్న, వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలింతలకు పోషకాహారం అందించాలి

- అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 22 (జనం సాక్షి) :** అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలకు , గర్భిణులకు పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరి సూచించారు. జిల్లాలోని కొండాపూర్ మండలం, మల్కాపూర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని , ప్రతిభ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం కోసం అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన గర్భిణీ స్త్రీలు, బాలింతలతో మాట్లాడి అంగన్వాడీ కేంద్రం ద్వారా వారికి అందుతున్న సేవలను గురించి వివరాలను వారితో మాట్లాడి తెలుసుకున్నారు. సరైన పౌష్టికాహారం తీసుకోవాలని, సమయానికి టీకాలు తీసుకోవాలని, ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలను వైద్యుల సూచన మేరకు వాడాలని సందర్భంగా మహిళలకు సూచించారు. అంగన్వాడి ద్వారా అందించిన సేవలను ప్రతిది వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, తహసిల్దార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఐటీ టవర్ నిర్మాణ సర్వే నివేదిక సమర్పించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, మార్చి 22 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లాలో ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలానికి సంబంధించి సర్వే చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శనివారం జిల్లా కేంద్రంలోని నాగవరం శివారులో ఐటీ టవర్ నిర్మాణం కోసం ఇదువరకు ప్రతిపాదించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్‌తో కలిసి సందర్శించారు. సంబంధిత స్థలం ఐటీ టవర్ నిర్మాణానికి అన్ని విధాలుగా అనువైనదేనా కాదా అనే విషయంపై పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలానికి సంబంధించి మరోసారి సర్వే చేసి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.తహసిల్దార్ రమేష్ రెడ్డి, సర్వే అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## కోటకొండను మండలం చేసి సీఎం మాట నిలుపుకోవాలి

- బీజేపీ డిమాండ్
- కలెక్టర్‌కు బిజెపి వినతి



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 22 (జనం సాక్షి) :** నారాయణపేట మండలం కోటకొండ గ్రామాన్ని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కోట కొండను మండ లంగా ప్రకటించి ఎమ్మెల్యే, సిఎం రేవంత్ రెడ్డి హామీని నిలబెట్టుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు కేంచే శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని బీజేపీ నాయకులు శనివారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కేంచే శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తర్వాత పరిపాలన సౌలభ్యం చిన్న జిల్లాలు,కొత్త మండలాలు చేశారు. కానీ కోటకొండ గ్రామాన్ని మండలంగా చేయడంలో అధికారులు, ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అది సాధించాలని కోటకొండ పరిసర గ్రామంలో రాజకీయ పార్టీల ను పక్కనపెట్టి 154 రోజులు నిరసన దీక్షలు చేప ట్టిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం ముఖ్య మంత్రి ఎన్నికలలో ఈ ప్రాంతంలో పర్యటిస్తూ మేము అధికారంలోకి నెల రోజులలోపు గార్లపాడు, కోటకొండ, కాన్‌కుర్తి గ్రామాలను మండ లాలుగా ప్రకటిస్తామని హామీ ఇచ్చి మా ప్రాంత ప్రజలకు ఆశచూపి గద్దెనెక్కి హామీ మరిచిపోయారని విమ ర్శించారన్నారు.ప్రాంత ప్రజలకు నిరాశ మిగిల్చిందనీ అన్నారు.ఇప్పటికైనా పరిపాలనను దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన మాట నిలుపుకొని అన్ని అర్హతలున్న కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి మెడిక ల్ కళాశాల ప్రారంభో త్సవ కార్యక్రమంలో ఎంపీ డికె అరు ణమ్మ మండల ఆవశ్యక త దానికొరకు పోరాడుతున్న విధానాలను అప్రాంత పరిస్థి తులనుతెలియజేయడం జరిగిందన్నారు.అయిన ప్రభు త్వంలో చలనం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎంఎల్ఏ ,ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని అర్హతలు ఉన్న కోట కొండ ను వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో కొంగారి రాములు, వేపూరు రవి, సాకలి రామకృష్ణ,కావాలి నర్సింలు,బొక్కి బాలరాజు, సాకబాలస్వామి,బాలప్ప,గోవర్ధన్, వేపూర్ నర్సిరెడ్డి, రఘు,సూర్తి సాయి, సాకాలి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటిన ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ మమత

- దొరికిన ఫోన్‌ను బాధితులకు అందజేత
- అదనపు ఎస్పీ ఎ. సంజీవరావు




**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 22 (జనం సాక్షి) :** సంగారెడ్డి ఐటీ సెల్ ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ మమత నిజాయితీ కనబరిచినట్టు అదనపు ఎస్పీ సంజీవరా తెలిపారు. ఈనెల 21 శుక్రవారం మధ్యాహ్నం ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ లంచ్ విరామంలో ఇంటికి వెళ్తుండగా సంగారెడ్డి లోని ఐటిఐ బస్టాప్ వద్ద ఒక ఫోన్ కనిపించగా టెక్నికల్ సపోర్ట్ తో ఫోన్ యజమాని వివరాలు సేకరించి శనివారం ఫోన్‌ను అదనపు ఎస్పీ సంజీవరావు చేతుల మీదుగా యజమానికి అందజేశారు. మర్పల్లి మండలం నర్సాపూర్ తాండాకు చెందిన బాబ్య సొంత పని మీద సంగారెడ్డి పట్టణానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్లేందుకు గాను సంగారెడ్డి ఐ.టి.ఐ బస్ స్టాండ్ వద్ద బస్సు ఎక్కి బయలు దేరానని, అదే సమయంలో తన ఫోన్ పడిపోయిందని తెలియజేశారు. నిజాయితీగా దొరికిన ఫోన్ గురించి వివరాలను సేకరించి తిరిగి బాధితులకు అందించడంలో మమత నిజాయితీని చాటుకుందని అదనపు ఎస్పీ మమత ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్‌ను అభినందించారు.

## మూడోసారి ఉత్తమ ఉద్యోగిగా రాజ్‌కుమార్

**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 22 (జనం సాక్షి) :**



నారాయణపేట మండల కేంద్రంలోని పేరపల్ల గ్రామానికి చెందిన రాజ్ కుమార్ గత పది సంవత్సరాలు నుంచి తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత 108 అంబులెన్స్ సర్వీస్ లో టెక్నీషియన్ విధులు నిర్వహిస్తున్నాడు.తన విధి నిర్వహణలో ఎంతో మంది నవజాత శిశువుల ప్రాణాలు కాపాడినందుకు అవార్డును మూడోసారి అందజేయడం జరిగిందని, సంస్థఅధికారులు తెలిపారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థ ఆడిట్ అధికారి ఫయాజ్ సమక్షంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రోగ్రాం అధికారి రవికుమార్ ,నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్ రాఘవేంద్ర ఘనంగా శాలువతో సన్మానించి, ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట 108 అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 5 లక్షల పరిహారం



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 22 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా కోస్గి మండలం మిర్జాపూర్ కు చెందిన విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో కరెంట్ షాక్ తో మరణించిన సంజీవరెడ్డి కుటుంబానికి విద్యుత్ శాఖ 5 లక్షల పరిహారం అందించింది.ఆయన భార్య సరితకు విద్యుత్ ఎ వో మొగలప్ప కోస్గి విద్యుత్ ఏడి సంధ్యారాణి చేతుల మీదుగా 5 లక్షల రూపాయల చెక్కును ప్రభుత్వ నిబంధనల ప్రకార ము నాలుగున్నర లక్షల రూపాయలు డిపాజిట్ చేసి 50వేల రూపాయల నగదు చెక్కును వారికి అందజేశారు. హైదరాబాద్ లో జరిగిన ఈ ఆర్ సి సమావేశంలో ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసిన సందర్భంగా ఫిర్యాదుల కొరకు విద్యుత్ శాఖ బహిరంగ విచారణ జరిపిన సిఎండి ముసారఫ్ అలీ చెక్కును విడుదల చేశారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజా రెడ్డి, జోనల్ కార్యదర్శి వెంకొబా, నారాయణపేట జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి జిల్లా సహకార దర్శి ప్రభు మీస్కిన్ నగర కార్యదర్శి అంజన్న యాదవ్ కోస్గి మండల అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శరణయ్య స్వామి నగర అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప బికేస్ కార్యదర్శి కోస్గి సంగప్ప సంజీవరెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి విద్యుత్ అధికారి రవీందర్ చారి ఏఈ నారాయణపేట మహేష్ గౌడ్ సంద్రుక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారుల భరతం పట్టాలి

- శాసనసభలో భూ కబ్జాలపై మాట్లాడిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో, మార్చి 22 (జనంసాక్షి) :** పెబ్బేరు సంత, వనపర్తిలో దేవాలయ భూములు, అల్లంపూర్ మానవపాడులో కృష్ణానదిని కబ్జా చేసిన కబ్జాదారుల భరతం పట్టేందుకు హైడ్రాను వనపర్తి వైపు పంపించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, శనివారం శాసనసభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని కోరారు. మార్చి నెల కావడంతో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఉండే ఇన్కమ్‌టాక్స్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎల్ఆర్ఎస్ చెల్లింపులను ఏప్రిల్ నెల వరకు పొడిగించాలని కోరారు. పెబ్బేరు మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా మారుస్తూ మరికొన్ని కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గం లో బైపాస్ రోడ్డుకు, ఖాన్ చెరువు కెనాల్ నిర్మాణాలకు సంబంధించి అటవీశాఖ అనుమతుల సమస్య ఉందని సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.జేఎన్టీయూ యూనివర్సిటీతో పాటు నియోజకవర్గంలోని పలు ఎస్సి, ఎస్టీ, బిసి మైనారిటీ వసతి గృహాలు కళాశాలలు అద్దె భవనాలలో ఉన్నాయని వాటికి సొంత భవనాలను ఏర్పాటు చేయాలన్నారు.

## సంక్షేమ పాఠశాలల్లో మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 22 (జనం సాక్షి) :** జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో పాఠశాలలు పునః ప్రారంభనాటికి అత్యవసర మరమత్తులపై ప్రతిపాదన సిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్‌లో అన్ని ప్రభుత్వ పాఠశాలల సంక్షేమ శాఖల , జిల్లా అధికారులతో పాఠశాలలు పునః ప్రారంభనానికి అత్యవసరం మరమ్మతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖను బలోపేతం చేసే దిశగా నాణ్యమైన గుణాత్మక విద్య అందించే దిశగా కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులు కల్పిస్తుందని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో అవసరమైన అత్యవసర మరమ్మతులు ప్రతిపాదన సిద్ధం చేసి పగడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర మరమత్తులలో మరుగుదొడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీరు సమస్యపై దృష్టి సారించాలని, రూఫ్ లీకేజీ, ప్లంబింగ్, డోర్స్ ,విండోస్ మరమ్మత్తులు చేయించాలన్నారు. అద్దె ప్రాతిపదికన నడుస్తున్న సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల బిల్డింగ్స్ ఓనర్ తో మాట్లాడి మరమ్మతులు, మరుగుదొడ్లు, పూర్తి చేసి. విద్యార్థులకు ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. వసతి గృహాలు, పాఠశాలల్లో సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత సీనియర్ అధికారికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారి చంద్రకళ, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, సంబంధిత గురుకులాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్‌తో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు

- బెంట్టింగ్‌లపై పటిష్టమైన నిఘా
- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు




**గద్వాల నడిగడ్డ, మార్చి 22 (జనం సాక్షి) :** యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్‌కి పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు హెచ్చరించారు.జిల్లా లో యువత ఆన్లైన్ బెట్టింగ్ కు వెళ్లకుండా ఉండాలనీ, అందుకు యువత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగింది, ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారు, ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారని ,బెట్టింగ్ యాప్‌లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుంది, యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయని అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మరి అప్పులపాలై ప్రాణాలకు మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నరని , ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లున్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్‌లలో బెట్టింగ్‌కి పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# రైతులు అధైర్య పడొద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది

### అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ నాయకులు, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి భరోసా



కరీంనగర్ బ్యూరో, మార్చి 22 (జనంసాక్షి) :

రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులు అధైర్య పడోద్దని ప్రభుత్వం ఆదుకుని అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం కొత్తపల్లి మండల కేంద్రంలో అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలంగాణలో అకాల వర్షం ముంచెత్తి మొక్కజొన్న, మామిడి పంటతో పాటు కూరగాయల పంటలకు సైతం తీవ్ర నష్టం వాటిల్లిందని చాలాచోట్ల వ్యవసాయ మార్కెట్లలో ఆరబోసిన ధాన్యము కొట్టుకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని, పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిహారం అందే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు. కొత్తపల్లి మండలంలో 200ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయబడిందని కొన్నిచోట్ల పంటను రైతులు హా ర్వెస్టింగ్ చేశారని నిన్న కురిసిన అకాల వర్షానికి సుమారు 50 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని స్పష్టం చేశారు. మొన్నటి వరకు నీటి ఎద్దడితో వరి పంటకు నష్టం వాటిల్లిందని మరో 10 రోజుల్లో చేతికి వచ్చే మొక్కజొన్న పంట ప్రకృతి కన్నెర్ర చేయడంతో గాలివాన బీభత్సానికి మొక్కజొన్న సైతం నేలవాలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో నష్టపోయిన పంటలకు అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారం ఇప్పించేందుకు కలెక్టర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. గత ప్రభుత్వాలు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను పట్టించుకోలేదని కేవలం పర్యటనలకే పరిమితమై హామీలు ఇచ్చి ముఖం చాటేసారని ఎద్దేవ చేశారు. రాబోయే రోజుల్లో రైతులు పండించిన పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అకాల వర్షాలతో కౌలు రైతు విలవిలలాడుతున్నాడని ఎకరాకు రూ. 25000 కౌలు చెల్లించడంతోపాటు రూ. 40,000

వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి , కొత్తపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాసి కుమార్, మాజీ ఉప సర్పంచ్ ఎర్రం కనక రెడ్డి, కొత్తపల్లి పట్టణ యూత్

కాంగ్రెస్ అధ్యక్షులు జేరిపోతుల వాసు, చిట్కూరి బీరయ్య, బేతిసుధాకర్ రెడ్డి, వెన్నం రజిత రెడ్డి, సంధి తిరుపతిరెడ్డి, కాశెట్టి శ్రీనివాస్, జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వెన్నం రజిత రెడ్డి, మాడుగుల మమత, శ్రీమతి రెడ్డి, చెప్యాల రాజిరెడ్డి, సిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమం కొరకు పార్టీలకు అతీతంగా ఏకతాటి పైకి రావాలి.

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 22 (జనంసాక్షి)

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు నరేందర్.**



బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా, విద్య,ఉపాధి తదితర అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు గాను, బీసీల ఐక్యత, ఆవశ్యకత ఎంతైన ఉన్నదనీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారత సంఘం అధ్యక్షులు పోలస నరేందర్ అన్నారు. బీసీల సాధికారిత కోసం బీసీ మేధావులు మరియు అనుభవజ్ఞులైన వివిధ కుల సంఘాల నేతలతో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. త్వరలో రాజకీయాలకు అతీతంగా రాజకీయ నాయకులతో అనుభవజ్ఞులైన బీసీ నేతలతో సమావేశాన్ని నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం వేములవాడలో బీసీ ప్రతినిధుల సభను ఏర్పాటు చేస్తమన్నారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటి కులగణన సర్వే పారదర్శకంగా,సంపూర్ణంగా, శాస్త్రీయంగా జరుగక పోవడం వలన గతంలో 51 శాతం ఉన్న బీసీ జనాబాను 5 శాతం తగ్గించి 46 శాతం చూపడం వలన రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు ఆందోళన చేపట్టారన్నారు.ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థలలో,విద్య,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్థామని,ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీలో రెండు బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినారు. అసెంబ్లీలో ఆమోదం తెలిపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు లేకుండ చట్ట బద్ధమైన రిజర్వేషన్లు సాదించుకోవాల్సిన అవసరం మన బీసీ సంఘాలకు ఉన్నదన్నారు.

ఈ నెల 19 న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో రూ 3,04,965 కోట్లు బీసీ సంక్షేమము కొరకు బీసీలకు జనాభ ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించక పోవడం, 56 శాతం ఉన్న బీసీలకు కేవలం 3.7 శాతంతో రూ 11,405 కోట్లు కేటాయించడం వలన బీసీ వర్గాలు త్రీవ నిరాశ,నిస్పృహకు లోన అవుతున్నారన్నారు. బీసీ సంఘాలు ఐక్యమై,మన హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉన్నదనీ,ఆ సమయం ఆసన్నమైం దని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

# వరుస చోరీలకు పాల్పడిన దొంగ అరెస్ట్

### బంగారు ఆభరణాలు, నగదు స్వాధీనం సీఐ పి.రాజేంద్రప్రసాద్



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో మార్చి 22 (జనం సాక్షి)

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో వరుస దొంగతనాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన దొంగను ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. శనివారం కాగజ్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ పోలీస్ ఎస్. హెచ్. ఓ పి. రాజేంద్రప్రసాద్ దొంగతనాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కాగజ్ నగర్ పట్టణంలోని బాలాజీ నగర్ కు చెందిన జంజరాల ప్రదీప్ అనే వ్యక్తి అదును చూసి, సమయం కోసం వేచి ఉండి తెలివిగా దొంగతనాలకు పాల్పడేవాడని ఎస్ .హెచ్ .ఓ వివరించారు. నిందితుడు ప్రదీప్ నుండి 86.6 గ్రాముల బంగారం ( 8.6 తులాలు) విలువ సుమారు రు.1 లక్ష ఉంటుందని తెలిపారు. అలాగే దొంగ ప్రదీప్ నుంచి రు.12 వేల నగదు సొత్తును సైతం స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. పట్టణంలోని బాలాజీ నగర్ లో ఎవరికి చిక్కకుండా దొంగతనాలకు పాల్పడుతున్న జంజీరాల ప్రవీణ్ ను పట్టుకునేందుకు నిఘా బృందాలు, సీసీటీవీ ఫుటేజ్లు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినట్లు పేర్కొన్నారు. దొంగతనాల కేసును చేదించడంలో చాకచక్యంగా విధులు నిర్వహించిన సబ్ ఇన్స్పెక్టర్లు, నిఘా టీం సభ్యులను ఎస్ హెచ్ ఓ రాజేంద్ర ప్రసాద్ అభినందించారు. ఈ మీడియా సమావేశంలో పట్టణ సబ్ ఇన్స్పెక్టర్లు జి.సుధాకర్, సురేష్, యాదగిరి నిఘా టీం పోలీసులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటి ప్రాజెక్టులో ఐసీసీసీ గో లైవ్

కరీంనగర్ బ్యూరో, మార్చి 22 (జనంసాక్షి) :



స్మార్ట్ సిటి ప్రాజెక్టులలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాల పనితీరును పూర్తి స్థాయిలో పరిశీలించామని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ లో శనివారం రోజ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ గో లైవ్ ను ప్రారంభం చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో విధులు నిర్వర్తించే ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కమాండ్ కంట్రోల్ నగర ప్రజలకు పూర్తి స్థాయిలో ఉపయోగ పడుతుందా లేదా.. అన్న కోనంలో ఏజెన్సీ వారిని వివరాలు అడిగితెలుసుకున్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సిస్టమ్ లో అన్ని ప్రాజెక్టుల ఇన్ స్టాలేషన్ పూర్తి చేసినందుకు టీంను అభినందించి, కమాండ్ కంట్రోల్ సెంటర్ పని తీరును పరిశీలించారు. ఏజెన్సీ అధికార సిబ్బంది కి పలు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్య అతిథిగా సెంటర్ ను విజిట్ చేసిన కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ కి సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... నగర ప్రజల కోసం స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. అందులో అన్ని ప్రాజెక్టులను ఇన్ స్టాలేషన్ చేసి వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సిస్టమ్ లో నగర వ్యాప్తంగా 24 జంక్షన్ లలో ట్రాఫిక్ క్రమబద్దీకరణ సిగ్నల్ ఏర్పాటు చేయడంతో పాటు నగరంలో వివిధ చోట్ల 335 సర్వలెన్స్ కెమెరాలు, 350 ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్ కెమెరాలు, 10 ఎన్విరాన్మెంటల్ సెన్సార్స్, 10 వీఎండీలు, 24 జంక్షన్ లలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, 24 లోకేషన్స్ లో ఫ్రీ వైఫై, సాలిడ్ వేస్టు మేనేజ్మెంట్ సిస్టమ్ ను కమాండ్ కంట్రోల్ అనుసందానం ద్వారా సేవలు ఇస్తున్నట్లు తెలిపారు. వాటి పని తీరు వివరాలను స్వయంగా పరిశీలించి ఏజెన్సీ అధికారులకు ఆదేశాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాండ్ కంట్రోల్ ప్రతినిధులు నాగేశ్వర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# టూరిస్టు ప్రాంతంగా అభివృద్ధి చేయాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 22 (జనంసాక్షి)



వేములవాడ నియోజకవర్గ కేంద్రాన్ని టూరిస్ట్ హబ్ గా అభివృద్ధి చేయాలని శనివారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని (శ్రీ రాజరాజేశ్వర జలాశయం) మిడ్ మానేర్ లో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయలనీ,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన నాంపల్లి లక్ష్మీనరసింహస్వామి గుట్టపై రోప్ వే ఎర్పాటు చేయాలనీ,రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు ఒక టూరిస్ట్ స్పాట్ గా మా ప్రాంతం ఉంటుందన్నారు.

టూరిజం శాఖ ద్వారా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని గుట్టలపై వెలసిన మామిడిపల్లి సీతారామచంద్ర స్వామి, రుద్రంగి లక్ష్మీనరసింహస్వామి, సనుగుల గోవిందరాజుల స్వామి,పోతారం లోంక రామన్న, మన్నెగూడెం, భీమారం,నాగారం గ్రామాల్లోని దేవాలయాలను అభివృద్ధి చేయాలన్నారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులు ఇతర దేవాలయాలను దర్శించుకునే అవకాశం ఉంటుందన్నారు.జిల్లా కేంద్రంలో హరిత హెూటల్ పనులు పూర్తి చేయాలన్నారు.

# మహనీయుల జయంతి వేడుకలకు అన్నిరకాల ఏర్పాటు



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 22 (జనంసాక్షి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారత రత్న అవార్డు గ్రహీతలు జగ్జీవన్ రామ్ జయంతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల జయంతి వేడుకలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మహనీయుల జయంతి వేడుకలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో ఏప్రిల్ 5 న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు.జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.జయంతి వేడుకలకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నుంచి వేడుకలకు సంపూర్ణ ఏర్పాట్లు చేస్తామన్నారు. గ్రామ పంచాయతీ నిధుల నుంచి గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద అలంకరణ,

పూల మాల వేయడం వంటి పనులు చేయాలని కలెక్టర్ సూచించారు.వేములవాడలో అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటు కోసం రూ 16 లక్షల నిధులు మంజూరు చేసి టెండర్లు పిలిచామని కలెక్టర్ తెలిపారు. అంబేద్కర్ జయంతి,జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల కార్యక్రమాల వివరాలతో కూడిన పోస్టర్లు తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి, ఇన్చార్జి ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజా మనోహర్, ఈడిఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఏ ఎస్. డబ్ల్యూఓ విజయలక్ష్మీ , వివిధ ఎస్సీ ఎస్టీ కుల సంఘాల నాయకులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సాగునీరు అందించేందుకు కాలువల్లో పూడిక తీయించాలి

పాలకుర్తి, మార్చి 22 (జనంసాక్షి)




### ఓఎన్ఎమ్ ద్వారా అభివృద్ధి చేయాలి
### పాలకుర్తిలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి
### అసెంబ్లీలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి నియోజకవర్గం లోని రైతుల పంట పొలాలకు సాగునీరు అందించేందుకు కాలువల్లో పూడిక తీత పనులను చేపట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచించారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శనివారం జీరో ఆవరణలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ దేవాదుల కాలువలను తవ్వి ఏళ్లు గడుస్తున్నప్పటికీ కాలువల్లో ఉన్న పూడికతీతను తొలగించడంలో 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. కాలువల ద్వారా రైతులకు సక్రమంగా సాగునీరు అందించాలని సంకల్పంతో సొంత ఖర్చులతో కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టామని అసెంబ్లీలో వివరించారు. నియోజకవర్గంలోని మరికొన్ని కాలువల్లో పూడికతీత పనులు అలానే ఉన్నాయని ఓఎన్ఎమ్ ద్వారా అభివృద్ధి చేయాలని సూచించారు. పూడికతీత పనులు చేపట్టకుంటే రైతులకు సకాలంలో సాగునీరు అందదని అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. 10 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని 15 నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసి చూపిందని వివరించారు. పదేళ్లుగా కాలువల మరమ్మతు పనులు చేసి ఉంటే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను చూసి జీర్ణించుకోలేకనే ప్రతిపక్షాలు అసూయ పడుతున్నాయని అన్నారు. ప్రజా సంక్షేమ అమలును ఓర్చుకోవడం లేదని విమర్శించారు.గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కోసం 40% మెస్ చార్జీలు, 200 కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. పదేళ్ల మంచిని మేము ఎత్తుకెళ్లలేదని, పదేళ్లుగా ప్రజలను విస్మరిస్తేనే ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అధికారంలోకి రావడానికి అవకాశం కల్పించారని తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందించడంతో ఒక్కో మహిళ వ్యాపారవేత్తలుగా వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. చిరు వ్యాపారులను ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రజా ప్రభుత్వం పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో ఏదైనా ఒక మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి ప్రయత్నాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోవడంలేదని, విమర్శలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విమర్శలు మాని అభివృద్ధి సంక్షేమ పథకాలకు బాసటగా నిలవాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గం లో ఇళ్లపై నుండి 11 కెవి విద్యుత్ తీగలు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు.

# డంపింగ్ యార్డ్ తొలగింపు కోసం మచ్చబొల్లారం ప్రజల నిరసన

అల్వాల్, మార్చి 22(జనంసాక్షి) :




### హిందూ స్మశాన వాటిక రక్షణకు కాలనీవాసుల పోరాటం
### ఆక్రమణలు తొలగింపుపై చర్యలకు ఎంపీ ఈటల రాజేందర్ హామీ

మచ్చ బొల్లారం ప్రాంతంలో హిందూ స్మశాన వాటికపై అక్రమ నిర్మాణాలు చేపట్టడం, అలాగే అక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ స్థానికులు చేపట్టిన నిరాహార దీక్ష ఏడో రోజుకు చేరుకుంది. 30 కాలనీల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నిరసన కొనసాగుతుండగా, మల్కాజ్గిరి ఎంపీ గౌరవ శ్రీ ఈటల రాజేందర్ దీక్షా శిబిరాన్ని సందర్శించి కాలనీవాసులకు సంఘీభావం తెలిపారు. ప్రజలు తమ సమస్యలను వివరించగా, తక్షణమే అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్వర్గీయ సామల వెంకట్ రెడ్డి గారు హిందూ స్మశాన వాటిక కోసం 15 ఎకరాలు, ముస్లింల కోసం 5 ఎకరాలు విరాళంగా ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం హిందూ స్మశాన వాటిక ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతుండటం, అలాగే అక్కడ చెత్తను వేయడం కాలనీవాసుల ఆందోళనకు కారణమైంది. పూర్వీకుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, హిందూ స్మశాన వాటికలో ఎటువంటి ఇతర కార్యక్రమాలు చేపట్టకూడదని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు, కాలనీవాసులు జేఏసీ నేతృత్వంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై ఎమ్మార్వో కేసు పూర్వపురాలు పరిశీలించి, డంపింగ్ యార్డును, అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ అల్వాల్ గారికి అధికారిక నివేదిక సమర్పించారు. ప్రతి రోజు బోయిన్‌పల్లి, కొంపల్లి, అల్వాల్, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాల నుంచి 350-400 వాహనాలు చెత్తను డంప్ చేస్తున్నాయి. దీంతో పాటు హెూటళ్ల నుంచి వచ్చే చెత్త, మెడికల్ వేస్ట్ కూడా వేయడం వల్ల ప్రజలు తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. కలనీ వాసుల సమస్యను ఎంపీ ఈటల రాజేందర్ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని డిప్యూటీ కమిషనర్ అల్వాల్‌ను ఆదేశించారు. త్వరలోనే అధికారులతో విస్తృతంగా చర్చించి, శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ ఆక్షన్ కమిటీ అధ్యక్షులు ఉదయ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి పడాల సుధాకర్, రాజశేఖర రెడ్డి, కవిత పుష్ప, వీరేందర్, దయాసాగర్ రావు, శ్రీనివాసరావు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కాలనీవాసులు కూడా ఈ నిరసనకు మద్దతుగా హాజరయ్యారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
23 మార్చి 2025

## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్




**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 22 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల కాకతీయ హైస్కూల్ లో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆ పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షను, నిర్వహించిన తీరును పరిశీలించారు.విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు.ప్రశ్న పత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో వచ్చారా వంటి తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.పరీక్ష కేంద్రంలో తాగునీటి వసతి, విద్యుత్, పాఠశాల పరిసరాలను పరిశీలించారు.ఏలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. జిల్లాలో 11901 విద్యార్థులకు గాను 11876 మంది విద్యార్థులు హాజరుకాగా 25 మంది గరిహాజరయ్యారని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట సూర్యాపేట తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, పరీక్షా కేంద్రం సీఎస్ శ్రీహరి ఉన్నారు

# ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం వెంటనే చేపట్టాలి

- రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి
- సీపీఎం ఆధ్వర్యంలో పాదయాత్ర

**మిర్యాలగూడ, మార్చి 22 (జనం సాక్షి) :** నార్కట్పల్లి అద్దంకి రహదారిపై మిర్యాలగూడ బైపాస్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణం వెంటనే చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. బైపాస్ లోని వై జంక్షన్ వద్ద నుంచి నందిపాడు చౌరస్తా మీదుగా టాకా రోడ్డు పొట్టి శ్రీరాములు చౌరస్తా, రాజీవ్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర జరుగుతున్న సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా పాదయాత్రకు మద్దతు తెలిపారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని నినాదాలు చేస్తుండగా ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. ఈ పాదయాత్రను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రారంభించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయంలోని డిఏఓ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ బైపాస్ రోడ్డులో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నారని దీనివల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఎంతోమంది శాశ్వత అంగవైకల్యం అయ్యారని తెలిపారు. వై జంక్షన్ నందిపాడు చౌరస్తా రవీంద్ర నగర్ క్రాస్ రోడ్ చింతపల్లి బైపాస్ ఈదులు కూడా వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల అతివేగంగా వచ్చే వాహనాల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రమాదాలను అరికట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం నాలుగు ఫ్లైఓవర్లు బ్రిడ్జిల నిర్మిస్తామని గత ఆరు నెలల క్రితం సంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేత శంకుస్థాపన భూమి పూజ చేయించారని తెలిపారు. భూమి పూజ జరిగే ఆరు నెలలు దాటిన ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని, నిత్యం ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ప్రభుత్వం నుండి స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలను వెంటనే నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేశామని ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణ రావు,గాదె పద్మ జిల్లా నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగా రెడ్డి, పాదురీ శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రేమిడల పరుశు రాములు, పి. వరలక్ష్మి, చౌగాని సీతారాములు, ఆయూబ్, ఎండి అంజాద్,అరుణ, దేశిరం నాయక్, రాంచంద్రు, కోటి రెడ్డి, దయానంద, గోవర్ధనా, ఊర్మిల, మున్ని, కౌసల్య, రాంరెడ్డి, కృపాకర్ రెడ్డి, వాడపల్లి రమేష్, మాధవ రెడ్డి,కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, బీబమ్మ, సూర్యం,చౌగాని బిక్షం, లింగయ్య, రామకృష్ణ, క్రాంతి, జగన్ నాయక్,సాంబ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## 121 కిలోల గంజాయి పట్టివేత

- ఇద్దరు అరెస్టు...పరారీలో ఏడుగురు
- కారు స్వాధీనం
- విలేకరుల సమావేశంలో పాల్వంచ డీఎస్పీ వెల్లడి

**బూర్గంపహాడ్, మార్చి 22 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల శివారులోని వేలేరు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద వాహన తనిఖీల్లో 121 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. శనివారం బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ లో డి.ఎస్.పి సతీష్ కుమార్ విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. శనివారం 11.30 గంటల సమయంలో ఎస్ ఐ రాజేష్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా సమ్మక్క సారలమ్మ గద్దెల దగ్గర అనుమానాస్పందంగా కనిపించి తనిఖీ చేయగా గంజాయితో సారపాక కు చెందిన కారుడ్రైవర్ వాంకుడోతు సాయికుమార్, ఏపీలోని ఏఎస్సార్ జిల్లా కూనవరం మండలం పొలిపాక గ్రామానికి చెందిన వంశీలు పట్టుబడ్డారు. వారిని పట్టుకుని విచారించగా పాత గంజాయి కేసులో ఉన్న ఎస్ కె మున్వర్, రమేష్, కత్వాల సురేష్, జగదీష్, స్వరూప్ లో గంజాయి వ్యాపారం చేయాలని భావించి సాయి కుమార్ బాబాయి వాంకుడోతు సురేష్ తో కలిసి భద్రాచలంలో కారును అద్దెకు తీసుకుని



పొలిపాక వెళ్లి అక్కడ గంజాయిని ఇల్లెందు క్రాస్రోడ్ వద్ద ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. మోటుకు వెళ్లి కల్మిలకు వద్ద 55 ప్యాకెట్ల 121.140 కిలోల గంజాయిని కారులో పొలిపాక వచ్చి సాయికుమార్ వాళ్లను అక్కడ దింపి కారులో కుక్కునూరు మండలం వింజరంకు వచ్చి ఉండగా మిగిలిన వాళ్లు పడవ సహాయంతో గోదావరి దాటి వచ్చి ఆ గంజాయిని కారులో పెట్టుకుని సాయికుమార్, వంశీలు వస్తుండగా వాహన తనిఖీల్లో కారుతో సహా పట్టుబడినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఇదిలా ఉండగా మిగిలిన వారు పరారైనట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.60.57లక్షలు ఉంటుందని డీఎస్పీ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై రాజేష్ తో పాటు సీసీఎస్ ఎస్సైలు ప్రవీణ్ కుమార్, రామారావు, ట్రైనీ ఎస్సై దేవసింగ్లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ బరిలో నిలిచేందుకు సిద్ధంకావాలి

**దేవరకొండ, మార్చి 22 (జనం సాక్షి) :** రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బరిలో నిలిచేందుకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామం లో శుక్రవారం రాత్రి శుభమస్తు గార్డెన్ లో జరిగిన సిపిఐ పడమటి పల్లి గ్రామ శాఖ మహాసభ కు ముఖ్య అతిథిగా హాజరై సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో అధిక స్థానలలో పోటీచేసి ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా గ్రామ గ్రామానికి విస్తరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ పార్టీ మాత్రమేనని, ఆ పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తించి కమ్యూనిస్టు పార్టీలో చేరాలని కోరారు. పార్టీ శ్రేణులు అన్ని గ్రామాలు తిరిగి కొత్త శాఖలు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గానికి సాగునీరు అందించే దిండి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరారు. మహాసభ అనంతరం సిపిఐ గ్రామ శాఖ నూతన సమితి ని, మహిళా సమాఖ్య, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ , ఏఐవైఇ ప్రజా సంఘాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు వలమల్ల ఆంజనేయులు,గ్రామ శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు గంగిడి రాంరెడ్డి, గ్రామ శాఖ సహాయ కార్యదర్శులు కాటం గోవర్ధన్, కడారి నర్సింహా, మహిళా సమాఖ్య మండల నాయకురాలు పల్లె లాలమ్మా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కిన్నెర భారీములు, ఉడుత జంగయ్య పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మతసామరస్యానికి ప్రతీక రంజాన్



**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 22 (జనంసాక్షి) :** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 48వ వార్డులో ఆ వార్డ్ మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న సంతోషి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు.రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, ఈ మాసంలో ముస్లింలు కఠినమైన దీక్షలు చేస్తారని అన్నారు.పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.కులమతాలకు అతీతంగా సూర్యాపేట మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఏజిపి షఫీవుల్లా, నాయకులు వెంకన్న నాయక్, నేరెళ్ల మధు, జ్యోతి కరుణాకర్,వల్దాస్ దేవేందర్,తండు శ్రీనివాస్,ఫారూఖ్, దండ అరవింద్ రెడ్డి,సాజిద్ ఖాన్,యాట వెంకన్న,వీర్ల వాసు,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తప్పవు

- జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ విపిన్ కుమార్
- జనంసాక్షి వార్త ఎఫెక్ట్ వైద్యుడికి 'మెమో' జారీ..



**మంగపేట, మార్చి 22 (జనంసాక్షి) :** ఈ నెల 20వ తారీకున ఉదయం 9 గంటలకే తెలుసుకోవాల్సిన బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 10 గంటల సమయం దాటినా కూడా తాళాలు తెరుచుకుపోవడంతో చికిత్స కోసం వచ్చిన రోగులు ఎదురుచూసి వారి వెనుతిరిగి వెళ్లిన సంఘటనను జనంసాక్షి దినపత్రికలో శుక్రవారం నాడు ప్రచురితమైన ' పది ' దాటిన తెరుచుకొని ప్రాథమిక వైద్యశాల' అనే వార్తకు స్పందించిన జిల్లా వైద్యశాఖ ఉన్నతాధికారులు వెంటనే బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కారం నిఖిల్ పై వేటు వేస్తు మెమో జారీ చేసినట్లు ఉదయం 10 గంటల సమయం దాటుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తెరవకపోవడానికి గల కారణాలను రెండు రోజుల్లో పూర్తి వివరాలను అందించాలని ఆదేశించినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ విపిన్ కుమార్ లు తెలిపారు. అలాగే మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని వారు తెలిపారు.

## బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలని ఏసీపీకి వినతి


- ప్రమోట్ చేస్తున్న వారిని అరెస్ట్ చేయాలి...
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి..

**మల్కాజిగిరి, మార్చి 22 (జనంసాక్షి) :** బెట్టింగ్ యాప్ లను దేశవ్యాప్తంగా నిషేధించాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. బెట్టింగ్ యాప్ లను ప్రోత్సహిస్తూ ప్రమోట్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్ లో కుషాయిగూడ ఏసీపీ మహేష్ కు వినతి పత్రాన్ని అందజేసి బెట్టింగ్ యాప్ లతో ప్రజలకు వచ్చే సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆన్ లైన్ గేమ్స్ ఆడి యువత మరియు పిల్లలు డబ్బులు పడగొట్టుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని యాప్ లను నిషేధించే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఏసిపి ని కోరారు, అలాగే డ్రగ్స్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని, ఐపీఎల్ బెట్టింగ్ ఫోన్ యాప్స్ ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని వినతి పత్రములో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ సందీప్ కుమార్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్,బికే శ్రీనివాస్, చంద్రశేఖర్,ఎస్ ఆర్ ప్రసాద్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, వినోద్ యాదవ్, పిట్టల నాగరాజు, ధర్మేష్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, సంపత్ గౌడ్, కపిల్, యాది, సిరిగిరి రాజు, నారాయణరెడ్డి, జాన్, మహేష్, బాలాజీ, యూసీఫ్ ఆశా, బాలరాజు యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్, ఇస్తారి, ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ధరణిలో తప్పుడు రిపోర్టు పంపిస్తే చర్యలు

- మీసేవ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి
- కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి కలెక్టరేట్, మార్చి 22 (జనం సాక్షి) :** ధరణి లో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే ,చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. శనివారం యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయాన్ని, ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బందిని వివరాలను, అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించని సిబ్బంది పై ,చర్యలకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యాలయంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు.మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్ లను ,త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కోర్ట్ రిజిస్టర్ని పరిశీలించారు. కుల ధ్రువీకరణ, ఇతర సేవలను వెంటనే పరిష్కరించాలి అని సూచించారు. కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలి అని తెలిపారు. మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలి కలెక్టర్ అన్నారు.

# నన్ను చంపేందుకు ప్రయత్నిస్తున్నారు..కాపాడండి..

- 11 ఏళ్ల తర్వాత వివాదం సృష్టిస్తున్నారు
- కిరాయి గుండాలతో వెంచర్ హద్దురాళ్లు తొలగించారు
- మాజీ వైస్ ఎంపిపి నరేందర్ రెడ్డి ఆవేదన

**షాద్‌నగర్, మార్చి 22 (జనంసాక్షి) :** గ్రామంలో ఉన్న ప్రశాంత వాతావరణాన్ని చెదరగొట్టేందుకు కొందరు కావాలనే కిరాయి గుండాల సహాయంతో దౌర్జన్యం చేస్తు న్నారని ఫరూఖ్ నగర్ మండల మాజీ వైఎస్ ఎంపిపి నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని కంసాన్ పల్లి గ్రామంలోని లక్ష్మిగార్డెన్ సిటీ వెంచర్ లో తనకు భూములను అమ్మిన రైతులతో కలసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదమూడు ఏళ్ల క్రితం రైతుల నుండి న్యాయబద్ధంగా కొన్న భూమిలో ప్రభుత్వ నింబంధనల ప్రకారం గ్రామ పంచాయితీ లే ఔట్ తో వెంచర్ చేసి 90 శాతం వరకు ప్లాట్లను అమ్మకాలు చేయడం జరిగిందన్నారు. కంసాన్ పల్లి గ్రామంలో రైతుల నుండి సర్వే నెంబరు 62,63,300,81,82,84,85,89,104 సర్వే నెంబర్లలో 2012 లోనే రైతుల నుండి భూమిని కొనుగోలు



చేశానని ఆయన తెలిపారు. ఆ తరువాత సదరు భూమిని నిబంధనల ప్రకారం నాలా కన్వర్షన్ పూర్తి చేసిన తరువాత జీపి లేఔట్ తో వెంచర్ చేసి అన్ను వాలు జరిపినట్టు తెలిపారు. సుమారు 800 ప్లాట్లకు పైగా అమ్మకాలు జరిగిపోయాయన్నారు. అయితే వారం రోజుల క్రితం అయ్యవారి పల్లి గ్రామానికి చెందిన రాచూరి శ్రీనివాస్ రెడ్డి, రాచూతి విజేందర్ రెడ్డి, మాధవ రెడ్డితో పాటుగా హైదరాబాద్కు చెందిన రాజేందర్ లు సుమారు 50 మంది వాహనాలలో వెంచర్ వద్దకు వచ్చే విద్వంసం చేశారన్నారు. మారణాయుదాల సమాయంతో హే జాలను సైతం వెంటబెట్టుకొచ్చి లక్ష్మి గార్డెన్ సిటీ వెంచర్ లోని 9 ఎకరాల్లో ఏర్పాటుచేసిన ప్లాట్లకు సంబందించిన హద్దురాళ్లను తీసి వేసి. రోడ్డను వృంసం చేసినటు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వంశపారపర్యంగా సాగు చేసుకుంటూ పట్టాదారులుగా ఉన్న రైతుల ద్వారా తాను కొనుగోలు చేసిన భూమి వ్యవహారంలో కావాలనే వివాదం లేవనెత్తుతున్నారన్నారు. అనంతరం భూములు అమ్ముకున్న రైతులు రాములు, అక్కయ్య. నర్సింహ్మా, కిష్టయ్య. వీరయ్య, అంజయ్య, మహేందులు నాలుగు నెలల నుండి గ్రామంలోని వ్యవసాయ భూముల వద్దకు కొందరు వచ్చి ఈ భూములు తమవని అంటున్నారన్నారు. వారం రోజులకు ముందు వచ్చిన వ్యక్తులే కొంత కాలం ముందు ఇతర రైతులను ఇదే విదంగా ఇబ్బంది పెడితే వారంతా మూకుమ్మడిగా వ్యతిరేఖించడంతో తోక ముడిచి వెళ్లి పోయినట్లు తెలిపారు. ఈ విషయంలో సదరు వ్యక్తులతో పాలుగా కొందరు సామాజిక మాధ్యమాలలో తనపై అసత్య ప్రచారం కొనసాగించారని వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని నరేందర్ రెడ్డి తెలిపారు.

## రోడ్డుపై పారుతున్న మురికి నీరు.... ప్రయాణించేదెలా..?



- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

**తుంగతుర్తి, మార్చి 22 (జనం సాక్షి) :** నియోజకవర్గ కేంద్రంలోని తుంగతుర్తి వెలుపల్లి రోడ్డు పై ఉన్న ఇండ్ల నుండి మురికి నీరు బయటకు రోడ్డుపై పారుతుంది. దీంతో రోడ్డు వెంట వెళ్లే పాదాచారులకు ద్విచక్ర వాహనదారులకు మురికి నీరు చిమ్మి మీద పడడంతో చాలా ఇబ్బందులు గురవుతున్నారు. నిత్యం బస్సులు ఆటోలు ద్విచక్ర వాహనాలు నడిచే ఈ మార్గంపై ఇళ్లలో నుండి వచ్చే మురికి నీరు. దుర్గంధంతో ప్రవహిస్తుండడంతో ఈ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ మాత్రం విషయం తెలుసుకొని రోడ్డుపై ఉన్న గృహ యజమానులకు మురికినీరు రోడ్డుపై రానివ్వద్దని ఇంటి ముందు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నారు కానీ అవి ఏమి కార్యరూపం దాల్చకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై మురికి నీరు పారకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

# విపణి

## గ్రోక్ వివాదం..
# నవ్వేసిన మస్క్




**జనంసాక్షి:** సోషల్ మీడియాలో ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తున్న పేరు 'గ్రోక్'. యూజర్లను తిడుతూ.. అసభ్య పదజాలాన్ని ఉపయోగిస్తూ ఎంతోమందిని ఆకర్షించిన ఈ ఏఐ చాట్‌బాట్ ఒక వినియోగదారునికి ప్రత్యుత్తరం ఇస్తూ హిందీలో అసభ్య పదాలను ఉపయోగించడం ద్వారా భారతదేశ డిజిటల్ ప్రపంచంలో సంచలనం సృష్టించింది.ప్రశ్న ఏదైనా, హాస్యాస్పదమైన సమా ధానాల కోసం అసభ్య పదాలను వినియోగిస్తున్న గ్రోక్.. రాజకీయాలు, రాజకీయ వ్యక్తులు, క్రికెట్, గాసిప్, బాలీవుడ్‌తో సహా ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వడం ప్రారంభించింది. దీంతో వివాదం ముదిరింది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎలాన్ మస్క్ గ్రోక్ భారతదేశంలో సెన్సేషన్ సృష్టిస్తోంది అని బీబీసీ పేర్కొంది. దీనిపై మస్క్ స్పందిస్తూ.. బిగ్గరగా నవ్వుతున్న ఒక ఎమోజీ యాడ్ చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతోంది. నెటిజన్లు తమదైన రీతిలో కామెంట్స్ చేస్తున్నారు. అసభ్య పదజాలంతో వినియోగదారులకు సమాచారం అందిస్తున్న.. గ్రోక్‌పై కేంద్రం సీరియస్ అయింది. దీంతో రెచ్చగొట్టే తరహా సమాచారాన్ని గ్రోక్ యూజర్లకు ఎందుకు అందిస్తోందంటూ ఎక్స్‌ను తాజాగా కేంద్ర సమాచార, సాంకేతిక మంత్రిత్వశాఖ ఆరా తీసింది. మరీ ముఖ్యంగా హిందీ భాషను అలా దుర్వినియోగపరుస్తోందని అడిగింది. అయితే.. ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని, తమ వివరణకు కొంత సమయం ఇవ్వాలని అవతలి నుంచి సమాధానం వచ్చినట్లు సమాచారం. ఆ వివరణ ఆధారంగా.. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు చేపట్టాలని హెచ్చరించి సరిపెట్టడమా? లేదంటే చర్యలు తీసుకోవడమా? ఉంటుందని మంత్రిత్వ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

# ఇళ్లకు జీఎస్టీపై సందిగ్ధత

- ల్యాండ్ ఓనర్, బిల్డర్ల మధ్య వాగ్వాదం
- కొత్తవైనా, రీ-డెవలప్‌మెంట్
- అయినా 5 శాతం జీఎస్టీ




**హైదరాబాద్:** నగరంలో గృహాలకు డిమాండ్ పెరుగుతోంది. మెరుగైన మౌలిక వసతులు, పారిశ్రామిక ప్రగతి కారణంగా కొత్త ప్రాంతాలలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. మరోవైపు ప్రధాన నగరంలో స్థలం కొరత కారణంగా గృహ నిర్మాణానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాత ఇళ్లను కూల్చివేసి వాటి స్థానంలో కొత్తవి నిర్మించడం మినహా నిర్మాణదారులకు ప్రత్యామ్నాయం లేదు. ఖైరతాబాద్, అబిడ్స్, బేగంపేట, సనత్‌నగర్, ఈఎస్ఐ, బంజారాహిల్స్ వంటి ప్రాంతాల్లో ఇలాంటి రీ-డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇండిపెండెంట్ హౌస్‌లు, నాలుగైదు అంతస్తుల అపార్ట్‌మెంట్లను కూల్చేసి ఆ స్థలంలో హైరైజ్ భవనాలను నిర్మిస్తున్నారు. ఇందుకోసం భూయజమానులు, ఫ్లాట్ ఓనర్లతో బిల్డర్లు డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ చేసుకుంటారు. ఖాళీ స్థలాలను అభివృద్ధికి తీసుకుంటే 50 నుంచి 40 శాతం, ప్రాంతాన్ని బట్టి 60 శాతం ఫ్లాట్లను భూయజమానికి ఇస్తామని ఒప్పందం చేసుకుంటారు. మిగిలిన వాటినే డెవలపర్ అమ్ముకుంటాడు.కూల్చి కట్టినా, ఖాళీ ప్రదేశంలో కొత్త భవనాలు కట్టినా పూర్తయిన ఇళ్లకు వస్తు సేవల పన్ను (జీఎస్టీ) చెల్లించాల్సి ఉంటుంది. భూయజమాని వాటా కింద వచ్చిన జీఎస్టీ ఎవరు చెల్లించాలనే అంశంపై ల్యాండ్ ఓనర్లకు, బిల్డర్ల మధ్య వాగ్వాదం నెలకొంటుంది. డెవలపర్ చెల్లించాలని భూయజమాని, ల్యాండ్ ఓనరే కట్టాలని బిల్డర్ల మధ్య సందిగ్ధం నెలకొంది.భవనం కట్టడంతో స్థలం విలువ పెరిగిందని, దీంతో 5 శాతం జీఎస్టీ చెల్లించాలని ప్రభుత్వం బిల్డర్‌కు నోటీసులు పంపిస్తుంది. వాస్తవానికి కొత్తవైనా, పాతవైనా భవనానికి జీఎస్టీ చెల్లించాల్సిన బాధ్యత బిల్డర్‌దే. కాకపోతే భూయజమాని, కస్టమర్ల నుంచి బిల్డర్ జీఎస్టీ వసూలు చేసి కట్టాల్సింది డెవలపరే.

## గుడ్ల ధరలు

హైదరాబాద్ ₹ 4.20
వరంగల్ ₹ 4.22

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్
₹ 82,300 (22 క్యారెట్లు)
₹ 89,780 (24 క్యారెట్లు)

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్
₹ 1,10,000

## 'కీలక టెక్నాలజీ భాగస్వామిగా భారత్': రాజేశ్ నంబియార్

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయంగా సాంకేతిక రంగంలో గణనీయంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఐటీ సంస్థల సమాఖ్య నాస్కామ్ ప్రెసిడెంట్ రాజేశ్ నంబియార్ తెలిపారు.ఈ నేపథ్యంలో గ్లోబల్ టెక్నాలజీ వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యత గల కీలక భాగస్వామిగా భారత్ ఉంటోందని ఆయన నాస్కామ్ గ్లోబల్ కాన్‌ఫ్లుయెన్స్ 2025లో పాల్గొన్న సందర్భంగా చెప్పారు.అసాధారణ ప్రతిభావంతుల లభ్యత భారత్‌కి సానుకూలాంశంగా ఉంటోందని నంబియార్ వివరించారు. గ్లోబల్ స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ మొదలైన విభాగాలు) మార్కెట్లో భారత్‌కి 28 శాతం, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్‌లో 23 శాతం వాటా ఉందని తెలిపారు.మరోవైపు, అందరికీ ఏఐ ప్రయోజనాలు లభించాలన్న లక్ష్య సాధన దిశగా కేంద్రం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని వాణిజ్య, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద చెప్పారు. పరిశ్రమ దిగ్గజాలు పరిశోధన, అభివృద్ధిపై (ఆర్అండ్‌డీ) మరింతగా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.





## భారీ ధర పలికిన 'ట్విటర్ పిట్ట'



**జనంసాక్షి:** ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విటర్(ప్రస్తుతం 'ఎక్స్').. ఈ పేరు వినగానే మొదటి గుర్తుకొచ్చేంది దాని ఫేమస్ బర్డ్ లోగో. అదేనండి 'ట్విటర్ పిట్ట'. ట్విటర్‌ను ఎలాన్ మస్క్ కొనుగోలు చేసిన తర్వాత దాని పేరును 'ఎక్స్'గా మార్చి శాన్ ఫ్రాన్సిస్కో ప్రధాన కార్యాలయం నుంచి పాత బర్డ్ లోగోను తొలగించారు. ఇప్పుడా బర్డ్ లోగోను వేలానికి ఉంచగా భారీ ధర పలికింది. ట్విటర్ బర్డ్ లోగోను ఆర్ఆర్ ఆక్షన్ అనే సంస్థ ద్వారా వేలంలో అమ్మకానికి పెట్టారు. ఈ వేలంలో 34,375 డాలర్లకు (భారతీయ కరెన్సీలో సుమారు రూ.30 లక్షలు) అజ్ఞాత వ్యక్తి దీన్ని కొనుగోలు చేశారు. 12 అడుగులు 9 అడుగులు (3.7 మీటర్లు 2.7 మీటర్లు) కొలతలు, 560 పౌండ్ల (254 కిలోలు) బరువు ఉన్న ఈ బర్డ్ లోగో 34,375 డాలర్లకు అమ్ముడుపోయిందని ఆర్ఆర్ ఆక్షన్ తెలిపింది. అయితే కొన్నదెవరనేది మాత్రం వెల్లడించలేదు.ట్విటర్‌ను 2022లో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ కొనుగోలు చేశారు. దీని కోసం ఆయన 44 బిలియన్ డాలర్లు చెల్లించారు. అయితే, కొనుగోలు తర్వాత ప్రకటనలను నిలుపుకో వడంలో ట్విటర్ ఇబ్బందులను ఎదుర్కొంది. దీంతో ఇందులో ఫిడిలిటీ ఇన్వెస్ట్‌మెంట్లతో సహా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను గణనీయంగా వెనక్కితీసుకున్నారు. ట్విటర్‌ను 'ఎవ్రీథింగ్ యాప్'గా మార్చాలన్న లక్ష్యంతో దీన్ని ఆయన 'ఎక్స్'గా మార్చేశారు. ట్విటర్‌ను 'ఎక్స్'గా మార్చేసిన తర్వాత పాత లోగోలు, జ్ఞాపికలు, ఆఫీస్ ఫర్నిచర్, కిచెన్వేర్ వంటి పలు వస్తువులను మస్క్ ఇప్పటికే వేలంలో విక్రయించేశారు. ఇలా వేలంలో భారీ ధరలు పలికిన ఇతర టెక్ వస్తువులలో యాపిల్ కంప్యూటర్ సంస్థకు చెందిన పలు వస్తువులు ఉన్నాయి.


# రియల్‌ఎస్టేట్ బుమ్.. బుమ్..

- రిజిస్ట్రేషన్ ప్రాపర్టీల విలువ రూ.3,925 కోట్లు
- నైట్‌ఫ్రాంక్ ఇండియా అధ్యయనం వెల్లడి

**జనంసాక్షి:** కొత్త ప్రభుత్వం, ప్రతికూల ఆర్థిక పరిస్థితులు, వడ్డీ రేట్ల భారం, హైడ్రా దూకుడు కారణాలేవైనా ఏడాదిన్నర కాలంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఒడిదొడుకుల్లో ఉంది. ఈ ఏడాది ఆరంభం నుంచి మార్కెట్ క్రమంగా పుంజుకుంటోంది. ప్రభుత్వ స్థిరమైన విధానాలు, కార్యాచరణ, స్థిరపడిన ధరలు తదితర కారణాలతో జనవరి నుంచి నగర స్థిరాస్తి రంగం కోలుకుంటోంది. గత నెలలో గ్రేటర్‌లో రూ.3,925 కోట్లు విలువ చేసే 5,900 యూనిట్లు రిజిస్ట్రేషన్ కాగా.. జనవరిలో రూ.3,293 కోట్ల విలువైన 5,464 ప్రాపర్టీలు రిజిస్ట్రేషన్ అయ్యాయి. నెల రోజుల్లో విలువల్లో 13 శాతం, యూనిట్ల రిజిస్ట్రేషన్లలో 10 శాతం వృద్ధి నమోదైందని నైట్‌ఫ్రాంక్ ఇండియా అధ్యయనం వెల్లడించింది.నగరవాసులు లగ్జరీ ప్రాపర్టీల కొనుగోళ్లకే మొగ్గు చూపుతున్నారు. విశాలమైన ఇళ్ల కోసం ఎంత ఖర్చు చేసేందుకైనా వెనకాడట్లేదు. గతేడాది ఫిబ్రవరిలో రూ.50 లక్షలలోపు ధర ఉన్న గృహాలు 59 శాతం విక్రయించగా.. గత నెలకొచ్చేసరికి వీటి వాటా 56 శాతానికి తగ్గింది.

# సునీతాకు అధనపు భత్యం అంతంతే..

### దీనిపై ప్రపంచవ్యాప్తంగా మొదలైన విమర్శలు
### అందుకే సొంత డబ్బు ఇస్తానని ప్రకటించిన ట్రంప్




**వాషింగ్టన్:** అంతరిక్షంలో 9 నెలలపాటు చిక్కుకుపోయి.. ఎట్టకేలకు నాసా-స్పేస్‌ఎక్స్ ప్రయోగం ద్వారా తిరిగి భూమ్మీదకు రాగలిగారు బచ్ విల్మోర్, సునీతా విలియమ్స్‌లు.బైడెన్ హయాంలో వాళ్లను వెనక్కి రప్పించడంలో నాసా విఫలం కాగా.. ఆ పనిని తాము చేశామంటూ ట్రంప్ ప్రభుత్వం గర్వంగా ప్రకటించుకుంది. అయితే వాళ్లకు చెల్లించాల్సిన జీతభత్యాలపై విమర్శలు రావడంతో స్వయంగా అమెరికా అధ్యక్షుడే స్పందించాల్సి వచ్చింది.వ్యోమగాములు సునీతా విలియమ్స్ బచ్ విల్మోర్‌లు అంతరిక్షంలో అనుకున్న దానికంటే ఎక్కువ రోజులు గడిపారని.. అందుకుగానూ వాళ్లకు జీతభత్యాలేవీ అందలేదని పాత్రికేయులు తాజాగా ట్రంప్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఆయన.. అవసరమైతే తన సొంత డబ్బును వాళ్లకు చెల్లిస్తానంటూ ప్రకటించారు. ఈ క్రమంలోనే వ్యోమగాములను సురక్షితంగా భూమికి తీసుకురావడానికి సహాయపడిన స్పేస్ ఎక్స్ అధినేత ఇలాన్ మస్క్‌కు కృతజ్ఞతలు తెలిపారు.నాసా ఉద్యోగులు ఫెడరల్ ఉద్యోగుల కిందకు వస్తారు. శాలరీలు, అలవెన్స్‌లు.. ఇలాంటి వాటి విషయంలో వ్యోమగాములు భూమ్మీద విధుల్లో ఉన్నప్పుడు, అలాగే అంతరిక్ష ప్రయోగాల టైంలో నాసా ఒకేలా చూస్తుంది. ఈ లెక్కన ఐఎస్‌ఎస్‌లో సునీత, విల్మోర్‌లకు ఒకే తరహా జీతాలు ఉంటాయి. అదనంగా వాళ్లకు చెల్లించేది ఏదైనా ఉంటే.. అది డెయిలీ స్టైఫండ్ కొంత మాత్రమేనని(రోజుకి 4 డాలర్లు.. మన కరెన్సీలో రూ.347) మాత్రమేనని నాసా వ్యోమగామి ఒకరు వెల్లడించారు. కాబట్టి.. 287 రోజులు అంతరిక్షంలో గడిపిన సునీతా విలియమ్స్‌కు శాలరీ ప్రత్యేకంగా నాసా ఏమీ చెల్లించదు. కాకుంటే.. ఇరువురికి డెయిలీ స్టైఫండ్ కింద 1,148 డాలర్లు(లక్ష రూపాయలు) చెల్లిస్తారంతే.అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ(%చీూూూ%)లో బచ్ విల్మోర్, సునీతా విలియమ్స్‌లు జీఎస్-15 పే గ్రేడ్ ఉద్యోగులుగా ఉన్నారు. నాసాలో అత్యధిక జీతం అందుకునే ఉద్యోగులు ఈ గ్రేడ్ కిందకే వస్తారు. వీళ్లకు ఏడాదికి 1,25,133 - %వి%1,62,672 డాలర్ల జీతం (మన కరెన్సీలో %=ం% 1.08 కోట్ల నుంచి 1.41 కోట్ల దాకా) ఉంటుంది. ఈ 9 నెలలు ఐఎస్‌ఎస్‌లో గడిపినందుకు రూ.81 లక్షల నుంచి రూ.కోటి 5 లక్షల దాకా ఇద్దరికీ అందుతుంది. అది డెయిలీ స్టైఫం డ్ కలిపి చూస్తే రూ.82 లక్షల నుంచి రూ.కోటి 6 లక్షల దాకా ఉండొచ్చు. అయితే..నాసా డ్యూటీ అవర్స్ 8 గంటలు మాత్రమే. కానీ, అనివార్య పరిస్థి తుల్లో ఐఎస్‌ఎస్‌లో చిక్కుకుపోయిన సునీత, విల్మోర్‌లు అదనపు పని గంట లు చేయాల్సి వచ్చింది. అయితే ఫెడరల్ ఉద్యోగుల మార్గదర్శకాల ప్రకా రం.. వాళ్లకు ఆ అదనపు పని గంటలకుగానూ ఎలాంటి జీతం చెల్లించ డానికి వీల్లేదు. దీనిపై విమర్శలు రావడం మొదలైంది. అందుకే ట్రంప్ ఆ సమయాన్ని ఓవర్ టైం కింద చెల్లిస్తానని ఇప్పుడు ప్రకటించారు.కిందటి ఏడాది జూన్‌లో నాసా మిషన్ కింద సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌లు అంతరాజ్తీయ అంతరిక్ష పరిశోధనా కేంద్రానికి వెళ్లారు. సాంకేతిక సమస్యలతో అక్కడే ఉండిపోవాల్సి రాగా.. నాసా క్రూ 10 మిషన్ ప్రయోగం? ద్వారా వెనక్కి తీసుకొచ్చే ప్రయత్నాలు చేశారు. ఈ ప్రయోగంలో భాగంగా.. మార్చి 19వ తేదీ తెల్లవారుజామున స్పేస్‌ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ వాళ్లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములను కూడా సేఫ్‌గా భూమ్మీదకు తీసుకొచ్చింది.

# జాతీయం అంతర్జాతీయం

## కొలంబియా వర్శిటీపై
# ట్రంప్ ఉక్కుపాదం

**న్యూయార్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు కొలంబియా యూనివర్శిటీపైనా దృష్టిసారించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ఒత్తిడి మేరకు సదరు విశ్వవిద్యాలయం తన మిడిల్ ఈస్ట్ స్టడీస్ విభాగాన్ని నూతన పర్యవేక్షణలో ఉంచేందుకు, విద్యార్థుల క్రమశిక్షణకు సంబంధించిన నియ మాలను మార్చడానికి అంగీకరించింది.వర్శిటీ తాత్కాలిక అధ్యక్షురాలు కత్రినా ఆర్మ్‌స్ట్రాంగ్ వెలువరించిన ఒక ప్రకటన ప్రకారం విశ్వవిద్యాలయం యూదు వ్యతిరేకతకు కొత్త నిర్వచనాన్ని స్వీకరించింది. ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇజ్రాయెల్ అండ్ యూదు స్టడీస్‌లో సిబ్బంది సంఖ్యను పెంచనుంది.కొలంబియా విశ్వవిద్యాలయం తీసుకున్న ఈ నిర్ణయం అక్కడ పనిచేస్తున్న కొంతమంది అధ్యాపకులకు నచ్చలేదు. ఇది వాక్ స్వేచ్ఛను హరించడమేనని వారు ఆరోపిస్తున్నారు. విశ్వవిద్యాలయం.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని, ఇది దేశవ్యాప్తంగా విద్యా స్వేచ్ఛను హరించడమేనని న్యూయార్క్ సివిల్ లిబర్టీస్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డోనా లైబెర్మాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల మొదట్లో ట్రంప్ సర్కారు గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యకు వ్యతిరేకంగా విశ్వవిద్యాలయం నిరసనలు నిర్వహించిన తీరును తప్పుబట్టింది. ఆ దరిమిలా పరిశోధన గ్రాంట్లు, ఇతర నిధులను ఉపసంహరించుకుంది. ఈ నేపథ్యంలోనే కొలంబియా యూనిర్శిటీలో మార్పులు చేర్పులపై ఒత్తిడి తెచ్చింది.ఇటీవలి కాలంలో కొలంబియా విశ్వవిద్యాలయంపై ట్రంప్ సర్కారు తన దాడులను ముమ్మరం చేసింది. మార్చి 8న ఫెడరల్ ఇమ్మిగ్రేషన్ అధికారులు పాలస్తీనా కార్యకర్త, చట్టబద్ధంగా శాశ్వత నివాసి అయిన మహమూద్ ఖలీల్‌ను విశ్వవిద్యాలయ అపార్ట్‌మెంట్‌లో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కొలంబియా విశ్వవిద్యాలయంలో జరిగిన నిరసనలలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. అయితే ఈ విద్యార్థులను యూనివర్శిటీ దాచిపెట్టిందా అనే అనుమానంతో న్యాయ శాఖ అధికారులు దర్యాప్తునకు దిగారు. కాగా తమ ఎజెండాను అనుసరించకపోతే విశ్వవిద్యాలయాల బడ్జెట్‌లను తగ్గిస్తామని ట్రంప్ హెచ్చరించారు.



## వినోద్ కుమార్ శుక్లాకు
# 'జ్ఞానపీఠ్'


### ఛత్తీస్‌గఢ్ హిందీ రచయితకు
### అత్యున్నత సాహిత్య పురస్కారం

**దిల్లీ:** ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లా జ్ఞానపీఠ్ పురస్కారానికి ఎంపికయ్యారు. 2024 ఏడాదికి సంబంధించి జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ శనివారం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఛత్తీస్‌గఢ్ నుంచి ఈ అత్యున్నత సాహిత్య పురస్కారాన్ని అందుకున్న మొదటి రచయిత శుక్లానే కావడం విశేషం. భారతీయ సాహిత్యానికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 'జ్ఞానపీఠ్ అవార్డు'ను అందజేస్తారు. 1944లో ఏర్పాటైన ఈ పురస్కారాన్ని.. దేశంలోనే అత్యున్నత సాహిత్య గౌరవంగా పరిగణిస్తారు. శుక్లా ఈ అవార్డుకు ఎంపికైన 12వ హిందీ రచయిత. ఈ పురస్కారం కింద రూ.11 లక్షల నగదు, సరస్వతి కాంస్య విగ్రహాన్ని అందజేస్తారు. హిందీ సాహిత్యం, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అద్భుతమైన కృషికిగానూ ఈ అవార్డు వరించింది. 1999లో ఆయన సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. ఇక గత ఏడాది ఉర్దూ కవి, సినీ గేయరచయిత గుల్జార్ సంస్కృత పండితుడు జగద్గురు రామభద్రాచార్య ఈ పురస్కారాన్ని అందుకున్న సంగతి తెలిసిందే.



# వదిలేస్తే పోయేది కదా!

## ముస్కాన్‌పై ఫైర్ అవుతున్న నెటిజన్లు



**జనంసాక్షి:** ఆ భర్త భార్య, బిడ్డనే ప్రాణం అనుకున్నాడు. కానీ, ప్రియుడి మోజులో పడి ఆమె ఆ భర్తనే వద్దనుకుంది. అలాంటప్పుడు వదిలేసి వెళ్లిపోతే సరిపోయేది కదా అంటూ సోషల్‌మీడియా ఇప్పుడు కోడై కూస్తోంది. ఉత్తర ప్రదేశ్ మీరట్‌కు చెందిన మర్చంట్ నేవీ ఆఫీసర్ సౌరభ్ రాజ్‌పుత్ మర్డర్ కేసులో వెన్నులో వణుకు పుట్టించే విషయాలు వెలుగులోకి చూస్తుండగా.. ముస్కాన్ రాక్షసత్వంపై సోషల్ మీడియాలో తీవ్ర చర్చ నడుస్తోంది.భర్తను చంపాక అతనితో జాలీగా ట్రిప్పులు వేసిన ముస్కాన్.. అతని పుట్టినరోజుతో పాటు హోలీ పార్టీ కూడా జరుపుకుంది. అందుకు సంబంధించిన దృశ్యాలే ఇప్పుడు బయటకు వస్తున్నాయి.సౌరభ్ శవానికి పోస్టుమార్టం పూర్తయింది. డ్రమ్ములో సిమెంట్‌తో కప్పబడిన శరీరభాగాలను డాక్టర్లు అతి కష్టం మీద బయటకు తీశారు. వాటికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం రిపోర్టు ప్రకారం.. నిద్రమాత్రల కారణంగా సౌరభ్ గాఢ నిద్రలోకి జారుకున్న తర్వాత ముస్కాన్ తన రాక్షసత్వాన్ని బయటపెట్టింది.సౌరభ్ గుండెల్లో కత్తితో మూడు సార్లు పొడిచింది. కత్తి లోతుగా అతడి గుండెల్లో దిగబడింది. ముస్కాన్ అతి దారుణంగా సౌరభ్ గుండెను చీల్చి పడేసింది. తర్వాత తలను శరీరంనుంచి వేరు చేసింది. శరీరాన్ని ముక్కలుముక్కలుగా కొసి పడేసింది. ముక్కల్ని డ్రమ్‌లో పడేసింది. ముస్కాన్ చేసిన దారుణం తెలిసి డాక్టర్లే షాక్ అయిపోయారు.ఇక, పోలీసులు కేసు దర్యాప్తులో భాగంగా హిమాచల్ ప్రదేశ్ వెళ్లారు. ముస్కాన్ పినతల్లిని కలిశారు. ఆమె ముస్కాన్‌పై ఫైర్ అయింది. చేసిన ఘోరానికి తన కూతురికి ఉరి శిక్ష వేయాలని డిమాండ్ చేసింది. ఈ దారుణంలో ముస్కాన్ హస్తంతో పాటు ఆమె ప్రియుడు సాహిల్ హస్తం కూడా ఉంది. ఇద్దరూ కలిసి, పక్కా ప్లాన్ ప్రకారం సౌరభ్‌ను చంపేశారు. మృతదేహాన్ని కనిపించకుండా చేసి తప్పించుకుందామనుకున్నారు. చాలా నాటకాలు ఆడారు. అవేవీ ఫలించలేదు. సౌరభ్ తల్లిదండ్రులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సౌరభ్ గురించి ఎంక్వైరీ చేయగా.. మర్డర్ విషయం బయటపడింది.

**ప్రేమ పెళ్లి.. ప్రియుడి కోసం..**

ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన సౌరభ్ రాజ్‌పుత్ అదే ప్రాంతానికి చెందిన ముస్కాన్ రస్తోగి ప్రేమించుకున్నారు. 2016లో పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు. పెళ్లి తర్వాత భార్యతో గడపడానికి టైం దొరకటం లేదని నేవీలో ఉద్యోగం మానేశాడు. ఇంట్లో గొడవలు అవ్వటంతో భార్యతో కలిసి వేరుకాపురం పెట్టాడు. 2019లో వీరికి ఓ ఆడపిల్ల పుట్టింది. బిడ్డపుట్టిన తర్వాత సౌరభ్‌కు ఓ దారుణమైన విషయం తెలిసింది. ముస్కాన్.. ఆమె స్నేహితుడు సాహిల్‌తో అక్రమ సంబంధం పెట్టుకుందని తెలిసింది. ఈ విషయమై సౌరభ్, ముస్కాన్‌ల మధ్య గొడవలు అయ్యాయి. పరిస్థితి విడాకుల వరకు వెళ్లింది. కూతురు కోసం సౌరభ్ వెనక్కు తగ్గాడు. మళ్లీ జాబ్‌లో జాయిన్ అయ్యాడు. 2023లో విదేశానికి వెళ్లిపోయాడు. 2025 ఫిబ్రవరి నెలలో కూతురి పుట్టిన రోజు ఉండటంతో ఇండియా వచ్చాడు. ఇది నచ్చని ముస్కాన్, సాహిల్ .. అతడ్ని చంపేశారు. భర్తను హత్య చేసిన తర్వాత ప్రియుడితో కలిసి మనాలికి వచ్చిన ముస్కాన్.. ఆపై ట్యాక్సీలో కాసోల్ లోని తమ హెటల్ కు వచ్చినట్లు స్టాఫ్ ఒకరు తెలిపారు. హెటల్ లో రూమ్ తీసుకున్న తర్వాత రోజులో ఒకసారి మాత్రమే బయటకు వచ్చి చాలా స్వల్ప సమయం మాత్రమే ఉన్నారని హెూటల్ స్టాఫ్ లో మరొకరు తెలిపారు. నా వైఫ్ అంటూ సిబ్బందితో గొడవ హెూటల్ చెక్ ఇన్ లో భాగంగా ఇద్దరి ఐడీ కార్డులను పరిశీలించే క్రమంలో ముస్కాన్ ప్రియుడు ఐడీ కార్డు చూపించాడు. ఆపై ఆమె ఐడీ కార్డును చూసేటప్పుడు హెూటల్ సిబ్బంది చేతుల్లోంచి ఆ కార్డును లాక్కొని తన భార్య అంటూ వారితో వాదనకు దిగాడు. ఆపై కొంత ఒత్తిడి తర్వాత ముస్కాన్ ఐడీ కార్డు కార్డునుకు ఇచ్చినట్లు సిబ్బంది పేర్కొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలి

ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

నెరడిగొండ మార్చి21(జనంసాక్షి)



మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం రోజున ఆదిలాబాద్ జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహాజన్ మండల కేంద్రంలోని పోలీస్టేషన్ కు సందర్శించి పరిశీలిం చారు. పోలీస్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతం పరిశుభ్రతను కలిగి ఉండాలన్నారు. రిసెప్షన్ సెంటర్లలో వచ్చే పిర్యాదు దారుల పిర్యాదును స్వీకరించి పరిష్కరదిశగా ప్రెండ్లి పోలీసుల విధులు నిర్వర్తించాలన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండేందుకు వీలుగా యువ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ తరచుగా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ ఐపీఎస్, ఇచ్చోడ సిఐ భీమేష్, స్థానిక ఎస్ఐ శ్రీకాంత్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోషులకు శిక్ష పడడంలో బాధ్యతగా వ్యవహరించాలి

కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ లది కీలకపాత్ర

నేరస్తులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుదల

రామగుండంసీపీ అంబర్ కిషోర్ ఝా

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 22 (జనంసాక్షి)



నేరస్తులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలలో పనిచేస్తున్నకోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ నేరస్థులకు శిక్షపడేవిధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వం తో మెదలాలని, దోషులకు శిక్షపడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్,సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కోర్టుప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటిం చాలని, కోర్టులోపెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీచేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపైనమ్మకం పెరుగుతుందన్నారు. మేజిస్ట్రేట్ , బాధితులు కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్మంచిగా క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తారని నిందితులకు శిక్ష పడడంలో చాలాకృషి చేశాడని చెప్పాలని, ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకుపాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలని అన్నారు. కోర్ట్ డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తూ హత్యమరియు హత్య యత్నం, చీటింగ్ కేసు లలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషిచేసినమరియు లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ కి సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీసీ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్గౌడ్, సిసి హరీష్ తోపాటు పెద్దపల్లి, మంచిర్యాలజోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రోటరీ కాన్ఫరెన్స్‌కు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 22 (జనం సాక్షి)






మార్చి 22, 23 తేదీలలో హైదరాబాదులో జరిగే రోటరీ 3150 కాన్ఫరెన్స్ కి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణుదేవ వర్మ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా రోటరీ క్లబ్ వారు చేసే సేవలను కొనియాడారు. పోలియోను అంతమందించడంలో రోటరీ పాత్ర గణనీయమైనదని, వారు పేర్కొన్నారు. అదేవిధంగా మారుమూల ప్రాంతాల్లో విద్యా, వైద్యం మరియు ఇతర రంగాలలో రోటరీ సహాయ సహకారాలు అందిస్తూ సమాజాభివృద్ధిలో పాటుపడుతున్నారని తెలియజేశారు. ఈ కాన్ఫరెన్సు కామారెడ్డి రోటరీ సభ్యులు సైతం హాజరయ్యారు. ఎలెక్ట్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి, రోటరీ ప్రెసిడెంట్ రాజనర్సింహారెడ్డి, కృష్ణహరి, శంకర్, శ్రీశైలం, సుధాకర్, డా బాలరాజు ధనుంజయ్ కాశీనాథం ఇతర సీనియర్ రొటేరియన్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి వారి రంగాలలో వివిధ కార్యక్రమాలు చేయడంతో పాటు స్వచ్ఛందంగా సమాజసేవలో తమ వంతు పాత్ర పోషిస్తున్నామని వారు తెలిపారు.

# ఆటో బోల్తా.. 20 మంది కూలీలకు గాయాలు

మెరుగైన వైద్యం అందించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశం

మంథని, (జనంసాక్షి)

పెద్దపల్లి మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామం నుండి 20 మంది ఆటో లో రైతు కూలీలు పనికి వెళ్తుండగా నాగేపల్లి స్టేజ్ వద్ద ఆటో బోల్తా పడి ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కాగా బట్టుపల్లి గ్రామస్తులు మంత్రి శ్రీధర్ బాబుకి తెలియజేయగానే రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మంథని ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్, డాక్టర్ రామకృష్ణ తో మాట్లాడి అడ్మిట్ చేయించడం జరిగింది. మెరుగైన వైద్యం అందించాలని కోరారు,కొందరికి కాళ్లు చేతులు ఫ్రాక్చర్ కాగా మెరుగైన వైద్యం కోసం కొంత మందిని గోదావరిఖని మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ హిమబిందు తో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడి పంపించడం జరిగింది. మంత్రి ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసిపి రమేష్ ఆస్పత్రిలో పర్యవేక్షిస్తూ ఎమర్జెన్సీ ఉన్నవాళ్లను మెరుగైన వైద్య సేవల కోసం ఎంజీఎం, నిమ్స్ వైద్య సేవల కోసం పేషెంట్లను పంపించడం జరిగింది. కండెల ఎర్రక్క కరీంనగర్ లోని అపోలో హాస్పిటల్ కి పంపించగా ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.

# బివిఆర్ఐటిని సందర్శించిన కెనడా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్

నర్సాపూర్ మార్చి 22(జనం సాక్షి)




నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాల ను శనివారం కెనడా దేశ న్యూ బ్రున్స్విక్ విశ్వవిద్యాలయంలో బోధించిన ప్రొఫెసర్ జాన్, ఎకెర్సావ ఐన, రొండా బొర్కులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం గురించి విలువైన సమాచారాన్ని ఇచ్చారు. యుఎన్, బి కెనడాలో అత్యంత పురాతన విశ్వవిద్యాలయంగా ఇంగ్లీష్ భాషలో బోధన ప్రారంభించిన మొట్టమొదటి విశ్వవిద్యాలయంగా, ఇంజనీరింగ్ విద్యను అందించిన మొట్టమొదటి కళాశాల గా గుర్తింపు పొందిందని వివరించారు. అదేవిధంగా గూగుల్ మ్యాప్స్, యు ఎన్ బి నుంచి ఆవిర్భవించిందని తెలియజేశారు. వాతావరణ పరిస్థితుల గురించి వివరణాత్మకంగా వివరించడంతోపాటు విద్యార్థుల జీవనశైలిని ప్రతిబింబించే వీడియోలు ప్రదర్శించారు. విభిన్న గ్రాడ్యుయేట్ కోర్సులు వాటి ముఖ్యంశాలు విద్యార్థులకు ఆర్థికంగా సాయపడే కో ఆప్ ప్రోగ్రాం ల ప్రాధాన్యతను వివరించారు. అదనంగా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఎస్, వి, ఈ,ఎస్ యు, ఎన్, బి మధ్య ప్రతిపాదిత ఇంటిగ్రేటెడ్ కోర్సుల వివరాలు తెలియజేశారు. అన్ని ఇంజనీరింగ్ విభాగాల విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రొఫెసర్ జవాబులు చెప్పడం జరిగింది . నూతన సాంకేతిక విదేశీ విద్యా కార్యక్రమాలు ఉద్యోగ అవకాశాల గురించి కెనడా ప్రొఫెసర్ నీ విద్యార్థులు వారి సందేశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దుబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ఇండస్ట్రీ రిలేషన్స్ డైరెక్టర్ పరుచూరి, సతీష్ చంద్ర, మేనేజర్ బాపిరాజు, హయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ కోఆర్డినేటర్ ప్రణీత, వివిధ హెచ్ ఓ డి లు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో నూతన ప్రయోగాలకు రైతులు సిద్ధం కావాలి



వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



జమ్మికుంట, మార్చి 22 (జనం సాక్షి)

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం లో పత్తి సాగులో అధిక సాంద్రత విధానంపై కిసాన్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయం మన దేశానికి ప్రాణాధారం అని రైతుల సంక్షేమం కొరకు కేంద్రం వివిధ పథకాలను అమలు చేస్తుందని అంతర్జాతీయ మార్కెట్లో భారత పత్తికి అధిక డిమాండ్ ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో పత్తి సాగులో అధిక సాంద్రత విధానం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందవచ్చునని పేర్కొన్నారు. తదుపరి కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పురుగుల మందులు రసాయనాలు తగ్గించి సహజ సిద్ధమైన పద్ధతులతో సాగు చేయడానికి కృషి విజ్ఞాన కేంద్రం విశేషంగా కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జమ్మికుంట హెడ్ ఎన్. వెంకటేశ్వర్లు, సస్యరక్షణ శాస్త్రవేత్త డి. శ్రీనివాస్, రైతులు, ప్రజాప్రతి నిధులు, వ్యవసాయ అధికారులు, కే వి కే శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం కుడా చైర్మన్ ఇనగాల

పరకాల, మార్చి 22 (జనం సాక్షి)



వరంగల్ కోటను మరింత పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి తెలిపారు. శనివారం రోజున వరంగల్ కలెక్టర్ సత్య శారదా దేవి, బల్దియా కమిషనర్ అశ్విని వాకడేతో కలిసి కోట ప్రదేశాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట లోని శృంగారపు భావి, ఖుష్మహాల్ పరిసరాలను, గుండు చెరువు చుట్టూ నిర్మిస్తున్న బండ్ ప్రదేశాన్ని, ఏకశిలా పార్క్, మరుగున పడిన కాటేజ్ లకు మరమ్మత్తులు, కాకతీయుల వారసత్వమయిన దేవాలయాలు ఇతర ప్రదేశాల అభివృద్ధి , పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసే దిశగా పనిచేయాలని, సందర్శకులకు మంచి పర్యటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని అన్నారు. కాకతీయుల కీర్తి ప్రతిష్టలు దశదిశలా వ్యాపింపచేసిన అద్భుత నిర్మాణం వరంగల్ కోటని దక్షిణ భారతదేశ వాస్తు శిల్ప కళకు గొప్ప తార్కాణంగా నిలిచిందన్నారు. వరంగల్ కోటను పరిరక్షించుకుంటే రామప్ప లాగే దీనికి కూడా యునెస్కో వారసత్వ గుర్తింపు దక్కే ఆస్కారం ఉంటుందని తెలిపారు. రాజులు, రాజ్యాలు పోయిన వారు నిర్మించిన కోటలు, రాజ ప్రసాదాలు, ప్రజా వినియోగ భవనాలు, దేవాలయాలు, భావులు, చెరువులు వంటి ఎన్నో సాంస్కృతిక చిహ్నాలు గత కాలపు వైభవాలకు, వాస్తు కళా నైపుణ్యాలకు నిదర్శనాలుగా మన కళ్ళముందే ఉన్నాయని, ఇటీవల ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కియాలజీ, పర్యాటక రంగం అధికారులు, వరంగల్ ఆర్డీవో, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇంచార్జ్ రావి శ్రీనివాస్ కు షోకాజ్ నోటీస్

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో మార్చి 22( జనం సాక్షి)




కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ కు శనివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల క్రమశిక్షణ సంఘం చైర్మన్ డాక్టర్ జి . చిన్నా రెడ్డి షో కాజ్ నోటీస్ జారీ చేశారు. కాంగ్రెస్ ఇంచార్జ్ రావి శ్రీనివాస్ పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క పై అవినీతి ఆరోపణలు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్ పై సైతం దూషణలు చేస్తూ, అవినీతి ఆరోపణలు చేసి పార్టీ నిబంధనలు ఉల్లంఘించినట్లు షో కాజ్ నోటీసులో వివరించారు. ఈనెల 28వ తేదీలోగా వివరణ ఇచ్చుకోవాలని , లేనిపక్షంలో పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని డాక్టర్ చిన్నారెడ్డి పేర్కొన్నారు.

# రూ.550 కోట్ల ఐపీవో కోసం ఎస్ఎస్ఎఫ్ ప్లాస్టిక్స్ ముసాయిదా

ఖైరతాబాద్, మార్చి 22 (జనం సాక్షి)

: ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్(ఐపీవో) ద్వారా రూ.550 కోట్లు సమీకరించేందుకు ఎస్ఎస్ఎఫ్ ప్లాస్టిక్స్ ఇండియా లిమిటెడ్, క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సె బీకి ముసాయిదా పత్రాలు దాఖలు చేసిందని ఆ సంస్థ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడు తూ ప్రతిపాదిత ఐపీవో కింద రూ.300 కోట్లు విలు వ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ప్రమోటర్లు మరియు ప్రమోటర్ గ్రూప్ సంస్థలు రూ. 250 కోట్ల విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్(ఓఎ ఫ్ఎస్) మార్గంలో విక్రయించ నున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ సంస్థలకు కంపెనీలో 100 శాతం వాటాలు ఉన్నాయన్నారు. ఈ ఇష్యూకి ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమి టెడ్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ సంస్థ లు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తు న్నాయని అన్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు అటవీ భూముల కేటాయింపు కోసం సమీక్ష

భూపాలపల్లి, మార్చి 22 (జనం సాక్షి)



చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపు గురించి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాటారం, మహాదేవపూర్ మండలాల్లో ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపు, అలాగే రేగొండ మండలంలో బుద్దారం నుండి రామన్నగూడెం తండా వరకు రహదారి నిర్మాణానికి అవసరమైన భూముల కేటాయింపు విషయమై అటవీ శాఖ అధికారులతో సమీక్షించారు. అటవీ, రెవెన్యూ, సర్వే, ఆర్ అండ్ బి, మెగా ప్రాజెక్టు అధికారులకు అవసరమైన భూముల కేటాయిం పునకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, ఈ ఈ యాదగిరి, తహసీల్దార్లు, మెగా ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిలిమిటేషన్ అన్నిరాష్ట్రాల సమ్మతితో జరగాలి

ఏఐసిసి సభ్యులు డా. కోట నీలిమ

హైదరాబాద్ (జనంసాక్షి)

డిలిమిటేషన్ కారణంగా రాష్ట్రాల మధ్య ఆర్థిక, రాజకీయ అసమానతకి దారితీస్తుందని, పునర్విభజనతో పార్లమెంటు సీట్లు దక్షిణానికి తగ్గి, దీని కారణంగా కేంద్రం నుంచి వచ్చే వనరులు కూడా తగ్గుతాయని సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డా.కోట నీలిమ అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆహ్వానం మేరకు శనివారం చెన్నైలో సంయుక్త కార్యాచరణ సంఘం(జె.ఏ.సి) తొలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తమిళనాడుతో పాటు తెలంగాణ, కేరళ, ఒడిసా, పంజాబ్, కర్ణాటక, ఢిల్లీకి చెందిన 20కి పైగా పార్టీలు సమావేశంలో పాల్గొన్నాయి. సున్నితమైన ఈ సమస్యను న్యాయపరంగా, రాజకీయంగా పరిష్కరించాలని, పార్లమెంటు సీట్ల సంఖ్యను తగ్గించడాన్ని తాము ఒప్పుకోబోమని వక్తలు తీర్మానించారు. 2026 తర్వాత డిలిమిటేషన్ ఉంటుందని మోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. 1972లో డిలిమిటేషన్ చేసిన అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ వాటిని పెంచకుండానే, డిలిమిటేషన్ చేపట్టారని గుర్తుచేశారు. ఇదే పంథాను మాజీ ప్రధానమంత్రి వాజ్ పేయి కూడా అనుసరించారని పేర్కొన్నారు. ఆర్థిక అసమానత విషయంలో కేంద్రానికి, తెలంగాణ ఒక్కరూపాయి పన్ను చెల్లిస్తే దాని బదులుగా కేవలం నలభైరెండు పైసలే తిరిగివస్తోందనిఅలాగే దక్షిణాది మిగతా రాష్ట్రాల్లోనూ అదే వివక్ష ఉందనీ అన్నారు. అయితే, ఉత్తర రాష్ట్రాలకు మాత్రం రెంట్టింపు లేదా ఆపైన తిరుగు రొఖ?ం ఇస్తున్నట్లు డా.నీలిమ అన్నారు. ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం కాదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశంలో ప్రశ్నించడాన్ని డా.నీలిమ సమర్థించారు. మొత్తంగా, డిలిమిటేషన్ కారణంగా పలురాష్ట్రాల్లో సీట్లసంఖ్య పెరగడం, తగ్గడం జరుగుతోందని కేంద్రం గుర్తుంచుకోవాలని డా.నీలిమ ఈ సంధర్భంగా పేర్కొన్నారు.

# ప్రైవేటీకరణ వల్ల ముప్పు

(ప్రత్యేక ప్రతినిధి/ జనంసాక్షి)



బిఎమ్ఎస్ బొగ్గు ఇంచార్జ్ కె.లక్ష్మారెడ్డి కోల్ ఇండియా (సిఐఎల్) గనుల ప్రైవేటీకరణ కార్మికుల ప్రయోజనాలకు ముప్పు అని లక్ష్మారెడ్డి అభివర్ణించారు. మైనింగ్ డెవలప్మెంట్ ఆపరేషన్ మోడల్‌ను బిఎంఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బా జిల్లాలోని అఖిల్ భారత్ ఖదాన్ మజ్దూర్ సంఘ్ నిర్వహించిన కార్యక్రమానికి హాజరు కావడానికి రెడ్డి వచ్చారు. మా డిమాండ్ మేరకు కోల్ ఇండియాలో డ్రెస్ కోడ్ అమలు చేస్తున్నట్లు బిఎంఎస్ కోల్ ఇన్‌చార్జ్ తెలిపారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో బొగ్గు మంత్రి ముందు యూనిఫాం డిమాండ్‌ను లేవనెత్తారు. రెండేళ్ల పోరాటం తర్వాత 11వ వేతన ఒప్పందంలో బిఎంఎస్ కార్మికులకు 19 శాతం వేతన పెంపును పొందిందని ఆయన అన్నారు. కరోనా కాలంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 15 లక్షల పరిహారం అందించడంలో విజయం సాధించారు. గని ప్రమాదంలో మరణిస్తే రూ. కోటి పరిహారం, కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షలు చెల్లించడం జరిగిందని తెలిపారు. బిఎంఎస్ డిమాండ్ మేరకు జనరల్ మజ్దూర్ పదవిని జనరల్ అసిస్టెంట్‌గా అప్‌గ్రేడ్ చేశారు. కోల్ ఇండియాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి మహిళా విభాగంతో ప్రత్యేక చర్చను ప్రతిపాదించారు. సీఎంపీఫ్ కుంభకోణంపై సిబిఐ దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశామని ఉన్నతస్థాయి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# డిగ్రీ, పీజీ కాలేజీలకు తక్షణమే బకాయిలు చెల్లించాలి

ఓయూ మార్చి 22 ( జనం సాక్షి):



తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (టీపీడీపీజీఎంఏ) రాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసింది. తమకు రావలసిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, లేనిపక్షంలో వచ్చే నెలలో నిర్వహించబోయే డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించబోమని హెచ్చరించింది. ఈ మేరకు ఓయూ అధికారులకు అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. తమకు నాలుగేళ్లుగా ఫీజు బకాయిలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు.

# బుమ్రాపై బెన్ డకెట్ అనుచిత వ్యాఖ్యలు

## నెటిజన్ల ధాటికి ట్విట్టర్ అకౌంట్ డీ యాక్టివేట్



భారత్ లెజెండరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాపై నోరు పారేసుకున్న ఇంగ్లాండ్ క్రికెటర్ బెన్ డకెట్‌కి నెటిజన్ల నుంచి సెగ తగిలింది. సోషల్ మీడియాలో అతడిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడం వల్ల దెబ్బకు తన ఎక్స్? (గతంలో ట్విట్టర్) అకౌంట్ డీ యాక్టివేట్ చేసేశాడు. 2025 ఐపీఎల్ ముగిసిన వెంటనే టెస్టు సిరీస్ ఆడేందుకు ఇంగ్లాండ్‌కి భారత్ వెళ్లనుంది. ఈ టెస్టు సిరీస్‌కి సంబంధించి బుమ్రా గురించి డకెట్ చేసిన వ్యాఖ్యల వల్ల వివాదం మొదలైంది. డకెట్ 'మెయిల్ స్పోర్ట్'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో బుమ్రా బౌలింగ్‌ని ఎదుర్కోవడం గురించి చాలా కాన్ఫిడెంట్‌గా మాట్లాడాడు. 'నేను ఇంతకు ముందు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో అతడిని ఎదుర్కొన్నాను. బుమ్రా నాకు ఎలా బౌలింగ్ చేయబోతున్నాడో నాకు తెలుసు. ఇంకో మంచి విషయం ఏంటంటే అతడికి ఎలాంటి స్కిల్స్ ఉన్నాయో కూడా నాకు తెలుసు. నన్ను ఆశ్చర్యపరిచేలా ఏమీ చేయలేడు' అని అన్నాడు. అలానే మ్యాచ్ ప్రారంభంలో బుమ్రా కంటే మరో పేసర్ మహ్మద్ షమీని ఎదుర్కోవడం కష్టంగా ఉంటుందని డకెట్ అంగీకరించాడు. ఆ ఓపెనింగ్ స్పెల్‌ను దాటగలిగితే, భారీ పరుగులు సాధిస్తానని అన్నాడు. డకెట్ భారత జట్టు గురించి కూడా మాట్లాడాడు. 'భారతదేశం స్వదేశంలో కంటే విదేశాల్లో చాలా భిన్నంగా ఉంటుంది. ఇది మనం ఓడించాల్సిన జట్టు. మనం ఓడించగల జట్టు అని నేను భావిస్తున్నాను. ఇది మంచి సిరీస్ అవుతుంది' అని చెప్పాడు. డకెట్ మాటలు చాలా మంది క్రికెట్ అభిమానులకు నచ్చలేదు. డకెట్‌కు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్?లో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. నెగెటివ్ కామెంట్‌లు వెల్లువెత్తాయి. డకెట్ తనను తాను సమర్థించుకోవడానికి ప్రయత్నించాడు. 'నేను బుమ్రా బౌలింగ్‌లో పరుగులు చేస్తానని ఎప్పుడూ చెప్పలేదు. ఊహాగానాలకు ముందు ఆర్టికల్ చదవండి' క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశాడు. కానీ సోషల్ మీడియాలో కామెంట్లు ఆగలేదు. చివరికి అతడు తన అకౌంట్‌ని డీయాక్టివేట్ చేశాడు. బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రాలేదు. బోర్డర్– గావస్కర్ ట్రోఫీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా వెన్నుకి గాయమైంది. దీంతో ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. అలానే 2025 ఐపిఎల్ ప్రారంభంలో కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని సమాచారం. బీసీసీఐ వైద్య బృందం గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే బుమ్రా ముంబయి ఇండియన్స్ జట్టులో చేరగలడు.

# ఐపీఎల్‌కి ముందు ఇర్ఫాన్ పఠాన్‌కి షాక్!

## ఐపీఎల్ 2025 కామెంటరీ ప్యానెల్ నుండి తొలగింపు



ఐపీఎల్ 2025 కామెంటరీ ప్యానెల్ నుండి మాజీ భారత ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్‌ను తొలగించారు. కొంతమంది ఆటగాళ్ళు అతనిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారని బీసీసీఐకి ఫిర్యాదు చేశారు. ఇర్ఫాన్ పఠాన్ తన కామెంటరీలో కొంతమంది ఆటగాళ్లను లక్ష్యంగా చేసుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఇది గతంలో సంజయ్ మంజ్రేకర్ కు కూడా జరిగింది. ఈ వివాదం తరువాత, ఇర్ఫాన్ పఠాన్ కు ఐపీఎల్ 2025లో కామెంటరీ అవకాశం దక్కలేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ కామెంటరీ ప్యానెల్ నుంచి టీమిండియా మాజీ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్‌ను తొలగించారు. గతంలో అనేక సీజన్లకు కామెంటేటర్‌గా వ్యవహరించిన ఇర్ఫాన్‌ను ప్యానెల్ నుంచి తొలగించడానికి ప్రధాన కారణం అతనిపై వచ్చిన తీవ్రమైన ఆరోపణలే. ఇర్ఫాన్ పఠాన్ కామెంట్రీ చేస్తున్నప్పుడు కొంతమంది ఆటగాళ్లను టార్గెట్‌గా చేసుకుంటు న్నాడనే విమర్శలు వచ్చాయి. ఆయన విమర్శనాత్మక వ్యాఖ్యలు వ్యక్తిగతంగా ఉన్నాయనే కొంతమంది బహిరంగంగానే విమర్శించారు. అందువల్ల, అతన్ని ఐపీఎల్ 2025 కామెంటరీ ప్యానెల్ నుండి తొలగించినట్లు సమాచారం. ముఖ్యంగా ఇర్ఫాన్ పఠాన్ కొంతమంది భారత ఆటగాళ్లను వ్యక్తిగతంగా టార్గెట్ చేసినట్లు నిర్ధారణ కావడంతోనే అతన్ని ప్యానెల్ నుండి తొలగించినట్లు తెలుస్తోంది. కొంతమంది ఆటగాళ్ళు పఠాన్ కామెంట్రీపై బీసీసీఐకి ఫిర్యాదు చేశారు. ఈ ఆటగాళ్ళు ఇర్ఫాన్ తమ గురించి వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఈ కారణంగానే ఈ ఏడాది ఐపీఎల్ కామెంటరీ ప్యానెల్ కు అతన్ని పరిగణించవద్దని బీసీసీఐ సూచించినట్లు సమాచారం. గతంలో సంజయ్ మంజ్రేకర్ పై ఇలాంటి ఆరోపణలు వచ్చాయి. అందువల్ల, అతన్ని కూడా కొన్ని సంవత్సరాలు ఐపీఎల్ కామెంట్రీ ప్యానెల్ నుంచి తప్పించారు. ఇప్పుడు ఈ జాబితాలో ఇర్ఫాన్ పఠాన్ కూడా చేరాడు.



# అదిరిపోయే ఆరంభం

## అట్టహాసంగా ఐపీఎల్ వేడుకలు

- ఘనంగా ప్రారంభమైన ఐపీఎల్ 2025 సీజన్
- వేడుకలను ప్రారంభించిన షారుఖ్ ఖాన్
- పాటలతో అలరించిన శ్రేయా ఘోషల్




అదిరిపోయే ఆరంభ వేడుకల మధ్య ఐపీఎల్ 2025 సీజన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ఆరంభ వేడుకలను బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ ప్రారంభించగా.. ప్రఖ్యాత సింగర్ శ్రేయా ఘోషల్ తన మధురమైన పాటలతో అలరించారు. ఆమి ఝే తోమర్ పాటతో మొదలు పెట్టిన శ్రేయా.. మా తుఝే సలాం సాంగ్‌తో తన ప్రదర్శనను ముగించారు. తన ప్రత్యేకమైన పాటను 10 ఫ్రాంచైజీలకు అంకితమి చ్చారు. అయితే ఆడియో క్వాలిటీ సరిగ్గా లేదని స్టేడియంలోని చాలా మంది అభిమానులు ఫిర్యాదు చేశారు. అనంతరం దిశా పటానీ తన డ్యాన్స్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. పలు హిందీ సాంగ్స్‌కు దిశా పటానీ చిందేసింది. ఆ తర్వాత ప్రముఖ ర్యాపర్ కరణ్ ఆజ్లా తన గాత్రంతో అభిమాను లను అలరించాడు. అనంతరం షారూఖ్ ఖాన్ ఈ వేడుకలకు హోస్ట్‌గా వ్యవహరించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీని స్టేజీపైకి ఆహ్వానించాడు. 18 సీజన్లుగా ఆడుతూ అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆటగాడిగా అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీతో సరదాగా మాట్లాడిన షారూఖ్ ఖాన్.. అనంతరం కేకేఆర్ సెన్సేషన్ రింకూ సింగ్‌ను కూడా స్టేజీపైకి ఆహ్వానించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి గోల్డెన్ జనరేషన్ ఆటగాళ్లకు కుర్రాళ్లు పోటీ ఇస్తారా? అని రింకూ సింగ్‌ను ప్రశ్నించగా.. తాను కూడా ఆ జనరేషన్ ఆటగాడినేని, వాళ్లు ఓల్డ్ జనరేషన్ కాదని బదులిచ్చాడు. అనంతరం రింకూ సింగ్‌తో కలిసి షారూఖ్ ఖాన్ డ్యాన్స్ చేయగా.. విరాట్ కోహ్లీ పడి పడి నవ్వుకున్నాడు. ఆ తర్వాత కోహ్లీ కూడా షారూఖ్‌తో కలిసి డ్యాన్స్ చేశాడు. అనంతరం బీసీసీఐ పెద్దలతో పాటు ఆరంభ వేడుకల్లో పాల్గొన్న సెలెబ్రిటీలను స్టేజీపైకి షారుఖ్ ఖాన్ ఆహ్వానించగా.. కేకేఆర్, ఆర్‌సీబీ కెప్టెన్లు అజింక్యా రహానే, రజత్ పటీదార్‌లు ట్రోఫీని స్టేజిపైకి తీసుకొచ్చారు. బీసీసీఐ పెద్దలంతా కలిసి భారీ కేకును కట్ చేసి ఐపీఎల్ 2025 సీజన్‌ను ప్రారంభించారు. జాతీయ గీతంతో ఆరంభ వేడుకలను ముగించారు.

### దంచి కొట్టిన రహానే, సునీల్..

**ఆర్సీబీ టార్గెట్ 175 పరుగులు**

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతున్న తొలి మ్యాచ్ క్రికెట్ అభిమానులకు అసలైన మజా అందిస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్, బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య ఈ సీజన్ తొలి మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న బెంగళూరు టీమ్‌కు కోల్‌కతా కెప్టెన్ అజింక్య రహానే, ఓపెనర్ సునీల్ నరైన్ చుక్కలు చూపించారు. అజింక్య రహానే (31 బంతుల్లో 56) అర్ధశతకంతో అలరించాడు. సునీల్ నరైన్ 26 బంతుల్లోనే 44 పరుగులు చేశాడు. బెంగళూరు బౌలర్లను బెంబేలెత్తిస్తూ రహానే, నరైన్ సిక్స్‌లతో హోరెత్తించారు. ముఖ్యంగా బెంగళూరు బౌలర్లలో కృనాల్ పాండ్యా (3) తెలివిగా బౌలింగ్ చేసి మూడు కీలక వికెట్లు పడగొట్టాడు. హాజెల్‌వుడ్ రెండు వికెట్లు తీశాడు. శర్మ, దార్ ఒక్కో వికెట్ పడగొట్టారు. దీంతో కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసింది. బెంగళూరు ముందు 175 పరుగులు లక్ష్యం ఉంచింది. ఇక, భారమంతా బెంగళూరు బ్యాటర్ల పైనే ఉంది.

# మహీరా ప్రేమలో మహ్మద్ సిరాజ్?



క్రికెట్ అభిమానులకు మహ్మద్ సిరాజ్ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఈ యంగ్ క్రికెటర్ తెలుగు ప్రజల్లోనూ పాపులర్. హైదరాబాదీ యువకుడు కావడంతో ఈ టీం ఇండియా క్రికెటర్ మీద మనోళ్లు ఇంకాస్త ఎక్కువ అభిమానం చూపిస్తారు. ఇతను ఓ హిందీ అమ్మాయితో డేటింగ్ చేస్తున్నాడని పుకార్లు వచ్చాయి. సదరు రూమర్లను సిరాజ్ ఖండించారు. అసలు ఎవరు ఆ మహీరా శర్మ.. ఆమె బ్యాగ్రౌండ్ ఏంటి, మహీరా శర్మ తో తనకు ఎటువంటి రిలేషన్ లేదని మహ్మద్ సిరాజ్ స్పష్టం చేశారు. రెండు సంవత్సరాల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో మహీరా శర్మ పోస్ట్ చేసిన ఒక ఫోటోను 2023లో మహ్మద్ సిరాజ్ లైక్ చేశారు. అప్పట్నుంచి ఇద్దరి మధ్య ప్రేమ ఉందని, డేటింగ్‌లో ఉన్నారనే ప్రచారం మొదలైంది. ఒకానొక సమయంలో మహీరా తల్లి ఆ వార్తలను ఖండించారు కూడా. అయినా ఆ ప్రచారం ఆగలేదు. అయితే ఇప్పుడు మహ్మద్ సిరాజ్ ఆ వార్తలను ఖండించారు. ముంబైలో మార్చి 20న ఒక అవార్డు వేడుకకు మహీరా శర్మ హాజరు కాగా... ఐపీఎల్ గురించి ఫోటోగ్రాఫర్లు టీజ్ చేశారు. మీకు ఇష్టమైన టీమ్ ఏది? అంటూ కాసేపు ఆట పట్టించారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహ్మద్ సిరాజ్ దృష్టి వరకు వచ్చింది. దాంతో పాపారాజీ ఫోటోగ్రాఫర్లకు తనకు సంబందించిన క్వశ్చన్స్ అడగవద్దని రిక్వెస్ట్ చేశారు. తమ మధ్య రిలేషన్షిప్ ఉందనేది పూర్తిగా నిరాధారమైన వార్త అని, అందులో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఓ హిందీ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎవరెవరితోనో ప్రేమలో ఉన్నట్టు ఫ్యాన్స్ లింక్ చేస్తారని మహీరా శర్మ కామెంట్ చేసింది.

# సూపర్ ఓవర్‌కు కొత్త రూల్స్




2025 కోసం కొత్త సూపర్ ఓవర్ నియమాలను విడుదల చేసింది, ఇందులో ప్రధాన మార్పుగా టై మ్యాచ్‌లకు ఇకపై పరిమితి ఉండదు. విజేత తేలే వరకు ఎన్ని సూపర్ ఓవర్లు అయినా కొనసాగుతాయి, అయితే మ్యాచ్ ముగిసిన ఒక గంటలోపు ఫలితం రావాల్సిందే. కొత్త మార్గదర్శకాలు సూపర్ ఓవర్ ప్రారంభ సమయం, వికెట్ నిబంధనలు, వాతావరణ మార్పులను స్పష్టంగా నిర్వచించాయి. ఈ కొత్త రూల్స్ మ్యాచ్‌ల ఉత్కంఠను మరింత పెంచే అవకాశమున్నాయని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఒక్క బంతి కూడా పడకముందే, కొత్త సీజన్ గురించి క్రికెట్ అభిమానుల్లో ఉత్సాహం తారాస్థాయికి చేరుకుంది. బీసిసిఐ ఈ సీజన్‌కు ముందుగా కొత్త సూపర్ ఓవర్ నిబంధనలను విడుదల చేయడం గమనార్హం. ప్రారంభానికి ముందు, భారత క్రికెట్ నియంత్రణ మండలి అన్ని ఫ్రాంచైజీల కెప్టెన్ల సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో సూపర్ ఓవర్ గురించి కొన్ని కీలక మార్పులను చర్చించి, అధికారికంగా అమలు చేయాలని నిర్ణయించారు. క్రిక్‌బజ్ ఇచ్చిన సమాచారం ప్రకారం, ఇప్పుడు మ్యాచ్ టై అయినప్పుడు సూపర్ ఓవర్లకు పరిమితి ఉండదు. విజేతను తేలే వరకు ఎన్ని సూపర్ ఓవర్లు అయినా కొనసాగుతాయి. నమ్ముతున్న ప్రకారం, ఒక గంటలోపు టై బ్రేక్ అవుతుందని భావిస్తున్నారు. సాధారణంగా అదే పిచ్‌లో సూపర్ ఓవర్ జరగాలి. అంపైర్లు పిచ్ అనుకూలంగా లేదని భావిస్తే తప్ప, కొత్త పిచ్‌పై సూపర్ ఓవర్ జరపరు. గత సీజన్లలో కొన్ని మ్యాచ్‌లు టై అయిన తర్వాత సూపర్ ఓవర్ల పరిమితి ఉండడం, ప్రేక్షకుల్లో కొంత గందరగోళానికి దారి తీసింది. కొన్ని సందర్భాల్లో వాతావరణం, సమయ సమస్యల కారణంగా విజేతను నెట్ రన్‌రేట్ ద్వారా నిర్ణయించాల్సి వచ్చింది. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని, ఈ కొత్త మార్గదర్శకాలను తీసుకువచ్చింది. ఇప్పుడు 2025లో, విజేత తేలే వరకు సూపర్ ఓవర్లు జరుగుతాయి, దీని వల్ల మ్యాచ్‌ల ఉత్కంఠ మరింత పెరుగుతుంది. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు కెప్టెన్లు, కోచ్‌లు మరియు ఆటగాళ్లు ఈ మార్పులను స్వాగతించారు.



# జలం ఒడిసిపట్టు.. కరువును తరిమికొట్టు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** ప్రపంచ జల దినోత్సవ సందర్భంగా జాజాపూర్ ఉన్నత పాఠశాలలోజల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జలం ఒడిసిపట్టు, కరువును తరిమికొట్టు అంటూ చేసిన ప్రదర్శన ఎంతో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా నీటిని ఎలా కాపాడుకోవాలి, ఎలా పొదుపు చేయాలి, నీటిని వృధా చేయకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను అనే అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు ఉపాధ్యాయ బృందం మంగళ, శ్రీదేవి, శిరీష ,నిర్మల, శశిరేఖ, లక్ష్మణ్, ప్రతాప్, నరసింహ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కథాన్ చెరువు కట్టను తొలగించిన రియల్ ఎస్టేట్ సంస్థ

- యాజమాన్యంపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేయాలి
- తెలంగాణ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా



**ఇబ్రహీంపట్నం, మార్చి 22 (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో నాగులమ్మ చెరువు నుండి కథాన్ చెరువు,బురుకుంట వరకు వేళ్లే కలువను అక్రమంగా కబ్జాచేసి వెంచర్ చేస్తున్న యాజమాన్యంపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టి శిక్షించాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రావణమోని రాజు, గౌరవ అధ్యక్షులు పూల యాదయ్య మత్స్య సొసైటీ అధ్యక్షులు కావాలి లక్ష్మయ్య తదితరులతో కలిసి శనివారం పోల్కంపల్లి గ్రామంలోని బురు కుంట కలువ,,కథన్ చెరువును సందర్శించా రు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ కథన్ చెరువు కట్టను దేవరకొండ మూర్తి, పల్స లక్ష్మయ్య అక్రమంగా కబ్జా చేసి పెద్ద కట్టను తొలగించి ఫ్రీ కాస్ట్ తో గోడ ఎట్లా నిర్మిస్తారని ప్రశ్నించారు. ఇరిగేషన్ డిపార్ట్ మెంట్,రెవేన్యూ అధికారులు, వెంటనే వాటిని తొలగించాలని చెరువు కట్టను ఏదావిదిగా చేయాలన్నారు. కట్టను తెంచిన వారిపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే మత్స్యకారులను ఐక్యం చేసి పగలగొడతామని హెచ్చరించారు. అదే విధంగా నాగులమ్మ చెరువు నుండి బురు కుంట వరకు ఉన్న కలువను 20 లక్షల రూ, బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. హైడ్రా సంస్థ కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెరువులు కుంటల కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాల న్నారు. ఈ చెరువుల్లో నీళ్లు పుష్కలంగా ఉంటే 110 ముదిరాజ్ మత్స్యకారుల కుటుంబా లు, 60 రైతు కుటుంబాలు ఈ జీవిస్తారని ఈ చర్యల వల్ల అ కుటుంబాలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే కథన్ చెరువు కట్టను పున:నిర్మించాలని కాల్వలను మరమ్మత్తులు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాసుల పర్వతా లు, కట్టెల శంకరయ్య, కట్టెల రాములు, కావాలి రవి,కావాలి శివక్రిష్ణ,రైతు ప్రతాపరెడ్డి, కుమ్మరి వెంకటేష్ కావాలి గోవర్ధన్, నర్సింహ్మా,బాల్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# గోదాములలో యూరియా నిల్వలను ఆకస్మికంగా తనిఖీ

## జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు



**తలకొండపల్లి మార్చి 22(జనంసాక్షి):** మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాములలో ఉన్న యూరియా నిల్వల ను మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తి, జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకు రాలు శోభారాణి,తో కలిసి రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి నరసింహరావు ఆకస్మికం గా తనిఖీ చేశారు. తలకొండపల్లి, పడకల్, వెల్జాల్‌లోని పిఎసిఎస్ గోదాముల్లోని యూరి యా నిల్వల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాములలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. యాసంగిలో రైతులకు అవసరమైన ఎరువులను సమయానికి అందుబాటులో ఉంచే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచన మేరకు యూరియాను తగినంత వాడుకోవాలని రైతులకు సూచించారు. అధిక యూరియా వాడినట్లయితే పంట పొలాల్లో చీడపీడలు అధికమై తగ్గితెగులు కాండంతో పురుగులు అధికంగా వచ్చి పంట పొలాలు దిగుబడి తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## అందాల పోటీలకు పైసలు ఉన్నాయి..కానీ

# సర్పంచుల పెండింగ్ బిల్లులకు పైసలు లేవా!

### రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**కడ్తాల్ మార్చి 22 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో 2019–2024 కాల వ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా మా యొక్క గ్రామపంచాయతీ పరిధిలలో ప్రభుత్వ సూచన లు మరియు ఆదేశాల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గ్రామాలలో అంతర్గత మురుగు కాలువల నిర్మాణాలు,సిసి రోడ్లు,వీధిలైట్ల నిర్వహణ,మన ఊరు–మనబడి, గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు,మిషన్ భగీరథ,రైతు వేదిక,వైకుంఠధామం,పల్లె ప్రకృతి వనాల లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టి దేశంలోని ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దితే ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించక మాజీ సర్పంచులను తీవ్ర ఇబ్బంది లకు గురి చేస్తుందని అన్నారు. సొంత డబ్బులు వెచ్చించి గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తే ఈరోజు ప్రభుత్వం పెండింగ్ బిల్లులు విడుదల చేయక మాజీ సర్పంచులను ఆర్థిక అస్తిత్వంలో కూడుకునే విధంగా నెట్టేసిందని అన్నారు. ఒక పక్క మాజీ సర్పంచులు బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకు ంటుంటే,మరోపక్క అందాల పోటీలు పెడతామని ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఎన్నికలకు ముందు సర్పంచులు అధైర్య పడొద్దు సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లిస్తామని ఎన్నో సభా వేదికల మీద ప్రకటించిన ప్రభుత్వ పెద్దలు అధికారం దక్కిన తర్వాత సర్పంచులను విస్మరించి రోడ్డున పడేసి రాజకీయ పైశాచికానందం పొందు తున్నారని ధ్వజమెత్తారు. సొంత గ్రామాలు బాగుండాలని అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే,యాడాదిన్నర కావొస్తున్నా పెండింగ్ బిల్లుల విడుద లకు ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకుంటే, అందాల పోటీలు నిర్వహించడానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రభుత్వాన్ని విమర్శించారు. అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే,తెచ్చిన అప్పుకు వడ్డీలు కట్టలేక,అసలు తీర్చలేక మాజీ సర్పంచుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వెంటనే ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చిత్తశుద్ధితో సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజులలో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్,సులోచన సాయిలు, ఆమనగల్ పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, జోగు వీరయ్య, రామకృష్ణ, మంగళ పల్లి నరసింహ, లాయక్ అలీ, రవి, మహేష్, అంజి, నాగార్జున, కుమార్, సురేష్, జంగయ్య, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ క్రాస్ చేస్తూ ఇద్దరు మృతికి కారణం

**షాబాద్, మార్చి 22 (జనం సాక్షి):** అనుమతి లేని చోట మల్లారెడ్డి గూడ గేట్ సమపంలో డివైడర్ క్రాస్ చేస్తూ ఇద్దరి మృతి కారణం అయినా సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని శేరిగూడ గ్రామా నికి చెందిన చీమల బాలరాజ్ (48) మరియు బండిల హరిబాబు (55) ఇద్దరు కలిసి పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై సంకేపల్లి గూడ నుండి నాగర గూడ వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో గల మల్లారెడ్డి గూడ గేటు సమీపాన అక్రమంగా తొలగించిన డివైడర్ ను శ్రీను తన ద్విచక్ర వాహనంతో అజాగ్రత్తగా దాటుతూ చీమల బాలరాజు ద్విచక్ర వాహనానికి తగిలిన క్రమంలో అదుపుతప్పి పడిన బాలరాజ్ హరిబాబు తలలకు బలమైన గాయాలు కావడంతో వెంటనే షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు చెప్పగా, హైదరాబాద్ ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న హరిబాబు మార్గమధ్యలో మృతి చెందినట్లు సమాచారం. చీమల బాలరాజ్ భార్య చీమల హంసమ్మ ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



**అక్రమంగా డివైడర్‌ను తొలగించిన వారిని కఠినంగా శిక్షించాలి.**

**మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి గూడ మాజీ సర్పంచ్ చెందిప్ప జంగయ్య**

అక్రమంగా డివైడర్లను తొలగించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని శనివారం షాద్ నగర్ – కంది జాతీయ రహదారిపై మల్లారెడ్డి గూడ గేటు సమీపాన షాబాద్ మండల బిజెపి అధ్యక్షులు మానయ్య, సంకేపల్లి గూడ మాజీ సర్పంచ్ కుమ్మరి దర్శన్, నరెడ్ల గూడా మాజీ సర్పంచ్ బర్క వెంకటేష్, ముదేంగూడ మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య, దాదే హరీష్, మన్మరి డిప్యూటీ సర్పంచ్ చంద్రశేఖర్, నవీన్, సురేష్ గౌడ్, బిజెపి నాయకులు జైపాల్ రెడ్డి, రవి తో కలిసి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... అక్రమంగా అనుమతులు లేకుండా రోడ్డు డివైడర్లను తొలగించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారికి తగిన న్యాయం జరిగేవరకు ఈ రాస్తారోకో నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం షాబాద్ పోలీసుల సూచనల మేరకు రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు, శేరిగూడెం గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
23 మార్చి 2025

# పేదలకు ఆసరాగా హిరా ఫౌండేషన్ సేవలు

- పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు సరకులు పంపిణీ
- గ్రామాల్లో మసీదుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన
- పేద విద్యార్థులకు విద్యాభ్యాసం, ఉచిత వసతి
- చైర్మన్ షేక్ అబూబకర్ ఖాలీద్‌తోపాటు పలువురు దాతల ఆర్థిక మద్దతు
- హిరా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తీ ఫియాస్ మొహియుద్దీన్ వెల్లడి





**కరీంనగర్, మార్చి 22 (జనంసాక్షి) :** పేదలకు ఆర్థిక చేయూతనందిస్తూ, వారి ముఖాల్లో కొత్త వెలుగులు తీసుకొస్తోంది హిరా ఫౌండేషన్ కరీంనగర్.. ముస్లింలు అత్యంత పర్వదినంగా భావించే పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆ నెలంతా పండగలా భావిస్తారు. కానీ తామున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒక్కరోజు పండుగ జరుపుకోవడమే కష్టంగా భావించే పేద వర్గాలకు రంజాన్ మాసానికి సరిపడా నిత్యావసర వస్తువులను అందించి వారి ముఖాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. ఈ సంస్థ... ముఖ్యంగా గ్రామీణ ప్రాం తాల్లోని పేద కుటుంబాలకు ఆసరగా నిలుస్తూ గ్రామాల్లో కొత్తగా నిర్మాణాలు, ఇప్పటికే ఉన్న మసీదుల్లో మంచినీరు తదితర మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటునందిస్తోంది. సంస్థ స్థాపించిన 19 సంవత్సరాలుగా హిరా ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు, ఫౌండేషన్ చైర్మన్ షేఖ్ అబూ బకర్ ఖాలీద్ తో పాటు పలువురు దాతలు ఆర్థిక సాయం అందిస్తూ తోడ్పాటు నందిస్తున్నట్లు ట్రస్టీ ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ తెలిపారు.

### రంజాన్ మాసంలో..

నిరు పేదలు పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసంలో పేద కుటుంబాల వారికి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరకులు అందిస్తున్నారు. 2005లో సంస్థ స్థాపించినప్పటి నుంచి నేటి వరకు గత 19 సంవత్సరాల్లో ఏటా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 2 వేల కుటుంబాలకు చేయూ తనందిస్తున్నారు.

### మస్జిద్‌లలో మౌలిక వసతుల కల్పన

ప్రతి రంజాన్ మాసం పురస్కరంచుకొని గ్రామీణ ప్రాంతాల్లోని మసీదుల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నారు. మసీదులే లేని గ్రామాల్లో కొత్తగా నిర్మాణాలు సైతం చేపడుతున్నారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని మస్జిద్ లలో పనిచేసే ఇమామ్లకు వేతనాలందిస్తున్నారు.

### వింతంతు, దివ్యాంగులకు పింఛన్లు

గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద వర్గాలకు చెందిన వితంతువులు, దివ్యాంగులతో పాటు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలను గుర్తించి నెల, నెలా కొంత మొత్తాన్ని వారికి పింఛన్లుగా అందించి వారికి ఆర్థిక చేయూత నందిస్తూ అండగా నిలుస్తున్నారు.

### ఉచిత విద్య, వసతి

గ్రామీణ ప్రాంతా ల్లో నివసించే పేద కుటుంబాలకు చెందిన బాలబాలికలతో పాటు, పట్టణ ప్రాంతాల్లో నివసించే పేద కుటుం బాలకు చెందిన విద్యార్థులకు ఉచిత విద్య నందిస్తు న్నారు. ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి యువతకు ఉచిత కుట్టు శిక్షణ ఇప్పిస్తున్నారు. బాలబాలికలకు విద్యతో పాటు అవసరమైన వారికి ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తున్నారు.

### జకాత్ ద్వారా ఆర్థిక వెసులుబాటు

రంజాన్ సందర్భంగా సంపన్న కుటుంబాల వారు జకాత్ పాటిస్తారు. జకాత్ అంటే తాము సంపాదించిన దాంట్లో రెం డున్నర శాతం పేద వర్గాలకు ఖర్చు చేయాలి. ఇలా జకాత్ ద్వారా ఏటా సంస్థకు కొంత నిధులు వస్తాయని, హిరా సంస్థ చైర్మన్ సహా పలువురు దాతలు సంస్థ నిర్వహణకు ఇతోధికంగా ఆర్థిక సాయం అందిస్తున్నారని మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ తెలిపారు.








## తమ్ముడూ కౌషిక్.. నీ లైఫ్‌స్టైల్ వేరు..

# నా లైఫ్‌స్టైల్ వేరు

- హైదరాబాద్‌లో తిరిగే వారికి వ్యవసాయం ఏం తెలుసు?
- వరివేస్తే ఉరే అని కెసిఆర్ అనలేదా..
- పాడికౌశిక్ రెడ్డికి ఘాటు సమాధానం ఇచ్చిన సీతక్క



**హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) :** అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క అన్నారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా అని ప్రశ్నించారు. రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లు ఉందని విమర్శించారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ చేసిందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం సన్నవడ్లకు రూ.1200 కోట్లు బోనస్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని ప్రకటించారు. భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు. కొంత భూమి ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తమ ఇంటికి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్స్‌లోనే తాను నివసిస్తున్నానని స్పష్టం చేశారు. వైఎస్ భవనంలో ఉండటం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అది వైఎస్ హయాంలో నిర్మించిన భవనమేనని చెప్పారు. ఆ భవనంలోనే తాను ఉంటు-న్నానని అన్నారు. బీఆర్ఎస్ నేతల్లాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటల్లో తాను నివసించడం లేదని తేల్చిచెప్పారు. తమ ఇంటికి వస్తే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని భోజనానికి ఆహ్వానిస్తున్నానని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఆహ్వానించలేదని చెప్పారు. నాది నిరాడంబర జీవితమని ఉద్ఘాటించారు. తన కుమారుడు కూడా హన్మకొండలోనే ఉంటారని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# నీళ్లను పొదుపుగా వాడాలి

- నీళ్లు లేకుంటే భవిష్యత్తు లేదు
- వరల్డ్ వాటర్ డే సదస్సులో వక్తలు
- పాల్గొన్న చిన్నారెడ్డి, కోదండ రెడ్డి, నీటి వనరుల నిపుణులు



**హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) :** నీళ్లను పొదుపుగా వాడుకోవాలని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా భారత వ్యవసాయ ఇంజనీర్ల సంఘం తెలంగాణ రాష్ట్ర విభాగం కొంగరకలాన్‌లోని శ్లోకా కన్వెన్షన్ లో తెలంగాణ జల వనరులు, నీటి యాజమాన్యం పై విస్తృత చర్చపైన సదస్సును నిర్వహించారు. చాలామంది జాతీయ అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తలతో పాటు, నీటి యాజమాన్య నిపుణులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఏం కోదండ రెడ్డి, నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, రైతు మార్గదర్శి పద్మశ్రీ చింతల వెంకటరెడ్డి, అంతర్జాతీయ నీటి యాజమాన్య నిపుణులు డాక్టర్ కే. ఎల్లారెడ్డి, జాతీయ నేటి యాజమాన్య నిపుణులు పిఆర్ పి సుందర్రావు గారు తదితరులు పాల్గొన్నారు. నీటిని విచక్షణా రహితంగా వాడకూడదని, అత్యంత పొదుపుగా వాడుకోవాలని, నీరు లేకపోతే భవిష్యత్తు లేదనేది ప్రతి ఒక్కరు నొక్కి వక్కానించారు. సమర్థవంతమైన నీటి యాజమాన్యం కోసం రాబోయే సంవత్సరాలలో పలు సంస్కరణలు చేపట్టాల్సిందని వక్తలందరూ తెలియజేశారు.

# మెట్రోరైల్ సమయం పొడిగింపు

- ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా నిర్ణయం



**హైదరాబాద్, మార్చి22 (జనంసాక్షి) :** హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించే పాసింజర్స్‌కు సమయాన్ని పొడిగిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు లాస్ట్ మెట్రో రైలు నైట్ 11 గంటలకు బయలుదేరి 12 గంటలకు గమ్యస్థానానికి రీచ్ అవుతుంది. ఇకపై చివరి మెట్రో రైలు 12 గంటల 15 నిమిషాలకు బయలుదేరి 1:10 నిమిషాలకు గమ్యం చేరుకోనుంది. అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. నాగోల్, ఉప్పల్ స్టేడియం, ఎన్‌జీఆర్ఐ స్టేషన్‌లలో మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దీంతో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచులు వీక్షించేవారికి.. ఆ మార్గాల గుండా ప్రయాణించేవారికి ఈ సౌకర్యం ఉపయోగకరం. మార్చి 22న నుంచి -2025 సీజన్ స్టార్ట్ అవుతున్న క్రమంలో మెట్రో ఈ సౌకర్యాన్ని కల్పించింది. మార్చి 22 నుంచి ఈ ఐపీఎల్ సీజన్ ముగిసేవరకు ఆ స్టేషన్స్ గుండా లాస్ట్ ట్రైన్స్.. రాత్రి 12.15 గంటలకు స్టార్ట్ అయ్యి.. 1.10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని మెట్రో యాజమాన్యం వెల్లడించింది. భారత్‌లో బిగ్ క్రికెట్ ఫెస్టివల్ "ఐపీఎల్-2025" మార్చి 22 నుంచే స్టార్ట్ అవుతోంది. ఫస్ట్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడుతున్నాయి. తెలంగాణలోని ఐపీఎల్ అభిమానులకు ఈసారి మాములు బోనాంజా కాదు.. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియం ఈ సీజన్‌లో మొత్తం 9 మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తోంది. హైదరాబాద్‌లో జరగనున్న 9 మ్యాచుల్లో 7 లీగ్ మ్యాచ్‌లు కాగా.. ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు 2 ఉన్నాయి. ఉప్పల్‌లో ఈ ఆదివారం జరిగే తొలి మ్యాచ్‌లో హోమ్ టీమ్ సన్‌రైజర్స్.. రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది. తొలి మ్యాచ్ మధ్యాహ్నం ప్రారంభమవుతుండగా.. హైదరాబాద్‌లో జరిగే మిగిలిన మ్యాచ్‌లన్నీ రాత్రి 7.30 గంటలకు స్టార్టవుతాయి. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ మార్చి 27న లక్నో, ఏప్రిల్ 6న గుజరాత్, ఏప్రిల్ 12న పంజాబ్, ఏప్రిల్ 23న ముంబై, మే 5న ఢిల్లీ, మే 10న కోల్‌కతా టీమ్స్‌తో తలపడుతుంది. ఇక మే 20న క్వాలిఫయర్-1, మే 21న ఎలిమినేటర్ మ్యాచ్‌లు ఉప్పల్‌లో జరుగుతాయి.

## పల్లకీమోసిన నిర్మాత దిల్‌రాజ్



**నిజామాబాద్, మార్చి 22 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం నర్సింగ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన ఇందూరు తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల రెండో రోజు శుక్రవారం జరిగిన ఉత్సవాల్లో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, ఆయన సోదరులు నరసింహారెడ్డి, విజయసిం హారెడ్డి, నాయకులు పల్లకీ సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేష వాహనంపై స్వామిని ఊరేగించారు. ఆచార్య గంగోత్రి రామానుజదాసు స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా జరుగుతు న్నాయి. శేష వాహనం వల్ల నాగ దోషాలు తొలిగిపోతాయని స్వామి అన్నారు. యజ్ఞాచార్యులు ఆచార్య శిఖామణి స్వామి, శ్రీకర్ కుమారాచార్యులు, స్వామి రోహిత్ కుమా రాచార్యులు, విజయ్ స్వామిల ఆధ్వర్యంలో పూజాదికార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, నరేందర్, రాజేశ్వర్, రమేష్, సాయిలు, భా స్కర్, మురళి, చిన్నయ్య, గంగారెడ్డి, నరేష్, సురేష్, రవి, పాల్గొన్నారు.

## భారీగా విదేశీ మద్యం పట్టివేత

**హైదరాబాద్, మార్చి22 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లో భారీగా విదేశీ మద్యం పట్టుబడింది. బషీర్‌బాగ్ కేఫ్ బాహర్ రెస్టారెంట్ సమీపంలోని.. టాటా వాటర్ ఏజెన్సీ గోదాంలో 233 ఫారిన్ లిక్కర్ బాటిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. వీటి విలువ 22 లక్షలు ఉంటుందన్నారు. ప్రధాన నిందితుడు హరీష్ కుమార్ ఈర్వాణీతో పాటు.. విలియమ్స్ జోసెఫ్‌లను అరెస్ట్ చేశారు. ఢిల్లీకి చెందిన మరో ముగ్గురు వ్యాపారులపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఢిల్లీకి చెందిన మద్యం వ్యాపారులు దీపక్, ధర్మబట్టి, సునీల్‌పై కూడా కేసులు నమోదు చేసినట్టు ఎక్సైజ్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

# నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలకు దూరంగా సింగరేణి

- 72 మిలియన్ టన్నులు ఉత్పత్తి నిర్దేశించగా.. 65.90 టన్నులు మాత్రం ఉత్పత్తి

**హైదరాబాద్, మార్చి22 (జనంసాక్షి) :** రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించే అవకాశాలు ఏమాత్రం కనిపించడం లేదు. భారీ బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నులు సాధించేందుకు శతవిధాలా ప్రయత్నించిన సింగరేణి చతికిల పడిపోయింది. మార్చి 21 నాటికి సింగరేణి సంస్థలో 65.90 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మాత్రమే జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం కేవలం పది రోజులు మిగిలి ఉండడం 10 రోజుల్లో 6.1 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సిన పరిస్థితి ఏర్పడింది ఇది ఎట్టి పరిస్థితుల్లో సాధ్యమయ్యే అవకాశాలు కనిపించడం లేదు ప్రస్తుత మార్చి నెలలో యావరేజ్‌గా ప్రతిరోజు రెండున్నర లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి మాత్రమే జరుగుతుంది. అంటే మిగిలిన 10 రోజుల్లో కేవలం రెండున్నర మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించే అవకాశాలతో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధన సాధ్యం కాదని ఇప్పటికే అధికారులు చేతులెత్తేశారు. గత ఏడాది ఇదే కాలంలో 67.63 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించింది గత ఏడాది కన్నా ఇప్పటికే 17.28 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి వెనుకబడి ఉండడం వల్ల గత ఏడాది సాధించిన 70.02 మిలియన్ టన్నులు కూడా సాధించే అవకాశాలు కనిపించడం లేదు. బొగ్గు ఉత్పత్తి తగ్గడం లాభాలపై ప్రభావం చూపుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. సింగరేణి సంస్థలు బొగ్గు ఉత్పత్తి వెనుకబడినప్పటికీ ఇప్పటికే ఇల్లందు ఏరియా 105% రామగుండం డివిజన్ త్రి ఏరియా 101% బొగ్గు ఉత్పత్తి సాధించడం విశేషం మార్చి నెలలో అధికారులు చేసిన కృషి కారణంగా కార్మికులు అధికంగా కష్టపడడం వల్ల భారీ బొగ్గు ఉత్పత్తి సాధ్యమైంది. మార్చి 1 నుండి 21 వరకు 5215470 టన్నుల లక్ష్యానికి గాను 5814588 టన్నులు (111%) సాధించింది. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గడాన్ని సీరియస్ గా పరిగణిస్తూ సింగరేణి యాజమాన్యం సమీక్ష చేస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిన సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో రెండు మిలియన్ టన్నుల అదనపు బొగ్గు ఉత్పత్తి సాధించి 72 మిలియన్ టన్నులు టార్గెట్గా నిర్ణయించింది.


## ఇద్దరు వ్యాపారులమోసం చేసిన కేటుగాడు

- అమెరికా డాలర్లు, గోల్డ్‌లతో పరారీ

**హైదరాబాద్, మార్చి22 (జనంసాక్షి) :** ఇద్దరు వ్యాపారుల దృష్టి మరల్చిన కేటుగాడు ఏకంగా అర కిలో బంగారం, 18 వేల అమెరికన్ (యూఎస్) డాలర్లు ఎత్తుకెళ్లాడు. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్సింగి ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ ఆన్‌లైన్‌లో గోల్డ్ బిజినెస్ వ్యాపారం చేస్తుంటారు. నల్లగండ్లకు చెందిన రఫీ మనీ ఎక్ఛ్సేంజ్ వ్యాపారం చేస్తుంటారు. అయితే వారిద్దరికీ స్టీఫెన్ అనే పేరుతో ఓ వ్యక్తి శుక్రవారం ఫోన్ చేశాడు. బంగారం, అమెరికన్ డాలర్లు కొంటానని చెప్పాడు. గచ్చిబౌలి సెంట్రో మాల్‌లో కలుద్దామని వారిని అక్కడికి రప్పించాడు. బాధితులను మాల్ లోపల ఓ రూమ్‌కి తీసుకెళ్లాడు కేటుగాడు. అనంతరం వారి నుంచి గోల్డ్ బిస్కట్లు, డాలర్లు తీసుకున్నాడు. వారిద్దరినీ అక్కడే ఉండమని, తాను వెళ్లి ఒక్క నిమిషంలో నగదు తెస్తానని చెప్పాడు. స్టీఫెన్ మాటలు నమ్మిన బాధితులిద్దరూ అక్కడే కూర్చుండిపోయారు. ఎంతకీ రాకపోవడంతో మాల్ మొత్తం వెతికారు. అయినా స్టీఫెన్ జాడ మాత్రం తెలియలేదు. దీంతో మోసపోయామని గుర్తించిన చంద్రశేఖర్, రఫీ.. గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్టీఫెన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే నిందితుడి వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అతను ఎవరనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# హైద్రాబాద్ మెట్రో బెట్టింగ్ యాప్ ప్రమోషన్ సంగతేంటి?

- అలాంటి వారు చేస్తే..మేమంతా నమ్ముతాం కదా
- అయినా బెట్టింగ్ యాప్‌లో పాల్గొనడం తప్పే
- తప్పు తెలుసుకుని యాడ్ డబ్బులు కూడా ఇచ్చేశా
- అనన్య నాగళ్ల వెల్లడి



**హైదరాబాద్, మార్చి22 (జనంసాక్షి) :** బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న క్రమంలో..ఈ విషయంలో తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటులు రానా దగ్గుబాటితో పాటు-ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, శోభా శెట్టి తదితర నటు-లపై కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్‌లు చట్టవిరుద్ధంగా నడుస్తుండటంతో వీటిని ప్రమోట్ చేయడం వల్ల సామాన్య ప్రజలు మోసపోతు న్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ యాప్‌లలో పాల్గొనడం వల్ల ఆర్థిక నష్టంతో పాటు మానసిక ఒత్తిడి, కుటుంబ సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలుపెట్టారు. అయితే తనపై వస్తున్న విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది అనన్య. బెట్టింగ్ యాప్స్ ప్రభుత్వమే ప్రమోట్ చేస్తుంటే మాకేలా తెలుస్తుంది అంటూ ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రమోట్ చేస్తున్న వన్ ఎక్స్ బెట్టింగ్ యాప్ ఫొటోను పంచుకుంది. ప్రభుత్వానికి చెందిన సంస్థ హైదరాబాద్ మెట్రో బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తుంటే అవి చట్టవిరుద్ధంగా ప్రమోట్ చేయబడుతున్నాయని మనం ఎలా తెలుసుకోవాలి అంటూ అనన్య ఇన్‌స్టాలో రాసుకొచ్చింది. మరోవైపు తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది అనన్య. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తాను. అప్పట్లో ఆలోచన లేకుండా, అవగాహన లేని స్థితిలో ఈ పని చేశాను. ఒక వీడియో స్టోరీ పోస్ట్ చేసినందుకు వాళ్లు రూ.1,20,000 చెల్లించారు. అప్పుడు నేను దాన్ని కేవలం గేమింగ్ యాప్‌గా, ఒక సాధారణ యాడ్‌గా మాత్రమే చూశాను. కానీ అది బెట్టింగ్ యాప్ అని, దీని వెనుక ఇన్ని సమస్యలు ఉంటాయని అప్పట్లో గ్రహించలేకపోయాను. తర్వాత వాళ్లు ఇచ్చిన డబ్బును కూడా వెనక్కి ఇచ్చేశాను అంటూ అనన్య చెప్పుకొచ్చింది.

## సన్నీ యాదవ్ ముందస్తు బెయిల్ పిటిషన్

- విచారణను 24కు వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, మార్చి22 (జనంసాక్షి) :** తెలుగు మోటోవ్లాగర్‌గా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా పేరొందిన బయ్యా సన్నీ యాదవ్ మరోసారి వార్తల్లో నిలిచాడు. సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన ఆరోపణలపై నమోదైన కేసులో అతను ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసు సంబంధించి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. అయితే తదుపరి విచారణను మార్చి 24కి వాయిదా వేసింది. సన్నీ యాదవ్‌పై మార్చి 5న నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అతను తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను పలుమార్లు ప్రమోట్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై స్థానిక పోలీసులు ఫిర్యాదు ఆధారంగా చర్యలు తీసుకున్నారు. కేసు నమోదైన తర్వాత సన్నీ యాదవ్ పరారీలో ఉన్నట్లు- తెలుస్తోంది, దీంతో అతని కోసం లుకౌట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. పోలీసులు అతన్ని త్వరలో పట్టుకుంటామని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో అరెస్టు నుంచి తప్పించుకోవడానికి సన్నీ యాదవ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370